Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 83, పేజీలు - 12
గురువారం, జూన్ 8, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## పథకాలు చూపించి ఎన్నికలకు

### – కేసీఆర్ మాస్టర్ ప్లాన్ ఇదేనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో అపర చాణక్యుడు. ఈ విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులు కూడా ఒప్పుకుంటారు. వచ్చే ఎన్నికల్లో గెలవడానికి ఆయన ఏ వ్యూహం రెడీ చేస్తున్నారన్నది చాలా మందికి అంతుబట్టని అంశంగా మారింది. కేసీఆర్ వ్యూహాల్లో ఓటర్లను పథకాల్లో ముంచడం అనేది కీలకంగా ఉంటుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. మూడో సారి అధికారంలోకి తీసుకు రావడానికి నాలుగు నెలల్లో నలభై వేల కోట్ల రూపాయలు ఓటర్లకు లబ్ది చేకూర్చబోతున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

**పెద్ద ఎత్తున పథకాల అమలు**

తెలంగాణ ప్రజలకు వచ్చే నాలుగు నెలల పాటు పథకాల పంట పండనుంది. కేసీఆర్ వచ్చే నాలుగు నెలల పాటు ఓటర్లందరికీ నలభై వేల కోట్లు పంచడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇందు కోసం అనేక రకాల పథకాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. వివిధ పథకాలను అమలు చేయడంతోపాటు.. పెండింగ్‌లో ఉన్న వాటికీ నిధులు మంజూరు చేయనున్నారు. కేసీఆర్ అమ్ములపొదిలో ఇప్పటికీ చాలా పథకాలు రెడీగా ఉన్నాయి. ఎప్పట్లాగే రైతుబంధు నిధులు కూడా ఈ సారి ఎన్నికల సమయంలోనే రైతుల ఖాతాల్లో పడతాయి. ఇక కొత్తగా ప్రవేశ పెట్టిన దళితబంధు,

మిగతా 8లో

## సిసోడియాను మిస్ అవుతున్న

### – తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాలు.. కేజ్రీవాల్ బుధవారం ఔటర్ ఢిల్లీలోని బవానాలోని దరియాపూర్ గ్రామంలో స్కూల్ ఆఫ్ స్పెషలైజ్డ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ విద్యా మంత్రి మనీష్ సిసోడియా, విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడుతూ ఢిల్లీలో విద్యా విప్లవం అంతం కావాలని వారు కోరుకుంటున్నట్లుగా విమర్శించారు. కానీ తాము దానిని జరగనివ్వమని అన్నారు. ప్రతి బిడ్డ ఉత్తమ విద్యను అభ్యసించాలనేది మనీష్ సిసోడియా కల అని చెప్పారు. కేంద్ర



ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి మనీష్ సిసోడియాను ఇన్ని రోజులు జైల్లో పెట్టిందని అన్నారు.
మనీష్ సిసోడియా మంచి స్కూల్స్ కట్టకుంటే ఈరోజు

మిగతా 8లో

## రాయలసీమ అభివృద్ధికి టీడీపీ డిక్లరేషన్

- రాయలసీమ డిక్లరేషన్‌లో మూడు కీలకమైన అంశాలు
- రాయలసీమ ప్రముఖులు, మేధావులు, ప్రజలతో లోకేశ్ భేటీ
- సభికులు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పిన లోకేశ్




**కడప (ప్రశ్న న్యూస్)** యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ పదిహేను వందల కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేశారు. రాయలసీమ లోని మూడు ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర పూర్తి చేసి కడపకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కడపలో రాయలసీమ డిక్లరేషన్ ను ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలా ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగు పరుస్తామో తమ వద్ద ఉన్న ప్రణాళికలేమిటో వనరులు ఎలా సమకూర్చుకుంటామో లోకేష్ వివరించారు.

**పాదయాత్ర లో తెలుసుకున్న అంశాల ఆధారంగా రాయలసీమ డిక్లరేషన్**

మిగతా 8లో

## పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

### – ఆందోళనలో బీఆర్ఎస్-బీజేపీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎక్కడా కనిపించడం లేదనీ, కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణలో ప్రజాదరణ వేగంగా పడిపోవడంతో ఆ పార్టీకి ఆందోళనలు పెరిగాయని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే అన్నారు. అలాగే, రాష్ట్రంలో బీజేపీ దిగజారుతోందనీ, ఇదే సమయంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందన్నారు. దీంతో తెలంగాణ సీఎం కేసీఆర్ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ది హిందూ ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ

మిగతా 8లో

## ఎన్నికలపై మరింత క్లారిటీ

- షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్తామన్న జగన్
- కష్టపడితే మనదే విజయమన్న సీఎం
- కేబినెట్ భేటీలో మంత్రులకు తేల్చి చెప్పిన సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్న తర్వాత మంత్రులతో సీఎం జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ముందస్తు ఎన్నికలంటూ బయట జరుగుతున్న ప్రచాంరాన్ని కొంత మంది మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్ళనున్నట్టుగా జగన్ వారికి తేల్చి చెప్పారు. ముందస్తు ఎన్నికలకు జగన్ వెళ్లే అవకాశం ఉందని జరుగుతున్న ప్రచారం అంతా రాజకీయమేనని పట్టించుకోవద్దని స్పష్టం చేసినట్లుగా తెలుస్తోంది. ఎన్నికలు మరో తొమ్మిది నెలల్లో ఉన్నాయని కష్టపడితే మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని మంత్రులకు జగన్ తెలిపారు. తొమ్మిది నెలల పాటు కష్టపడండి మిగిలినది తాను చూసుకుంటానని మంత్రులకు జగన్ భరోసా ఇచ్చారు.

**టీడీపీ మేనిఫెస్టో పై స్పందించాల్సిన అవసరం లేదు**

చంద్రబాబు మేనిఫెస్టో విషయంలో ఎవరూ స్పందించవద్దని సీఎం జగన్ సూచించినట్లుగా తెలుస్తోంది. వైసీపీ నేతలే ఎక్కువగా స్పందించడంతో వారే మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్న అభిప్రాయం వినిపించడంతో ఇక స్పందించవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరో వైపు బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడబోతున్నాయన్న ప్రచారంపైనా జగన్ స్పందించినట్లుగా తెలుస్తోంది. వారంతా కలిసి వచ్చినా వార్ వన్ సైడేనని జగన్ ధీమా వ్యక్తం చేసినట్లుగా చెబుతున్నారు.

**తెలంగాణతో పాటే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లే అవకాశం లేనట్లే**

తెలంగాణతో పాటే ఏపీలోనూ ముందస్తు ఎన్నికలకు వెళతారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. సీఎం జగన్ కూడా.. వేగంగా పథకాలను అమలు చేసి. వెళ్లాలని అనుకున్నట్లుగా భావించారు. దానికి తగ్గట్లుగానే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహించారు.అయితే ఇటీవల ఆ కార్యక్రమం వేగం తగ్గింది. సీఎం జగన్ కూడా పెద్దగా సమీక్షలు చేయడం లేదు. అప్పటి వరకూ ముందస్తు ఆలోచన చేసినా ఇప్పుడు పూర్తిగా

మిగతా 8లో

## బీజేపీలో కేసీఆర్ మనుషులు ఎవరు.?

### – అధినాయకత్వానికి తలనొప్పిగా కోవర్టులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి. బహిరంగ తిట్టుకోవడానికి కూతవేటు దూరంలోనే నేతలు ఉంటున్నారు. ఇప్పటికే ఇన్‌డైరెక్ట్‌గా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత అసలే పార్టీ సమస్యల్లో ఉంటే ఇప్పుడు నేతల మధ్య విభేదాలు పుండు మీద కారం చల్లినట్టు ఉంటోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత ఒక్కసారిగా పార్టీ నేతల ప్రవర్తనలో మార్పు వచ్చింది. ముఖ్యంగా వేరే పార్టీల నుంచి చేరిన వారు పక్కచూపులు చూస్తున్నారనే టాక్ గట్టిగానే వినిపిస్తోంది. మరికొందరు ఆపార్టీలో చేరుదామా అన్ని కొన్ని రోజులుగా ఆలోచించిన వాళ్లు ఇప్పుడు బీజేపీ వైపు చూడటానికే ఇష్టం పడటం లేదు. ఆ పార్టీలో ఉన్న వారిని ఎలా బయటకు లాగుదామా అని

మిగతా 8లో

## నీళ్లిచ్చే ముఖమేనా వాళ్లది

### – అన్నీ ఆగంఆగం మాటలు

ములుగు (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ములుగు జిల్లాలో పర్యటించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 150 కోట్ల రూపాయల మేర జరిగే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ములుగు జిల్లా లో పాత కలెక్టరేట్ స్థానంలో 65 కోట్ల వ్యయంతో అన్ని వసతులతో కూడిన సమీకృత కలెక్టరేట్ సముదాయానికి శంకుస్థాపన చేశారు. 38 కోట్ల 50 లక్షలతో జిల్లా పోలీస్ కార్యాలయం, 10 కోట్ల 4 లక్షల వ్యయంతో పోలీసుల నివాస భవన సముదాయానికి కూడా మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. రామప్ప దేవాలయాన్ని సందర్శించి, ఆపై తెలంగాణా అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువు గట్లపై సాగునీటి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆపై ములుగులో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీ నేతల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ములుగు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ వెంట ఉందామా? లేక ఆరు దశాబ్దాల పాటు రాబందుల్లా పీకుతున్న కాంగ్రెస్ పార్టీ వెంట ఉందామా? మీరే ఆలోచన చేయాలని మంత్రి

మిగతా 8లో



## కేసీఆర్ మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లుంది

- కేసీఆర్‌కు మించిన దళారి ఎవరు
- అన్ని రంగాలను భ్రష్టుపట్టించారు
- కేసీఆర్‌పై వైఎస్ షర్మిల ఫైర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. కేసీఆర్

మిగతా 8లో

## ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయాలు

### – ఉద్యోగాల భర్తీ నుంచి ఉద్యోగుల వరకూ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతిలో సమావేశమైన ఏపీ కేబినెట్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ఉద్యోగులకు సంబంధించి ఈ కేబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే నిరుద్యోగులకు కూడా పలు గుడ్ న్యూస్ లు అందించారు. త్వరలో అమలు చేసే పలు సంక్షేమ పథకాలకు ఆమోదం తెలిపిన కేబినెట్ అలాగే అభివృద్ధి పనులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈ కేబినెట్ నిర్ణయాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఏపీలో కొత్త గా 6840 ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 2014 జూన్ 2 తేదీ నాటికి 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కు ఆమోదం ఇచ్చింది.



మిగతా 8లో

## కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి

- వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు
- మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం
- 1,16,142 మందితో జనహారతి



**సూర్యాపేట (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. జూన్ 2 నుంచి 22 వరకు 21 రోజుల పాటు రోజుకో కార్యక్రమం చొప్పున ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను ప్రజలకు తెలియజేస్తూ వేడుకలా జరుపుతోంది. ఈ వేడుకలను పురస్కరించుకొని బుధవారం సాగునీటి దినత్సోవాన్ని రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు. జలాశయాలు, చెరువులు, కాలువల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలువల వెంట రైతులు, స్థానిక గ్రామస్థుల ఆధ్వర్యంలో సాగు నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 'కాళేశ్వరం జలానికి – లక్ష జనహారతి' అనే ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పిలుపు

మిగతా 8లో

# ధరణి దుమారం

## - తగ్గేదేలే అంటున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలనే రేపుతోంది. ఇటీవల నిర్మల్ కలెక్టరేట్ ప్రారంభం, నాగర్ కర్నూల్ లో కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పై చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రతిపక్ష పార్టీలలో కాకరేపుతున్నాయి. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేద్దాం అన్న పార్టీలనే బంగాళాఖాతంలో కలిపేయాలంటూ కాంగ్రెస్, బీజేపీలపై అగ్గిమీద గుగ్గిలంలా రెచ్చిపోయారు సీఎం కేసీఆర్. ధరణి పోర్టల్ గ్రామీణ స్థాయిలో అవినీతి వ్యవస్థకు చెక్ పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులు తమ భూములపై హక్కు పొందేందుకు, పాస్ బుక్ లో తమ భూములు నమోదు చేయించుకునేందుకు చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేదని, ధరణి పోర్టల్ వచ్చాక ఆ పరిస్థితి మారిపోందంటున్నారు. కేవలం ధరణి పోర్టల్ కారణంగా రైతులకు రైతు భరోసా మొదలు రైతు భీమా వరకు బటన్ నొక్కిన వెంటనే నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుతోందన్నారు. గత ప్రభుత్వాల్లో జరిగిన వీఆర్వోల దోపిడీకి ధరణి పోర్టల్ వల్లనే చెక్ పెట్టగలిగామని కేసీఆర్ పదే పదే చెబుతున్నారు. రైతుల భూములు ఒక్కసారి ధరణి పోర్టల్ లో నమోదైతే, వాటిని మార్చాలంటే ఎమ్మార్వో నుంచి రెవెన్యూ శాఖ మంత్రివరకు సైతం ఎవరూ మార్చలేరని, చివరికి సీఎం కేసీఆర్ సైతం మార్చడం సాధ్యంకాదన్నారు. కేవలం రైతు మాత్రమే తన వేలిముద్రతో మార్పులు చేసుకోవడం సాధ్యమవుతుందని.. అంతలా రైతు భూములను పారదర్శకంగా డిజిటలైజేషన్ చేశామంటున్నారు కేసీఆర్.

అధికారపార్టీ బీఆర్ఎస్ వాదన ఇలా ఉంటే.. ప్రతిపక్ష పార్టీల గొంతు మరోలా వినిపిస్తోంది. ధరణి పోర్టల్ వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్, బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. హక్కుదారుడి పేరుతో పట్టా ఉండి, కొన్ని దశాబ్దాలుగా భూమి సాగు చేస్తున్నా ధరణి పోర్టల్ లో మాత్రం హక్కుదారుడి పేరుతో కాకుండా వేరే వారి పేరుతో సాగుభూమి నమోదవుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా మండలాల్లో ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ ఆపరేటర్ల వ్యవస్థలో అనేక లోపాలున్నాయంటున్నారు. భూములు రికార్డుల నుండి తొలగించి, వాటిని ధరణిలో చేర్చాలంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారంటూ కొందరు ఆపరేటర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు. వ్యవసాయ భూములు డిజిటలైజేషన్ చేయడం ద్వారా నేరుగా లబ్ధిదారులైన రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేయడంతో పాటు ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు చెక్ పెట్టాలనేది బీఆర్ఎస్ సర్కార్ ఉద్దేశ్యం. ఆలోచన మంచిదే అయినా ఆచరణలో సమస్యలు తలెత్తితే విమర్శలు తప్పదు. ధరణి పోర్టల్ విషయంలో ఇదే జరుగుతోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం సంకల్పం మంచిదైనా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు సమస్యలు ఎదుర్కోవడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కుంటోంది.ధరణి పోర్టల్ వేగంగా అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో మండలానికో ఆపరేటర్లను నియమించింది కేసీఆర్ సర్కార్. ఎమ్మార్వోలకు సహకరిస్తూ సాంకేతిక లోపాలను సరిదిద్దుతూ రైతుల భూములను డిజిటలైజేషన్ చేయాలి. కానీ ఇప్పుడు అదే ఆపరేటర్ల వ్యవస్థ ధరణి పోర్టల్ ఇంతలా విమర్మలు ఎదుర్కోవడానికి ప్రధాన కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. రికార్డులలో ఉన్న భూములు తొలగించి, తిరిగి వాటిని చేర్చడానికి లంచాలు డిమాండ్ చేయడమనేది ప్రధానంగా ధరణిపై వస్తున్న ఆరోపణ. రహదారుల ప్రక్కన ఉన్న భూములను ధరణి పోర్టల్ లో కలిపేయడం, భూ యజమానికి సమాచారం లేకుండా హక్కుదారుల పేర్లు తొలిగించడం, భూయజమాని బ్రతికే ఉన్నా చనిపోయినట్లుగా చిత్రీకరించి, ఆ భూమిని మరొకరిపేరుతో ధరణి పోర్టల్ లో నమోదు చేయడం ఇలా ఒకటేమిటి అనేక అవకతవకలున్నాయంటున్నాయి ప్రతిపక్షపార్టీలు. తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతోంది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ సైతం నిరసనలు, ఆరోపణలతో ధరణి పోర్టల్ కు వ్యతిరేకంగా పోరాడుతోంది. అయితే ప్రతిపక్ష పార్టీలకు గట్టి కౌంటర్ ఇవ్వడంతోపాటు ధరణి పోర్టల్ విషయంలో వెనక్కు తగ్గబోమన్నట్లుగా తాజాగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ధరణి పోర్టల్ ఎత్తివేస్తే తిరిగి మళ్లీ జమిందారీ వ్యవస్థ వస్తుంది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలు సైతం ధరణి పోర్టల్ పై ప్రశంసల కురిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కరిస్తాం కానీ ధరణి పోర్టల్ ఎత్తివేసే ప్రసక్తేలేదంటోంది బీఆర్ఎస్. ధరణి పోర్టల్ అంశంపై సీఎం కేసీఆర్ పదే పదే వ్యాఖ్యలతో తెలంగాణలో మరోసారి ధరణి పోర్టల్ పొలిటిక్ అగ్గి రాజేయడంతోపాటు రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రధాన అస్త్రంలా మారుతుందా అనేది ఆసక్తికరంగా మారింది.

# చంద్రబాబుపై మారుతున్న ఏపీ బీజేపీ నేతల స్వరం



## - సోము, విష్ణువర్ధన్ రెడ్డి ఏం అంటున్నారంటే.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల ఢిల్లీకి వెళ్లి అమిత్ షా , జేపీ నడ్డాలతో సమావేశం అయ్యారు. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీజేపీ పొత్తులపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో పొత్తులు ఉండవని బండి సంజయ్ చెబుతున్నారు. అదే సమయంలో చంద్రబాబు వెళ్లి అమిత్ షాను కలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా దాదాపుగా అదే చెబుతున్నారు. అయితే పొత్తులు ఉండవని నేరుగా ప్రకటించడం లేదు. గతంలోలా టీడీపీపై ఘాటు విమర్శలు చేయలేదు.

### అమిత్ షాను చంద్రబాబు కలిస్తే తప్పేమీ లేదన్న సోము వీర్రాజు

చంద్రబాబు రాజకీయాల్లో సీనియర్ నాయకుడని ఆయన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిస్తే తప్పేమిటని సోము వీర్రాజు విజయవాడలో ప్రశ్నించారు. చాలా మంది నేతలు కలుస్తూనే ఉంటారని చెప్పారు. అయితే చంద్రబాబు, అమిత్ షా భేటీపై ఏపీ నేతలకు సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. అంటే చంద్రబాబుతో భేటీ మొత్తం పూర్తిగా ఢిల్లీ స్థాయి రాజకీయాల కోణంలోనే జరిగిందని చెబుతున్నారు. అయితే సోము వీర్రాజు గతంలో మాదిరిగా టీడీపీ, చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేయడం లేదు. చంద్రబాబుపై వీలైనంత గౌరవం చూపిస్తూండటం బీజేపీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

### టీడీపీతో పొత్తులు ఉండవన్న విష్ణువర్ధన్ రెడ్డి

ఉదయం శ్రీవారిని దర్శించుకున్న విష్ణవర్ధన్ రెడ్డి ఆలయం వెలుపల టీడీపీతో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లిందని, కేవలం బీజేపీతో మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అమిత్ షాను కలవడంలో ఎలాంటి రాజకీయం లేదని, ఎలాంటి పొత్తు ఉండబోతుందని స్పష్టం చేశారు... ఈ నెల 9, 10 తేదీల్లో బిజెపి జాతీయ అధ్యక్షుడు తిరుపతి, శ్రీకాళహస్తిలో పర్యటించనున్నారని, ఈనెల 11వ తేదీ విశాఖలో జరిగే బీజేపీ బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరు కానున్నారని చెప్పారు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యంమని చెప్పిన ఆయన, రానున్న పది నెలల పాటు 20 లక్షల ఇళ్లకు కరపత్రాల ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలకు అధికార పార్టి వైఫల్యంను తెలియజేస్తామన్నారు.

### గందరగోళంలో తెలుగు రాష్ట్రాల బీజేపీ నేతలు

పొత్తులపై చర్చలు జరుగుతున్నాయో లేదో ఎవరికీ తెలియదు. సొంత పార్టీ నేతలకూ తెలియదు. అయితే చంద్రబాబు వెళ్లి కలవడం మాత్రం వారిలో గందరగోళానికి కారమం అవుతోంది. పొత్తులు ఉంటాయని మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

అటు టీడీపీ హైకమామండ్ నుంచి కానీ ఇటు బీజేపీ హైకమాండ్ నుంచి కానీ పొత్తలపై ఎలాంటి సంకేతాలు రావడం లేదు. కానీ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో వారంతా గందరగోళానికి గురవుతున్నరు.

# కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాదు కాళేశ్వర చంద్రశేఖర్‌రావు

- కేసీఆర్ అంటే కాలువలు, చెక్‌డ్యాములు, రిజర్వాయర్లు
- నిజామాబాద్ సభలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగం
- శివుని నెత్తిపై గంగమ్మ ఉంటే తెలంగాణ నెత్తి మీదకు కాళేశ్వర గంగ ఉంది



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ అంటేనే కాలువలు, చెక్‌డ్యాములు, రిజర్వాయర్లని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పేరుకు కొత్త అర్థం చెప్పారు. 'కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాదు కాళేశ్వర చంద్రశేఖర్ రావు. శివుని నెత్తిన గంగమ్మ ఉంటే తెలంగాణ నెత్తి మీద కాళేశ్వర గంగను తీసుకొచ్చారు కేసీఆర్' అంటూ కీర్తించారు కవిత. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్‌లో జరిగిన 'సాగునీటి దినోత్సవం'లో పాల్గొని ప్రసంగించారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. 'కేసీఆర్ అంటే నీళ్లు కేసీఆర్ అంటే అమ్మ తీరు అలోచించడం. మన బిడ్డలకు ఏమైనా సుస్తి చేస్తే వాళ్లు మంచిగయ్యేదాక వదిలిపెట్టం మనం. అమ్మ ప్రేమ అలాంటిది. కేసీఆర్‌ది కూడా తెలంగాణ పట్ల, రైతుల పట్ల తల్లి ప్రేమ. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఇచ్చారు. ఆ ప్రాజెక్టు రూపకల్పన చేసే సమయంలోనే రిజర్వాయర్ల నిర్మాణం, కాలువల తవ్వకం లాంటి ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం - ఒక భగీరథ ప్రయత్నం' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 'తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిపోయిన పొలాలను చూసి కేసీఆర్ దు:ఖించిన తీరును నేను చూశా. నాడు ఎండిపోయిన పాలమూరు ఇవాళ పచ్చని పైట కప్పుకుంది. సీఎం కేసీఆర్ సంతోషిస్తున్నారు' అని కల్వకుంట్ల కవిత అన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రంలోనే కాదు భారతదేశంలోనే, ఆసియా ఖండంలోనే, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం. 81 మీటర్ల నుంచి 613 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసే అతిగొప్ప ప్రాజెక్టు. అలాంటి ప్రాజెక్టు గురించి కేంద్ర ప్రభుత్వం గర్వంగా చెప్పుకోవాలి. కానీ, దేశానికి గర్వకారణంగా ఉండే ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాను కూడా కల్పించకపోవడం సిగ్గుచేటు' అని కవిత ధ్వజమెత్తారు. కేంద్రం ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నుంచి కూడా కేంద్రంలో ప్రాతినిధ్యం వహించే రాజకీయ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. పరోక్షంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎక్కువ లబ్ధి పొందింది నిజామాబాద్ జిల్లానేనని కల్వకుంట్ల కవిత చెప్పారు. 'రాష్ట్రంలో ప్రాజెక్టులు లేని కాలంలో ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే నిజాం సాగర్ ప్రాజెక్టు ఉండేది. ఆ ప్రాజెక్టు కాలువల ద్వారానూ నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడిన పరిస్థితులను చూశాం. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎస్సారె-స్పీని పునరుజ్జీవనం చేసుకున్నాం. హల్దీవాగుతో నిజాం సాగర్‌ను నింపుకున్నాం. ఎండాకాలమైనా, వర్షాకాలమైనా చెరువులన్నీ నిండుకుండలా ఉండాలని, మత్తడి దుంకాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్ష. అందు కోసం సాగునీటి రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు' అని కవిత కొనియాడారు.

### ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినవాడు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ భేటీ అయ్యి వారిని సీఎం కేసీఆర్ ఒప్పించారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. 'ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో కూడా తెలిసిన వాడు నిజమైన రాజకీయ నాయకుడు. నాడు మహారాష్ట్రతో జరిగిన ఒప్పందంపై కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా మాట్లాడారు. కానీ, ఆ రోజు ఒప్పందం చేసుకోవడం వల్లనే నిజామాబాద్ జిల్లా నిండుకుండగా మారింది, అన్నపూర్ణగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో లక్షా 81 వేల ఎకరాలు కాళేశ్వరం జలాలతో సాగవుతున్నాయి. చెక్ డ్యాముల నిర్మాణం వల్ల జిల్లాలో నీటి మట్టం 15 మీటర్లు పెరిగింది' అంటూ కవిత చెప్పుకొచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుతో గతంలో జరిగినదాని కంటే మంచి ఇప్పుడే జరుగుతోందని కల్వకుంట్ల కవిత అన్నారు. 'నాటి ఆంధ్రా పాలకులు తెలంగాణ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, నిధుల కేటాయింపులు జరపలేదు. ఏనాడూ నిబద్ధత చూపించలేదు. నీటి వనరులు లేకుండా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాలువలు తవ్వి వేల కోట్లు దోపిడీ చేశారు. నాటి కాంగ్రెస్ పాలనలో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా నిజామాబాద్ జిల్లాకే చెందిన సుదర్శన్ రెడ్డి ఉన్నప్పుడే ఈ ఘోరాలు జరిగాయి. నాటి పాలకుల చేతిలో సుదర్శన్ రెడ్డి కీలు బొమ్మగా ఉండేవారు' అని కవిత విమర్శించారు.

# తలాపున పారుతుంది గోదారి

- మన చేను మన చెలుక ఎడారి అని నాడు పాటలు పడుకున్నాం
- నేడు చెరువులు,చెక్ డ్యాంలు,కాలువలు,రిజర్వాయర్లు మండుటెండల్లో నిండుగా ఉన్న నీళ్లతో సంబురంగా ఉన్నాం
- సాగు నీటి దినోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**ముప్కాల్** :నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ జీరో పాయింట్ పంప్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన సాగునీటి దినోత్సవంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. 2014 ముందు ఏళ్ల తరబడి సాగునీటి కోసం గోస పడ్డ పరిస్థితుల నుంచి 2014 తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కేసిఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో సాధించిన విప్లవాత్మక విజయాలపై ఈ సమావేశంలో చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఎస్సారెస్పీ పునరుజ్జీవపథకం,ప్యాకేజీ 21 పై రూపొందించిన డాక్యుమెంటరీ వీడియోలు పెద్ద స్క్రీన్లపై మంత్రి స్వయంగా రైతులకు వివరిస్తూ చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం సీఎం కేసిఆర్ చేసిన మేథోమథనం,పడ్డ కష్టం రైతులకు కూలంకషంగా వివరించారు. రైతులు స్క్రీన్ పై వీడియో చూస్తూ చప్పట్లతో తమ హర్షాన్ని,మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఒకప్పుడు మొగులుకు మొకం పెట్టి చూసినం కానీ నేడు ఎండాకాలంలో కూడా ఊర్లల్లో చెరువులు నిండుకుండలా ఉన్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృషి వల్ల వేల ఎకరాల పడావు భూములు సాగులోకి వచ్చాయని తెలిపారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టించి బోర్లలో ఎండిన బోర్లలో నీళ్లు వచ్చేలా చేశారని రెండు పంటలకు నీళ్లు పుష్కలంగా వస్తున్నాయని తమ సంబురాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఎవ్వరూ సాగునీటి కోసం ఇంతలా పనిచేయలేదని కేవలం కేసిఆర్ ప్రభుత్వం,మంత్రి ప్రశాంత్ రెడ్డి వల్ల నేడు బాల్కొండ నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యిందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు.తలాపున పారుతుంది గోదారి - మన చేను మన చెలుక ఎడారి అని నాడు పాటలు పడుకున్నామని మంత్రి గుర్తు చేశారు. కానీ నేడు చెరువులు,చెక్ డ్యాంలు,కాలువలు,రిజర్వాయర్లు మండుటెండల్లో నిండుగా ఉన్న నీళ్ళతో రైతులంతా సంబురంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇదంతా ఊరికే కాలేదని కేసిఆర్ నిర్విరామ కృషి,అకుంఠిత దీక్ష వల్లే సాధ్యమయ్యిందన్నారు. నాడు సమైక్య పాలనలో ఎండిన బోర్లు - బీడు భూములు ఎక్కిరెంచేవని నేడు చెరువులు,కుంటలు,బోరు బావులు,కాలువలు ఫుల్లుగా నీళ్ళతో కళకళలాడుతున్నాయి అన్నారు. దీంతో పంటలు ఫుల్ గా పండుతున్నాయని తెలిపారు. 60 ఏళ్ల సాగునీటి గోసను తీర్చిన దార్శనిక నాయకుడు కేసిఆర్ అని కొనియాడారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా 310 కి.మీ పైకి 200 కి. మీ సొరంగాల ద్వారా,1531 కి.మి కాల్వల ద్వారా 16 రిజర్వాయర్ల ద్వారా వచ్చిన కాళేశ్వరం జలాలు పంప్ చేసుకొని పోచంపాడు ప్రాజెక్టు నింపుకుంటున్నమని, తద్వారా అక్కడి నుండి లిఫ్టులు, కెనాల్స్ ద్వారా ఊరూరా చెరువులు కుంటలు నింపుకుంటున్నామని వివరించారు. మండుటెండల్లో చెరువులు అలుగులు పరుతున్నయంటే సీఎం కేసిఆర్ చొరవే అని మంత్రి పేర్కొన్నారు.గోదావరిలో వృథాగా పోతున్న నీటిని కాళేశ్వరం వద్ద ఒడిసిపట్టి అక్కడి నుండి రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువ గుండా ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నింపుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఇవాళ ముప్కాల్ పంప్ హౌస్ జీరో పాయింట్ వద్ద విజయోత్సవ సభ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ముప్కాల్ పంప్ హౌస్ కోసం 610 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.బాల్కొండ నియోజకవర్గంలో గుత్ప లిఫ్ట్, బోదే పల్లి లిఫ్ట్,నాగపూర్ లిఫ్ట్, జలాల్పూర్ లిఫ్ట్,చౌట్పల్లి హన్మంతు రెడ్డి లిఫ్ట్, ఏర్గట్ల గుమ్మిర్యాల లిఫ్ట్ ద్వారా ప్రతి మండలంలో ఊరూరా చెరువులు నింపుకుంటున్నమని వివరించారు. ప్యాకేజీ 21 ద్వారా భీంగల్, వేల్పూర్, కమ్మర్ పల్లి, మోర్తాడ్ మండలాలకు సుమారు 80వేల ఎకరాలకు సాగునీరు అందించే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సుమారు 100కోట్లకు పైగా ఖర్చుతో పెద్ద వాగు కప్పల వాగు మీద 24 చెక్ డ్యాంలు ఏర్పాటు చేసుకున్నామని వాటితో బోర్లు రీ జనరెట్ అయ్యాయని 40వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.చిట్టాపూర్ లిఫ్ట్ పురోగతిలో ఉందని వెల్లడించారు. 9ఏళ్ల క్రితం సాగు నీటి కష్టాలతో మన బ్రతుకులు ఎట్లుండే ఇప్పుడు ఎట్లా మారినయ్ ఒకసారి రైతులు గుండె మీద చేయివేసుకొని ఆలోచన చేయాలని మంత్రి కోరారు. మండు వేసవిలో కూడా కాకతీయ కాలువ,లక్ష్మి కెనాల్,వరద కాలువ నీటితో నిండుగా ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షాలు మాటలు విని మోస పోతే మల్లా గోసపడేది మనమేనని,రైతు బాగు కోరే కేసిఆర్ కు మనమంతా మద్దతుగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి వేముల రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ సి.ఈ మధుసూదన్ రావు పలువురు ఇరిగేషన్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నేతలు,రైతులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నందికొట్కూర్ మండల ఉపాధి పనులపై సమీక్ష

**నందికొట్కూరు** : నందికొట్కూరు మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవో శోభారాణి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించేలా అధికారులు చర్యలు సూచించారు. ఉపాధి పనుల వద్ద, వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక మౌలిక వసతులు కల్పించాలని, గిట్టుబాటు కూలి వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు కాబట్టి ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసే ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించాలని అధికారులకు సూచించారు

# ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ

**తిరుపతి** ఈ నెల 3 నుండి జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ నాఎజ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ (ప్రకాశం భవన్) లో నేడు పరీక్షల నిర్వహణ పై పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గ్రూప్ 1 పరీక్షలు జూన్ 3 తేదీ నుండి 10 వ తేది వరకు జరగనున్నాయని ఆదివారం మినహా ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00గం.ల వరకు నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలకు అభ్యర్థులు మొత్తం 577 మంది హాజరు కావాల్సి వుండగా, ఈ నెల తేది 3న 439, 5 న 434, 6 న 434, నేడు అభ్యర్థులు 429 మంది హాజరయ్యారని అన్నిశాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో ఎస్.డి.సి. శ్రీనివాసులు, పరీక్షల చీఫ్ సూపరిన్ టెన్ డెంట్ సుమకిరణ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మణి వున్నారు.

# ఆహార భద్రత... అందరి వ్యవహారం

తిండి కలిగితే కండ కలదోయ్ అని మహాకవి గురుజాడ అప్పారావు చాలా తేలికగా చెప్పేశారు గానీ.. ఈ కాలంలో తిండి ఒక్కదానితోనే కండలు వచ్చేయవు. ఆ కండలతో కలిసి ఆరోగ్యమూ సమకూరాల ంటే.. ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? ఎప్పుడు.. ఎక్కడ తింటున్నామన్నదీ ముఖ్యం. అవగాహన లోపం కొంత.. కాలుష్యం మరికొంత కలిసి.. ఆహారం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలను తెలియకుండానే చవిచూస్తున్నాం.

**ఆహార భద్రత... అందరి వ్యవహారం :** ఆహార భద్రత దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మొదలుపెట్టింది. తినే తిండి వల్ల కలిగే నష్టాలపై, రాగల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, తద్వారా మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి, పర్యాటకానికి సాయపడటం లక్ష్యం. గతేడాది అడిస్ అబాబా, జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 'ఆహార భద్రత-భవిష్యత్తు' అనే అంశంపై చర్చలు జరిగాయి. మేలైన ఆహారం తగినంత అందరికీ లభించడం వెనుక సామాజిక ఆర్థిక కారణాలు ఉండవచ్చుగానీ, దీని ప్రభావం మాత్రం అందరిపై ఉంటుందని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేస్తోంది. అందుకే ఈ ఏడాది 'ఆహార భద్రత.. అందరి వ్యవహారం' అనే ఇతివృత్తంతో కార్యక్రమాలను రూపొందించింది. మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేందుకు, మన ఆరోగ్యాన్ని పాడుచేయకుండా ఉండేందుకు పొలంలోని రైతు మొదలుకొని, విధానాలు రూపొందించే ప్రభుత్వాధినేతల వరకూ ప్రతి ఒక్కరు తమదైన పాత్ర పోషించాలని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. ఫలితంగా కలుషిత ఆహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల భారం తగ్గి సమాజం అభివృద్ధి చెందుతుందని అంచనా.

**వీటితో ఆరోగ్యానికి చేటు :** ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరు వులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉప యోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. సాల్మ నెల్లా, కాంపీలోబ్యాక్టర్, ఈ -కోలీ వంటి బ్యాక్టీరియా ఏటా కొన్ని కోట్ల మందిని అస్వస్థులుగా చేస్తోంది. ఈ బ్యాక్టీరియా కారణంగా తలనొప్పి, వాంతులు, తల తిరగడం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. గుడ్లు, కోళ్లు, జంతు సంబంధిత ఆహారం ద్వారా సాల్మనెల్లా బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. కాంపీలోబ్యాక్టర్, ఈ-కోలి పచ్చిపాలు, సక్రమంగా వండని కోళ్ల ఉత్ప త్తులు, నీటి ద్వారా వ్యాపిస్తాయి. పూర్తిగా ఉడికించని సముద్రపు ఉత్పత్తుల ఆహారం ద్వారా హెపటైటిస్- ఏ వైరస్ వేగంగా వ్యాపించడమే కాకుండా.. కాలేయ వ్యాధికి కారణమవుతుంది. కొన్ని రకాల పరాన్నజీవులు చేపల ద్వారా, మరికొన్ని ఇతర ఆహార పదార్థాల ద్వారా వ్యాపిస్తాయి. ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమ ఎక్కువ ఉన్న చోటనిల్వ చేయడం వల్ల వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్)తోపాటు అనేక ఇతర సహజసిద్ధమైన రసాయనాలు కూడా మన ఆహారాన్ని కలుషితం చేస్తాయి. ఈ విషపదార్థాలు దీర్ఘకాలం శరీరంలోకి పోతే రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. శరీరంలో పోగుపడే వాతావరణంలోని కాలుష్యాలు పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్, డయాక్సిన్స్‌లు జంతువుల ద్వారా మన శరీరాల్లోకి చేరుతున్నట్లు తెలుస్తోంది. ఇవి పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# సంపాదకీయం

## పాన్ ఇండియా కథా లోపమేనా

వర్తమానంలో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా హీరోలంతా పలవర్తున్న, కలవరిస్తున్న, దర్శక నిర్మాతలు ప్రచార చిత్రాలలో ఊదరగొడుతున్న పదం 'పాన్ ఇండియా చిత్రం'. మాది పాన్ ఇండియా చిత్రమని చెప్పుకోవడం ఒక సంప్రదాయంగా మారుతున్నది. 'పాన్ ఇండియా' చిత్రం అంటే ఒకేసారి బహు భాషలను లక్ష్యంగా చేసుకోవడం. ఏకకాలంలో ఆయా భాషల్లో విడుదల చేయాలి. అయితే ఇదంతా సులభం కాదు. ఎందుకంటే ప్రతి ఒక్క భాషా చిత్ర పరిశ్రమకు తమదైన 'శైలి' ఉంటుంది. 'ప్రాంతీయత' ఉంటుంది. ఆచార సంప్రదాయాలు ఉంటాయి. వీటి నేపథ్యంలో వాటికున్న వైవిధ్యాలు వేరు, విరూపాక్ష, దసరా వంటి సినిమాల కథానేపథ్యం మిగిలిన భాషా చిత్రాలకు నప్పదు. డబ్ చేసుకోవడం వేరు. మలయాళం, తమిళ, కన్నడ వంటి చిత్ర పరిశ్రమలు తమ ప్రాంతీయతకు అనుగుణంగా కథలను వ్రాసుకుని సినిమాలుగా మారుస్తాయి. ఉదాహరణకు 'కాంతారా'. అదే విధంగా తెలుగు సినిమా విరూపాక్ష, వీటిని ఏ దృష్టి కోణంలో 'పాన్ ఇండియా' చిత్రాలుగా వర్గీకరించాలనేది ప్రచార ఉబలాటం కోసం వినియోగించుకున్నప్పటికీ, తదుపరి కాలంలో మలయాళీ, హిందీ, తెలుగు భాషల చిత్రాల నేపథ్యాలకు పొసగవు. ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే గతంలో విడుదలైన రాధేశ్యామ్, లైగర్, శాకుంతలం, యశోద వంటి సినిమాలు నిర్మాత, దర్శకులనే కాకుండా ఆయా చిత్రాల హీరోలను, ప్రేక్షకులను కూడా నిరాశపరచాయి. దసరా, విరూపాక్ష వంటి చిత్రాలు బహుభాషా చిత్రాలుగా ప్రకటనలు గుప్పించినా తెలుగులో తప్పా మిగిలిన భాషలో నిరాశనే మూటగట్టుకున్నాయి. మేజర్, కార్తికేయ-2 చిత్రాలు మాత్రం జాతీయస్థాయిలో తమ స్టామినాను నిరూపించుకొన్నాయి. మిగిలిన చిత్రాలతో విజయవంతమైన చిత్రాలను పోల్చిచూస్తే ఫలితాల్లో తేడా ఎక్కడుంది అనేది స్పష్టంగానే కనిపిస్తుంది.కనుకనే విరూపాక్ష, దసరా, ఏంజెల్, రావణాసుర, దాస్ కా దమ్కీ వంటి చిత్రాలను మిగిలిన భాషలలో విడుదల చేసినా అనుకున్న ఫలితాలను ఇవ్వలేకపోయాయి. మరో కొత్త సంప్రదాయాన్ని మన ముందుకు తీసుకువస్తున్నారు మన దర్శక నిర్మాతలు. అదేటంటే, మన తెలుగులో విజయవంతమైన చిత్రాలను తరువాత మిగిలిన భాషలలో విడుదల చేస్తున్నారు. ఇలా ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నా సరే ఫలితం మాత్రం నిరాశపరుస్తుంది. 'పాన్ ఇండియా' చిత్రమంటే గ్రాఫిక్స్, భారీ సెట్టింగ్స్, విదేశాలలో చిత్రీకరణ, వివిధ భాషలకు చెందిన గొప్ప గొప్ప నటులు వంటి హంగులు అనుకుంటున్నారు తప్పా, సినిమాకు ప్రధానమైన కథ అవసరమని ఎవరూ ఊహించలేకపోతున్నారు.కొన్ని చిత్రాల్లో సాంకేతిక హంగులన్నీ ఉంటాయి కానీ కథ ఉండదు. సూపర్ స్టార్స్, మెగాస్టార్ ఇలా రకరకాలైన స్టార్స్ తమ పరిధిలో చేతులు పెడుతూ చిత్రం అపజయానికి తమదైన సహాయం చేస్తున్నారు. అందరూ ఇలా ఉంటారని కాదు. కానీ ప్రేక్షకులను మెప్పించటం కోసం కొత్తగా వస్తున్న యువదర్శకుల సృజనలో జోక్యం చేసుకుంటున్నారు. అటువంటి పాన్ ఇండియా చిత్రాలు సోదిలోకి కూడా లేకుండా పోతున్నాయి. సొంత బ్యానర్‌లో తీసుకున్న కాకలు తీరిన అనుభవం ఉన్న నిర్మాతలు కూడా మునిగిపోతున్నారు. క్రమంగా దర్శక, నిర్మాత, నటీనటులకు 'పాన్ ఇండియా' వాస్తవాలు తెలుస్తున్నాయి. ఇంట గెలిచే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, రామ్, రవితేజ తదితరులంతా 'పాన్ ఇండియా' చిత్రాల నిర్మాణంలో ఉన్నారు. వీరంతా గతకాలపు చేదు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారా? లేదా? ముందుగా తెలుగు ప్రేక్షకులను మంచి కథలతో మెప్పించి విజయం సాధించాక మిగిలిన భాషల వైపు చూస్తారా? లేదా? అనేది కాలం చెప్పాలి. ఏది ఏమైనా కథను కాదని కేవలం హంగులద్ది నటీనటులను ఏరి కోరి, శ్రమకోర్చి తెచ్చి 'పాన్ ఇండియా' చిత్రాలను నిర్మిస్తే నిరాశపూరిత ఫలితాలు పునరావృతం కాక తప్పదు అనేది వాస్తవం. సినిమా నిర్మాణం అంటే కోట్లాది రూపాయలు ఖర్చు మాత్రమే కాదు. మానవ వనరుల శ్రమ కూడా.

ఒక సినిమా విజయవంతం అయితే లైట్ బాయ్ నుంచి హీరో వరకు మరో చిత్రం లభిస్తుంది. ఉపాధికి అవకాశం ఉంటుంది. గొప్ప గొప్ప హీరోలకు 'పాన్ ఇండియా' ఫలితాలు ఏమీ చేయలేకపోవచ్చు. కానీ ఆ సినిమా నిర్మాణం వెనక పనిచేసే కొన్ని వందల మంది కార్మికులతో పాటు సదరు నిర్మాత గాలి కొట్టుకుపోతాడు. వారిపై జాలిపడేవారు కూడా ఉండరు. దర్శక నిర్మాతలు 'పాన్ ఇండియా' సినిమాకు ముందుగా 'పాన్ ఇండియా' స్థాయి కలిగిన కథ అవసరమని గుర్తించాలి.

## ఏపీలో పొలిటికల్ హీట్

**విజయవాడ :** ఏపీలో పొలిటికల్ హీటు పెరుగుతోంది. ఎన్నికలకు పది నెలల ముందుగానే జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన ప్రచార రథానికి పని పెట్టారు. వారాహిపై ఏపీ వ్యాప్త పర్యటనకు తేదీ ఖరారు చేశారు. జూన్ పద్నాలుగో తేదీన వారాహి రోడ్డెక్కబోతోంది. తనకు కలిసి వచ్చే సామాజిక సమాకరణాలు, అవకాశాలున్నయని భావిస్తున్నందు వల్లే ఉభయ గోదావరి జిల్లాల్లోనే పవన్ కల్యాణ్ తొలి విడత పర్యటనకు దిగుతున్నారు. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో పూజాధికాలు నిర్వహించిన తర్వాత తుని నుంచి వారాహిపై ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాలని జనసేనాని తీర్మానించారు. రొటీన్ ప్రచారంలా కాకుండా ప్రజలతో మమేకమవుతూ, సాయంత్రాలు స్ట్రీట్ మీటింగుల్లో మాట్లాడుతూ.. అడపాదడపా బహిరంగ సభలను నిర్వహించేలా వారాహి యాత్రను ఖరారు చేశారు. దానికి అనుగుణంగా యాత్రకు ఇంఛార్జీలను నియమించారు. ఇంత ముందుగానే పవన్ కల్యాణ్ ప్రచారాన్ని ప్రారంభించడం వెనుక రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విస్తృతంగా.. విడతల వారీగా పర్యటించాలన్నది ఒక కారణంగా భావిస్తుండగా.. రెండోది ఏపీలో ముందస్తు ఊహాగానాలు బలంగా వినిపించడమని తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఏపీలో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు రావచ్చన్న వార్తలు ఓ మోస్తరుగానే వస్తున్నాయి. జగన్ మదిలో ముందస్తు యోచన వుందని, దాని ప్రకారం 2023 నవంబర్, డిసెంబర్ నెలల్లో జరిగే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటే ఏపీకి అసెంబ్లీకి ఎన్నికలు జరిపితే తమకు అనుకూలంగా ఫలితం వచ్చే అవకాశం వుంటుందని ఆయన భావిస్తున్నారని చెప్పుకుంటున్నారు. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు ముందస్తు యోచన లేనే లేదని కాస్త గట్టిగానే చెబుతున్నా.. ఈ ఊహాగానాలు మాత్రం ఆగడం లేదు. ఒక వేళ సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని భావిస్తే దానికి అనుగుణంగా తమ పార్టీ సిద్ధంగా వుండాలని భావించడం వల్లనే పవన్ కల్యాణ్ జూన్ నెలలోనే ప్రచార పర్వానికి శ్రీకారం చుడుతున్నారని కొందరు విశ్లేషిస్తున్నారు. కొంత కాలంగా పవన్ కల్యాణ్ ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న అంశాన్ని పదే పదే చెబుతున్నారు. దానికి అనుగుణంగా జనసేన, టీడీపీ, బీజేపీలు కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటే వైసీపీని ఇంటికి పంపవచ్చన్నది జనసేనాని వ్యూహమని తెలిసిపోతూనే వుంది. తాను బలిపశువు కాబోనంటూనే సీట్ల సర్దుబాటుపై నిక్కచ్చిగా బలాబలాలను పరిగణనలోకి తీసుకోవాలన్న అభిమతాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014 నాటి అలయెన్స్ రిపీట్ అయితే జగన్‌ను నిలువరించవచ్చని ఆయన భావిస్తున్నారు. అయితే 2014లో జనసేన పార్టీ.. బీజేపీ–టీడీపీ కూటమికి మద్దతు ప్రకటించి, ఎన్నికల్లో పోటీకి దూరంగా వుంది. ఆ తర్వాత 2019 నాటికి ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. జనసేన అటు టీడీపీకి, ఇటు బీజేపీకి దూరం జరిగి, వామపక్షాలతో కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొని చతికిలా పడింది. జనసేనాని పవన్ కల్యాణ్ రెండు నియోజకవర్గాలలో పోటీ చేసినా ఒక్కచోట గెలువలేకపోయారు. మొత్తమ్మీద ఒకే ఒక ఎమ్మెల్యేను జనసేన గెలిపించుకోగలిగింది. ఆ గెలిచిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ కూడా జనసేనలో ఎంతో కాలం వుండలేదు. అధికార పార్టీలో దాదాపు చేరిపోయారు. ఇలా ఒక్క ఎమ్మెల్యే కూడా లేని జనసేన పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కుంభస్థలాన్ని కొట్టే భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. అయితే ప్రస్తుతం కనబరుస్తున్న దూకుడు పవన్ కల్యాణ్‌లో సీట్ల సర్దుబాటు నాటికి వుంటుందా లేదా అన్న ఆసక్తి రేపుతోంది. సీట్ల బేరసారాల్లో చాణక్యనీతిని ప్రదర్శించే చంద్రబాబుతో సమాలోచనలంటే ఆషామాషీ కాదు. 2014 ఎన్నికల్లో మోదీ చరిష్మాను చూపడం ద్వారా 35 సీట్లు పొందాలని భావించిన బీజేపీని చంద్రబాబు కేవలం 16 సీట్లకు పరిమితం చేశారు. గెలిచిన తర్వాత నాలుగు మంత్రి పదవులు ఆశిస్తే కేవలం రెండిచ్చి ఇక చాలని కమలనాథులకు చెప్పేశారు చంద్రబాబు. అలాంటిది ప్రస్తుత అసెంబ్లీలో ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే లేని జనసేనకు చంద్రబాబు ఎన్ని సీట్లు కేటాయిస్తారనేది ఆసక్తి రేపే అంశమే.అకస్మాత్తుగా ఢిల్లీ వెళ్ళి.. చాన్నాళ్ళుగా కలవలేకపోయిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ పరిణామం రాజకీయ పక్షాలకు ఒకింత షాకిచ్చిందేనని చెప్పాలి. గత నెలలో పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్ళి, బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. చంద్రబాబుతో కలిసి మూడు పార్టీలు మూకుమ్మడిగా ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరాన్ని ఆయన కమలం పార్టీ అధినాయకత్వానికి విడమరిచి చెప్పినట్టున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబుతో భేటీకి బీజేపీ అగ్రనేతలు సిద్ధపడినట్టు తెలుస్తోంది. చంద్రబాబు, అమిత్ షా, నడ్డాల భేటీ సారాంశంపై ప్రస్తుతం ఇరు పార్టీలు గుంభనంగానే వ్యవహరిస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులతో తాను జరిపిన టెలికాన్ఫరెన్సులో చంద్రబాబు క్లూ ఇచ్చేశారు. ఏపీలో మూడు పార్టీల కూటమికి అడుగులు పడుతున్నాయని సంకేతాలిచ్చారు. అయితే, బీజేపీ అధినాయకత్వానికి చంద్రబాబు తెలంగాణ, ఏపీలలో పొత్తు ప్రతిపాదన చేస్తే.. తెలంగాణ బీజేపీ నేతలు మాత్రం టీడీపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని చెబుతున్నారు. తెలంగాణలో ఎలా వున్నా ఏపీలో పొత్తు కోసమే ఎక్కువగా జనసేన, టీడీపీ తాపత్రయపడుతున్నట్లు తెలుస్తోంది. అదేసమయంలో తెలంగాణలోను ఈసారి పోటీకి దిగబోతున్నామని పలు సందర్భాల్లో టీడీపీ, జనసేన నేతలు ప్రకటించారు. సో.. ఏపీ మాదిరిగానే తెలంగాణలోను మూడు పార్టీలు కలిసే అవకాశాలు లేకపోలేదు. కర్నాటక ప్రయోగం విఫలం కావడంతో తెలంగాణలో అప్రమత్తంగా వుండాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తున్నట్టు వుండవచ్చు. ఎంత కాదన్నా తెలంగాణలో టీడీపీకి 15 నుంచి 18 సీట్లలో ఇప్పటికీ ఓటుబ్యాంకు వుంది. ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ సిటీలోని కొన్ని నియోజకవర్గాల్లో టీడీపీ అభిమానులున్నారు. అదేసమయంలో పవన్ కళ్యాణ్ అభిమానులు తెలంగాణలో కోట్ల సంఖ్యలో వున్నారు. వీరిని కలుపుకుని పోవాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తే టీడీపీ, జనసేనతో తెలంగాణలోను పొత్తు పొడిచే అవకాశాలున్నాయి. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడం వల్లనే ఏపీలో ప్రచార పర్వాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని జనసేనాని నిర్ణయించి వుండవచ్చు. విడతల వారీగా తన వారాహి పయనాన్ని నిర్వహిస్తూనే పొత్తుల చర్చల్లో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించుకోవాలన్నది పవన్ కళ్యాణ్ ఆలోచన కావచ్చని తెలుస్తోంది.

## ఒక్కటే.... కోటీశ్వరుడ్ని చేసింది

**కర్నూలు :** తొలకరి పడిందంటే అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలుపెడతారు. సాగుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చకా చకా చేస్తూ ఉంటారు. ఇది సహజంగా తరచూ మనం చూస్తూనే ఉంటాం. కానీ ఆ ప్రాంతంలో తొలకరి జల్లు పడితే ఇక ఇంట్లో ఎవరూ ఉండరు. అంతే వర్షానికి ఇళ్లు కూలిపోయాయని కాదు..అంతా పొలాల్లోకి పరుగులు తీస్తారు. అది వ్యవసాయం పండించాలనే పట్టుదల అనుకునేరు కాదు వజ్రాల వేట కోసం. ఇంతకీ పొలాల్లో వజ్రాల వేట అంటే ఇప్పటికే ఓ ఐడియా వచ్చేసి ఉంటుంది కదూ. దేశవ్యాప్తంగా తొలకరి జల్లుకురిస్తే అన్నదాతలు పంట పండించే పనిలో నిమగ్నమైతే కర్నూలు జిల్లాలో మాత్రం తొలకరి తర్వాత చిన్నాపెద్దా తేడా లేకుండా జనం పొలాల బాట పడతారు. వజ్రాల వేట కోసం ఇంటిల్లిపాది పొలాలను జల్లెడ పడతారు. కర్నూలు జిల్లాలో ఇది ప్రతి ఏడాది జరిగే తంతే.ముఖ్యంగా వజ్రకరూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వజ్రాలు తరచూ దొరకుతుండటంతో ఈ ప్రాంతంలోని పొలాలను ప్రజలు జల్లెడపడతారు. అదృష్టవంతులు ఎవరైనా ఉంటే ఒక్క వజ్రంతో ఏకంగా రాత్రికి రాత్రే కోటీశ్వరులు అయిపోతారు. అలా కోటీశ్వరులు అయినవారు లేకపోలేదు సుమా. ఇటీవలే తొలకరి జల్లు కురియడంతో కర్నూలు జిల్లా మద్దికర మండలంలో వజ్రాల కోసం పొలాల్లో రైతులు అన్వేషణ మొదలుపెట్టారు. మండలంలోని బసినేపల్లిలో ఓ రైతుకు విలువైన వజ్రం లభించింది. ఆ వజ్రాన్ని అక్కడే అమ్మకానికి పెట్టగా.. కొనేందుకు వ్యాపారులు పోటీ పడ్డారు. చివరకు గుత్తికి చెందిన ఓ వజ్రాల వ్యాపారి ఆ వజ్రాన్ని రూ.2 కోట్లకు సొంతం చేసుకున్నాడని తెలుస్తోంది. రాయలసీమ నేలల్లో వజ్రాల గనులు ఉన్నాయన్నది ఎప్పటి నుంచో ప్రచారం. మద్దికెర ప్రాంతంలో వజ్రాల వేట తరచూ మనం వినేదే. ఆ నేలల్లో వజ్రాల వేట కోసం వేరేవేరే జిల్లాల నుంచి జనం వస్తుంటారు. విలువైన రాయిలా అనిపిస్తే చాలా పరుగున వజ్రాల వ్యాపారుల దగ్గరకు వెళ్తారు. కొనేందుకు అక్కడ వ్యాపారుల మధ్య కూడా పోటీ ఉంటుంది. అలాంటి మద్దెకర మండలంలోని బసినేపల్లిలో ఓ రైతుకు వజ్రం కళ్లబడింది. ఆ వజ్రాన్ని అక్కడే అమ్మకానికి పెట్టాడు. అక్కడే వేచి చూస్తున్న వ్యాపారికి అమ్మకానికి పెడితే.. దాన్ని రూ. 2కోట్లు పలికినట్లుగా ప్రచారం సాగుతోంది. ఆ నోట.. ఈ నోట పాకడం.. ఇప్పుడు జనమంతా పొలాల్లో వెదుకులాట ప్రారంభించారు.వర్షాలు పడ్డప్పుడు వెదికితే వజ్రాలు దొరుకుతాయని.. స్థానికులు ఏటా ఈ సమయంలో వెదుకులాడుతుంటారు. తమకు కూడా వజ్రం దొరకకపోతుందా.. తాము శ్రీమంతులం కాకపోతామా అని వెదుగుతున్నామని చెప్తున్నారు స్థానికులు.ఈ వార్త తెలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లోని జనం కూడా పొలాల్లో వజ్రాల కోసం వెతుకులాట ప్రారంభించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయండి



**చాగలమర్రి** త్వరలో చాగలమర్రి పట్టణం లో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చేపట్టనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎంపీడీఓ మహబూబ్ దౌలా కోరారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని మూడవ సచివాలయంలో పట్టణంలోని సచివాలయాల సిబ్బంది,వాలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరధిలో ఏవైన సమస్యలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. లబ్ధిదారులు సంక్షేమ పథకాల గురించి ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం కు సచివాలయాల సిబ్బంది,వాలంటీర్లు పూర్తి సమాచారంతో రావాలన్నారు. కార్యక్రమం లో ఈఓపిఆర్‌డి నాగేంద్రయ్య,పిఆర్ ఏఈ కొండారెడ్డి,ఈఓ సుదర్శనరావు,సచివాలయాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## నర్సింగ్ కాలేజీలో గలీజు పనులు

**విజయవాడ :** అతనో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్. విద్యార్థులు విద్యతో పాటు మంచి బుద్ధులు నేర్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన అతడే వంకర బుద్ధి చూపించాడు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఒళ్లంతా తడుముతూ వారిని వేధింపులకు గురి చేశాడని విద్యార్థులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నాకి దిగాయి. ఎన్టీఆర్ జిల్లా అజిత్ సింగ్ నగర్ లో ని నవోదయ నర్సింగ్ కళాశాలను నిర్వహిస్తున్నారు. గత ఆరేళ్లుగా సాగుతున్న ఈ కళాశాలకు ప్రిన్సిపాల్, ఛైర్మన్ గా రవీంద్రా రెడ్డి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ కాలేజీలో రాజమండ్రి, అల్లూరి సీతారామారాజ్, తెలంగాణలోని భద్రాచలం జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థినులు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం స్టాఫ్ నర్స్ కోర్సులు అభ్యసిస్తున్నారు. అయితే వేసవి కాలం కావడంతో సెలువులు ఉన్నప్పటికీ.. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అక్కడే హాస్టల్ లోనే ఉంటూ చదువుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థిని ఈ సంవత్సరం జనవరిలో కాలేజీలో జాయిన్ అయింది. అయితే కొన్ని వారాల కిందట ఆ విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను ఆ కాలేజీలో చదవనని చెప్పి.. ఇంటికి వచ్చేస్తానని వివరించింది. అయితే ఎప్పుడూ అలా చెప్పని కూతురు ఒక్కసారిగా కాలేజీ మారుతానని చెప్పడంతో.. తల్లిదండ్రులు కళాశాలకు దగ్గర్లో ఉన్న తమ బంధువులకు ఫోన్ చేసి పాపను తీసుకెళ్లాల్సిందిగా కోరారు. అయితే వెంటనే కాలీజే హాస్టల్ కు వెళ్లిన ఓ వ్యక్తికి.. విద్యార్థిని కాలేజీలో జరుగుతున్న పలు విషయాల గురించి తెలిపింది. రోజంతా ఒక్క క్లాసు కూడా చెప్పకుండా.. అర్ధరాత్రులు తరగతులు పెడుతూ వేధిస్తున్నాడని వివరించింది. ప్రన్సిపాల్ యే ఛైర్మన్ గా ఉండడంతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని తెలియట్లేదని వాపోయింది. ఈ విద్యార్థినితోపాటు మరికొంత మంది కూడా ఇలాగే చెప్పడంతో.. వచ్చిన వ్యక్తి సదరు విద్యార్థిని టీసీ ఇవ్వాలని కోరారు. ఇందుకు ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి ఒప్పుకోకపోవడంతో గొడవ జరిగింది. బయటకు వచ్చిన వ్యక్తి ప్రిన్సిపాల్ అరాచకాల గురించి విద్యార్థి సంఘాల నాయకులకు చెప్పడంతో ధర్నా ప్రారంభించారు. పీఓడబల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవిచంద్ర, రాజేశ్ లు బాధితులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. రవీంద్రరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కీచక పర్వానికి తెరతీశాడు. బాలికను లైంగికంగా వేధించాడు. ఫోన్లు, మెసేజ్ లు చేస్తూ వికృతంగా ప్రవర్తించాడు. చివరికి జైలు పాలయ్యాడు. హైదరాబాద్ లో మైనర్ బాలికను వేధించిన పాఠశాల ఉపాధ్యాయుడికి పోక్సో కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. 25 ఏళ్ల యాచారం రమేష్ అనే ఉపాధ్యాయుడు 17 ఏళ్ల బాలికను వేధిస్తున్నాడు. తనను పెళ్లి చేసుకోకుంటే చచ్చిపోతానని బాలిక ఇంటికి కూడా వెళ్లి బెదిరించాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు రమేష్ ను హెచ్చరించి వదిలేశారు. మరోసారి అలా చేస్తే పోలీసు కేసు పెడతామని బెదిరించారు. బాలిక నుండి వచ్చిన బెదిరింపుల తర్వాత యాచారం రమేష్ మరింత రెచ్చిపోయాడు. మెసేజ్ లు, కాల్స్ చేస్తూ వేధిస్తూనే వచ్చాడు. గతంలోని కాల్ రికార్డింగ్ లను ఆమె కుటుంబసభ్యులకు పంపించాడు. దీంతో వారు రమేష్ పై మీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎదుగుదలకు దారేదీ.... కమలంలో అంతర్మథనం

**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్‌లో పుంజుకోవటం అంటే పక్క పార్టీలను కలుపుకోవటమా.. ఈ మాటలు ఇప్పుడు కాషాయ దళాన్ని ఇరకాటంలోకి నెడుతున్నాయి. పార్టీని బలోపేతం చేయటం అటుంచితే, మిగిలిన పార్టీలతో దోస్తీ ఎంత వరకు లాభిస్తుందనేది కమలదళాన్ని గందరగోళానికి గురి చేస్తోంది..ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చక్రం తిప్పుతామని పదే పదే భారతీయ జనతా పార్టీ నాయకుల నుంచి ప్రకటనలు వస్తుంటాయి. అవి విన్న కిందిస్థాయి శ్రేణులు ఏదో జరిగిపోతుందని ఆశలు పెట్టుకోవడం సర్వసాధారణం. ఆ తరువాత వాటిని గురించి పట్టించుకునే నాథుడు లేకపోవటంతో ఎప్పుడూ జరిగేదే. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ మళ్లీ వ్యూహాలు చిస్తోంది అధినాయకత్వం. అయితే సొంత పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకుండా పక్క పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వటంపై గందరగోళం ఏర్పడుతోంది. ఈ వ్యవహారంపై పార్టీ నాయకత్వానికి అనేక సార్లు వివరించినా ప్రయోజనం ఉండటం లేదని రాష్ట్ర నాయకులు అంటున్నారు. కేంద్ర నాయకత్వం విధానంలోనే ముందుకు వెళ్ళటం వల్ల సొంతంగా పార్టీని ఎప్పటికి బలోపేతం చేయగలమనే ప్రశ్న గట్టిగానే వినిపిస్తోంది. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఏదోలా లాక్కొస్తున్నారు. పార్టీకి ఉన్న కొద్దిపాటి క్యాడర్ కూడా కేంద్రంపై ఉన్న ఆశలతోనే వెంట నడుస్తోంది. చెప్పుకోదగిన నేతలంతా కేంద్ర నాయకత్వంలోని పెద్దలతో టచ్‌లో ఉంటూ తమ స్థాయికి తగ్గట్టుగా రాజకీయం నడుపుతున్నారు. అయితే సొంతంగా పార్టీ నిర్మాణం పరిస్థితి ఎంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. 2019ఎన్నికల తరువాత జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీతో పొత్తులోకి వచ్చింది. అయితే అదే సమయంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో కూడా బీజేపీ తెర వెనుక రాజకీయం మొదలు పెట్టింది. ఇటు జనసేనతో రాజకీయంగా టచ్‌లో ఉంటూ, అటు అధికార హోదాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కూడ దగ్గరకు చేర్చుకుంది. పదే పదే భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలవటంతో రాజకీయం కూడా ఆసక్తిగా మారింది. తెలుగు దేశం పార్టీ కూడా భారతీయ జనతా పార్టీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నించింది. తాజాగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అమిత్ షా, నడ్డా వంటి నేతలను కలవటం చర్చనీయాశంగా మారింది. బీజేపీని సొంతంగా బలోపేతం చేయటానికి పని చేయాల్సిన నాయకత్వం రాష్ట్రంలో అన్ని పార్టీలను దగ్గరకు తీసుకోవడంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇలా ఉంటే రాష్ట్రంలో సొంతంగా ఎదిగేది ఎప్పుడనే ప్రశ్న ఏపీ బీజేపీ నేతల్లో మొదలవుతోంది. భారతీయ జనతా పార్టీ నాయకత్వం రాబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరించాలని రాష్ట్ర లీడర్లు అంటున్నారు.

భారతీయ జనతా పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కన్నా వంటి సీనియర్ నేతలు పార్టీని వీడటంతో ఆ ప్రభావం చాలా మంది నాయకులపై పడింది. పార్టీ కమిటిల నియామకంలో సోము వీర్రాజును వ్యతిరేస్తూ ఓ వర్గం ఢిల్లీ వరకు వెళ్ళి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించింది. ఈ టైంలో పార్టీలో ఊపు రావాలంటే చేరికలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందంటున్నారు రాష్ట్ర నాయకులు. ఇలా కీలక నేతలను తీసుకోవటం ద్వార ఎన్నికల నాటికి గట్టి పోటీ ఇవ్వగలమనే అభిప్రాయం స్థానిక నాయకత్వంలో వ్యక్తం అవుతోంది.

## కోడెల పార్టీ మార్పు తప్పదా...

**గుంటూరు :** కోడెల శివప్రసాదరావు బతికున్నంత వరకూ పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ కోడెలను కాదని పదవులు పక్కకు పోయేవి కావు. ఇక గుంటూరు జిల్లాలో అయితే కోడెల చెప్పిందే వేదం. ఆయన ఊ అంటేనే చంద్రబాబు ఓకే అంటారు. లేదంటే ఎంతటి నేతనైనా పార్టీలో చేర్చుకునేది ఉండదు. పదవులు ఇచ్చేది అస్సలు ఉండదు. కోడెల శివప్రసాదరావును సాక్షాత్తూ చంద్రబాబు పల్నాడు పులిగా పిలిచే వారు. అలాంటి కోడెల శివప్రసాదరావు ఊహించని రీతిలో మరణించారు. పల్నాడులో పార్టీకి గట్టి దెబ్బ తగిలిందనే చెప్పాలి. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు ఏవైనా కావచ్చు. కానీ ప్రభుత్వ వేధింపులేనంటూ అప్పట్లో చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు పదే పదే విమర్శలు సంధించేవారు. అయితే తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఉన్న కోడెల శివప్రసాదరావు కుటుంబాన్ని మాత్రం ఆయన మరణం తర్వాత పార్టీ దూరం పెడుతూ వస్తుంది. చివరకు సత్తెనపల్లి టిక్కెట్‌ను కూడా ఇవ్వనని చెప్పకనే చెప్పింది. కోడెల వారసుడిగా ఆయన కుమారుడు శివరామ్ గత కొద్ది రోజులుగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పనిచేసుకుంటూ వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో కోడెల శివప్రసాదరావు అక్కడి నుంచే గెలవడం, అది ఆయన సొంత గ్రామమున్న నియోజకవర్గం కావడంతో నరసరావుపేట నుంచి సత్తెనపల్లికి షిఫ్ట్ చేశారు. ఒకరకంగా అయిష్టంగానే కోడెల సత్తెనపల్లికి వచ్చారంటారు. డాక్టర్‌గా కూడా నరసరావుపేటలో మంచిపేరున్న కోడెలను కొన్ని సమీకరణాల నేపథ్యంలో 2014లో సత్తెనపల్లికి పంపారు.

2014లో గెలిచిన కోడెల శివప్రసాదరావు 2019 ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. అయితే వారసుల వల్ల కోడెలకు చెడ్డపేరు వచ్చిందంటారు. ప్రత్యేకంగా తమకంటూ ఒక వర్గాన్ని తయారు చేసుకుని వారికే లబ్ధి చేకూర్చడం, చిన్న చిన్న పనులలో కమిషన్లకు కక్కుర్తి పడ్డారన్న ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి. దీంతో కోడెల మరణం తర్వాత సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పదవిని చంద్రబాబు ఎవరికీ ఇవ్వలేదు. సత్తెనపల్లిలో పోటీ చేయడానికి కోడెల శివరాంతో పాటు రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు సయితం పోటీ పడ్డారు.

వీరు కాకుండా మూడో గ్రూపు కూడా అక్కడ తయారు కావడంతో చంద్రబాబుకు మరింత తలనొప్పిగా తయారైంది. నాలుగేళ్లు సత్తెనపల్లి ఇన్‌ఛార్జి విషయంలో నాన్చిన చంద్రబాబు చివరకు కన్నా లక్ష్మీనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు దీంతో కోడెల కుటుంబం టీడీపీ అధినాయకత్వంపై మండిపడుతుంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తమ కుటుంబాన్ని కాదని నిన్న గాక మొన్న పార్టీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణకు ఎలా ఇస్తారని శివరాం ప్రశ్నిస్తున్నారు. తమ కుటుంబానికి పార్టీ అన్యాయం చేసిందని ఆయన బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలోకి దిగుతానని హెచ్చరికలు కూడా పంపుతున్నారు. అయితే టీడీపీ అధినాయకత్వం మాత్రం కోడెల శివరాంను నచ్చచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది. కన్నాకు సహకరించాలని కోరుతుంది. అయితే తమ కుటుంబాన్ని దెబ్బతీసిన పార్టీని తాము కూడా గట్టి దెబ్బ కొట్టాలని కోడెల శివరాం భావిస్తున్నట్లు సమాచారం.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా సిఐటియు పోరాడుతుంది

### బూడిద గణేష్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు



మంథని( ప్రశ్న న్యూస్) రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్ సింగ్ మహిళ రెజ్లర్లను గత కొంత కాలం నుండి లైంగిక వేధింపులకు పాల్పడుతూ.. చిత్రహింసలకు గురి చేస్తున్నారని మహిళ రెజ్లర్లు గత కొంతకాలం నుండి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారు.వారి పోరాటానికి మద్దతుగా ఈరోజు మంథనిలో సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ మహిళా రెజ్లర్స్ గోల్డ్ మెడల్ పథకాలు సాధించి మన దేశ విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నారని అలాంటి వారిపై బిజెపి ఎంపీ అయిన రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ గత కొంతకాలంగా మహిళ రెజ్లర్ల ను లైంగికంగా వేధిస్తున్నాడు. దీనిని నిరసిస్తూ మహిళ రెజ్లర్స్ తమకు న్యాయం చేయాలని శాంతియుతంగా ఆందోళన పోరాటాలను నిర్వహిస్తున్నారు.వీరి పోరాటానికి అన్యుహంగా అన్ని రాజకీయ పార్టీలు,స్వచ్ఛంద సంస్థలు క్రికెటర్లు నటులు వారి పోరాటానికి మద్దతు తెలియజేస్తున్నారు.మాజీ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని లాంటివారే మహిళ రెజ్లర్ల కు మధతు తెలియజేస్తూ వారికి న్యాయం జరగకపోతే తన అవార్డులను కూడా వెనక్కి ఇస్తానని చెప్పారని అన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం బ్రిజ్ భూషణ్ సింగును అరెస్టు చేసి వారి పోరాటానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో వారికి న్యాయం జరిగే వరకూ కార్మిక వర్గం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బావు రవి, సింగారపు గట్టయ్య, చిప్పకుర్తి చందు, మల్లేష్, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ విజన్ వల్లే అన్ని రంగాలలో మనమే నంబర్ వన్.

### పల్లమెరిగిన నీళ్లను పైకి పారించిన విజన్ ఉన్న నేత కేసీఆర్.
### రాష్ట్రాభివృద్ధి చూసే బీ ఆర్ ఎస్ లోకి వలసలు
### చేవెళ్ల ఎంపీ డాక్టర్. రంజిత్ రెడ్డి.



శంషాబాద్ (ప్రశ్నన్యూస్) దేశంలో తెలంగాణ రాష్ట్రమే అన్ని రంగాలలో నెంబర్ వన్ గా ఉందని, అది సీఎం కేసీఆర్ కు ఉన్న విజన్ వల్లే సాధ్యమైందన్నారు చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి రంజిత్ రెడ్డి. బుధవారం చేవెళ్ల లోని వేంకటేశ్వర గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి, సాధించిన విజయాల పై వీడియో ను ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన కేసీఆర్ నాటి ఈ ప్రాంత ప్రజల కష్టాలను చూసి వాటిని రూపుమాపడానికి ఆయన అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టుల రీ డిజైన్ ల ద్వారా పల్లమెరిగిన నీటిని పైకి పారించిన గొప్ప విజన్ ఉన్న నాయకులు సీఎం కేసీఆర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 19 లక్షల ఎకరాలు సాగు పెంచరాని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల కోట్ల రూపాయలతో చెరువులు పూడికలు తీసి, ఏడాదికి రెండు పంటలు పండేలా చేసిన ఘనత కెసిఆర్ దేనన్నారు. దేశంలో అన్ని రంగాలలో మన తెలంగాణ రాష్ట్రమే నెంబర్ 1 గా ఉందన్నారు. నాడు తల మీద గోదారి ఉన్న మన ప్రాంతం ఎడారిగా ఉండేదని కానీ స్వ రాష్ట్రంలో సాగునీటి సమస్యలన్నీ పరిష్కారమైయ్యాయని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమస్యలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రం లో అన్ని పరిష్కారం అయ్యాయని తెలిపారు. మన రాష్ట్ర అభివృద్ధి చూసి మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు మన బీ ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి వెనుక నాయకుల విజన్ తో పాటు ఉద్యోగుల శ్రమ ఎంతో ఉందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకం, చెరువుల్లో చేప పిల్లల పంపిణీ లాంటి పథకాలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఇటీవల సీఎం కేసిఆర్ మాట్లాడుతూ పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ద్వారా త్వరలో ఈ ప్రాంతానికి నీళ్ళు వస్తాయని పేర్కొన్నారు..

# నట్టి ఇంట్లో కరెంటు స్తంభం... పట్టించు కోని విద్యుత్ శాఖ

### ఇబ్బందులు పడుతున్న కుటుంబ సభ్యులు
### ఇప్పటి కైన విద్యుత్ అధికారులు దృష్టి సారించాలి
### కిషన్ మోర్చా అధ్యక్షులు మాడిరెడ్డి మహిపాల్ రెడ్డి





శంషాబాద్ (ప్రశ్న న్యూస్) నత్తింట్లో విద్యుత్ స్తంభంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న విద్యుత్ అధికారులు ఏమాత్రం దృష్టి సారించకపోవడం విచారకరమని అన్నారు. వివరాల్లోకెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14 అవార్డులో ఉన్న ప్రజలంతా రెక్క ఆడి.తేనే గాని డొక్కాడని సామాన్య ప్రజలు .వీరిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వాలు ప్రభుత్వ స్థలంలో ఒక్కో పేదోడికి 60 గజాల నివాస స్థలం ఇచ్చింది .ఎన్నో కష్టాలు పడి అప్పుచేసి ఇండ్లు నిర్మించుకున్నారు .ఇంటి మధ్యలో కరెంటు స్తంభం ఉన్న ఏ వ్పుడైనా తొలగించరా అనే చిన్న ఆశతో అప్పులు చేసి ఇల్లు నిర్మించుకొని 30 ఏళ్లు గడిపారు .వచ్చిన ప్రతి నాయకుడిని ,అధికారులను, విద్యుత్ అధికారులను ప్రాధేయపడడంతో కరెంటును తొలగించారు .కానీ స్తంభాన్ని మరిచి పోయారని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి చెందిన ఆ మహిళ మాట్లాడుతూ తనకు పెండ్లి దు కొచ్చిన ముగ్గురు కుమారులని ఇప్పటికీ ఒకే గదిలో అందరం నివసిస్తున్నామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్థానిక కౌన్సిలర్ డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని చెప్పడం తప్ప ఇచ్చింది లేదు కనీసం అప్పు చేసి ఇల్లు కట్టుకుందాం అంటే కూడా ఈ ఇనుప స్తంభంతో ఎటు పాలు పోవడం లేదని ఆవేదన గురయ్యామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ఇనుప స్తంభాన్ని తొలగించినట్లయితే చిన్న రూమ్ వేసుకుంటామంటామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంఘటన స్థలం పరిశీలించి కరెంటు స్తంభం తొలగించాలని భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మున్సిపల్ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి అంజి ధనపాల్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తొండుపల్లి లో జరిగే మన ఊరు మన చెరువు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.
### 9 వార్డు కౌన్సిలర్ చెన్నం అశోక్




శంషాబాద్ (ప్రశ్న న్యూస్) నేడు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ పురపాలక పరిధిలోని తొండుపల్లిలో జరిగే మన ఊరు మన చెరువు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వార్డ్ కౌన్సిలర్ చేన్నం అశోక్ తెలిపారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్న%శ్% అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు అనగా బుధవారం పురపాలక పరిధిలోని తొండుపల్లిలోమధ్యాహ్నం ఒంటి గంటకు మన ఊరు మన చెరువు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్డీవో చంద్రకళ ప్రజా ప్రతినిధులు అధికారులు వస్తున్నారని. అట్టహాసంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. గొల్లపల్లి అమోరు చెట్టు నుండి తొండుపల్లి చెరువు వరకు అతి బ్రహ్మాండమైన బోనాల ఊరేగింపు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనేందుకు కమిషనర్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి నార్సింగ్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మండల అధ్యక్షుడు కె చంద్రారెడ్డి ఆర్ గణేష్ గుప్తా వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని అన్నారు.

# ఉదారత చాటుకుంటున్న రంజిత్ రెడ్డి ఫౌండేషన్

## మండల పరిధి లో వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

### ఎంపిపి.దుద్యా ల జయమ్మ శ్రీనివాస్.







శంషాబాద్ (ప్రశ్న న్యూస్) వీధి వ్యాపారులకు గొడుగులు అందజేస్తూ ఎంపీ రంజిత్ రెడ్డి ఫౌండేషన్ తమ ఉదారతను చాటుకుంటుందని శంషాబాద్ మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు దు ద్యాల జయమ్మ శ్రీనివాస్ తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని బుధవారం మండలంలోని పాలమాకుల గ్రామంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు రోడ్డుపైన చిరు వ్యాపారులు నడుపుకునే వాళ్లకు ఎండ తగలకుండా నీడల గొడుగులను శంషాబాద్ మండలం ఎంపిపి శ్రీమతి శ్రీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది వీధి వ్యాపారులకు నియోజకవర్గం పరిధిలో గొడుగులు అందజేస్తూ తమ ఉదాహరణ చాటుకుంటున్నారని వారు అన్నారు. పలు చిరు వ్యాపారులు రోడ్లపై నిలబడి ఎండకు ఇబ్బందులు పడుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారని వారిని గమనించిన ఎంపీ వారికి ఏదో విధంగా సహాయ పడాలని సదుద్దేశంతో ఎండ నుంచి తట్టుకోవడం కోసం గొడుగులు అందజేస్తూ చిరు వ్యాపారులకు ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు.ఈ కార్యక్రమములో ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ శ్రావణ్ గౌడ్ గారు, పాలమాకుల డిప్యూటీ సర్పంచ్ వై ప్రవీణ్ గౌడ్ , సీనియర్ నాయకులు నిరటి రాజు ముదిరాజు గారు, గుడాల కృష్ణయ్య గౌడ్ , కొడావత్ రవీందర్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరి గౌడ్, వార్డు సభ్యులు జహంగీర్, శ్రీశైలం, అశోక్ యాదవ్, కుమార్, గణేష్ మరియు పార్టీ నాయకులు శ్రీధర్గౌడ్, మైల విద్యాచరణ్, సుమన్ నాయక్, కార్యకర్తలు తధితరులు పాల్గొనడమూ జరిగింది.

# షేక్ మహబూబ్ కృషి..!

### – ఈద్గా వద్ద నీటి సమస్య పరిష్కారం..



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) వైరా నియోజకవర్గం పరిధిలోని జూలూరుపాడు మండలం జూలూరుపాడు గ్రామపంచాయతీలోని ముస్లిమ్ సోదరులు నమాజ్ చేసుకునే ఈద్గా వద్ద ఉజు చేసుకోవడానికి చాలాకాలంగా నీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో. బిఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్ మహబూబ్ మరియు మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ సుభాని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి బోర్ అవసరం అని పట్టుబట్టడంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు శాంక్షన్ చేయడం జరిగినది, ఈ సందర్భంగా బుధవారం ఈద్గా వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ ప్రారంభించిన జూలూరుపాడు ఎంపీపీ లావుడియా సోని మండల ప్రధాన కార్యదర్శి రంగారావు, మైనార్టీ కమిటీ అధ్యక్షులు యాసిన్ కమిటీ సభ్యులు ముస్లింస్ పెద్దలు ప్రజా ప్రతినిధులు గ్రామం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ధశాబ్ధి ఉత్సవాలలో బంగంగా వాలంతరిలో నీటి పారుదల దినోత్సవం ముఖ్య అతిథి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.







శంషాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని వాలంటరీలో బుధవారం జరిగిన నీటిపారుదల శాఖ సాగునీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా చెరువులు జలకలతో కలకలలాడుతున్నాయని కాలువలు గత 30 ఏళ్ల నుంచి ఎలాంటి పంటలకు నోచుకోని భూములు నేడు సస్యశ్యామలంగాతులతూగుతున్నాయని కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల హెక్టారకు నిరంధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. శంషాబాద్ మండలం ఎంపిపి శ్రీమతి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , జెడ్పిటిసి తన్విరాజు , ఆర్డిఓ చంద్రకళ , ఏఎంసీ చైర్మన్ వెంకటేష్ గౌడ్ , శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ , బండ్లగూడ మేయర్ మహేందర్ గౌడ్ , ఇరిగేషన్కర్ ఏఈలు విశ్వం, విక్రమ్ మౌనిక , కార్పొరేటర్ సాగర్ గౌడ్, రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, రఘు యాదవ్ సరికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# సాగునీటి దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు



మంథని (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది అవతరణ దినోత్సవ భాగంగా సాగునీటి దినోత్సవాన్ని మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కొండా శంకర్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డీ లు ఏ ఈలు సూపరిండెంట్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



మంథని (ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి .కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన పలువురు గనవేని నరసమ్మ, గాదె సతీష్, బర్ల కళావతి ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్సపొంది మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫారసు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి గనవేన నరసమ్మ కు 28.000 /- రూ, గాదె సతీశ్ కు 22.000 /- రూ, బర్ల కళావతి కి 18.000/- మంజూరు కాగా ఇట్టి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను బుధవారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండలశాఖ ఆధ్వర్యంలో చెక్కును అందజేసినా రు ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపే..!

**- ఖమ్మంలో బట్టి పాదయాత్ర ముగింపు బహిరంగ సభ..**
**- ఈనెల ఖమ్మం బహిరంగ సభ విజయవంతం చేయాలి.**
**- నాయకులకు కార్యకర్తలకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు.**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని జూలూరుపాడు మండల ప్రెసిడెంట్ బొడ్డు కృష్ణయ్య అన్నా, బుధవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బొడ్డు కృష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం.
ప్రజా వ్యతిరేక విధానాలు, తెలంగాణ ఫలాలు ప్రజలందరికీ అందడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవాలని. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడు మండలం పిప్పిరి గ్రామం నుండి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్ర ఈ నెల 25 తారీకు లోపు ఖమ్మం జిల్లాకు బట్టి పాదయాత్ర చేరుకుని ముగింపు బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరైవుతారు కావున, ఈ బహిరంగ సభకుమండలం నుండి అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చనాయక్, ముఖ్య సలహాదారులు ముత్తినేని రామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చాపలమడుగు నరసింహారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తాళ్లూరు అచ్చయ్య, బానోత్ బాబు, గుగులోత్ నాగేశ్వరావు, దరావత్ లాల్ కోటి, పోతురాజు మోహనరావు, సాంబ, తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 14 జట్లు
సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పట్టణంలోని మినీ స్టేడియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలకు జిల్ ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిధిగా హాజరై విజేతలకి బహుమతులు అందజేశారు.
మొదటి స్థానం బోయినపల్లి జట్టు
రెండవ స్థానం వేములవాడ అర్బన్ జట్టు
మూడవ స్థానం వీర్నపల్లి జట్టు విజేతలుగా నిలిచారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిరహిస్తున్నామని అందులో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించామని, ఈ వాలీబాల్ పోటీలకి వివిధ మండలాల నుండి వచ్చిన క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారూ అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, ఏ ఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలని, యువత చదువు, క్రీడలపై దృష్టి సారించాలి. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయి. స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని, క్రీడల పోటీల నిర్వహణకు పోలీస్ శాఖ తరుపున యువతకు ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ పోటీలకి అన్ని రకాల ఏర్పాట్లు చేసిన సి. ఐ అనిల్ కుమార్, బన్సీలాల్ ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, రవికుమార్, సి. ఐ లు అనిల్ కుమార్, కరుణాకర్, బన్సీలాల్, ఎస్.ఐ లు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.



# సత్తా చాటిన సాయి ఎక్సెంట్ స్కూల్ విద్యార్థులు..!

**- ఏకలవ్య మోడల్ స్కూల్లో సీట్లు సాధించిన విద్యార్థులు.**
**- అభినందించిన ప్రభుత్వ వైద్యురాలు దీప్తి.**

జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ విద్యార్థులు ఏకలవ్య మోడల్ స్కూల్ లో నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ పరీక్ష లో సత్తా చాటారు. ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఎంపికైన సాయి ఎక్స్ లెంట్ విద్యార్థులను జూలూరుపాడు పిహెచ్ సీ వైద్యురాలు ప్రదీప్తి అభినందించారు సాయి ఎక్సలెంట్ పాఠశాలలో బేసిక్ తో కూడిన విద్యనందించుతున్నారని పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయినా కృష్ణ ప్రసాద్ ను కొనియాడరు . ఈ సందర్భంగా పిహెచ్ సీ వైద్యరాలు తేజశ్రీ గారు మాట్లాడుతూ ప్రభుత్వం సెంట్రల్ సిలబస్ లో కూడిన విద్యనందించే ఏకలవ్య మోడల్ స్కూల్ లో సాయి ఎక్సలెంట్ విద్యార్థులు స్నేహిత్ సన్నాఫ్ ప్రసాద్, గుళ్ళరేవు గ్రామం, వరుణ్ సన్నాఫ్ ఈరు మాచినపేట గ్రామం ఎంపిక కావటం సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి ప్రవేశ పరీక్షల్లో మా పాఠశాల జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరెబోయిన హుస్సేన్, సాయిన్ని కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు చింతాల పుల్లారావు, ప్రసాద్, అనూష, నవీన, జమున, సత్యవతి, శివకుమారి, విజయ, హనుమంతరావు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈరు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

**-ఆర్డీవో కిరణ్ కుమార్ హెచ్చరిక**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై పెత్తందారులు, భూఆక్రమణదారులు ప్రశ్నించడం , దాడి చేయడం, విధులకు ఆటంకం కలిగించడం,అసభ్యకరంగా మాట్లాడడం చేస్తే సహించేదే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు పెడతామని ఆర్డిఓ కిరణ్ కుమార్ హెచ్చరించారు. ఉద్యోగ సిబ్బంది తప్పు చేస్తే పై అధికారులకు తెలియజేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని అలాకాకుండా బయట వ్యక్తులు అ ప్రజాస్వామికంగా దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఉద్యోగులు ప్రజలతో కలిసి పని చేస్తే ఎలాంటి గొడవలు తలెత్తబోవని ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే అధికారులకు ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని చేసే ఉద్యోగానికి వృత్తిపరంగా న్యాయం చేసి ప్రజల అభిమానాన్ని చురగొనాలని గూడూరు ఆర్డీవో.కిరణ్ కుమార్ ఉద్యోగులకు హితువు పలికారు. అధికారులను పెత్తందారులు, భూఆక్రమణదారులు ప్రశ్నించడం , దాడి చేయడం, విధులకు ఆటంకం కల్పించడం, అసభ్యకరంగా మాట్లాడడం చేస్తే సహించేదే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు పెడతామని ఆర్డిఓ హెచ్చరించారు.

## దశాబ్ది ఉత్సవాల చెరువుల పండుగను బహిష్కరిస్తాం
## మత్స్య కార్మికుల హక్కులను సాధిస్తాం



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) మత్స్య కార్మికుల హక్కులను కాలరాస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ కంటితుడుపు చర్యలో భాగంగా చెరువుల పండగను నిర్వహిస్తోందని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వుస్తెమ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుదవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మిక వ్యవస్థ జీవన విధాన్నాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని, ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత పోరాటాలతో సత్తా చాటుతామని హెచ్చరించారు. 18 యేళ్ళు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు నిబంధనలు లేకుండా భేషరతుగా సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలకు వినతి పత్రాలు సమర్పించామని అయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాలో మత్స్య కార్మికుల శ్రేయస్సు కొరకు విశ్రాంతి భవనలు నిర్మించాలని, పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని కోరారు. మత్స్య కార్మిక కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేయాలని, ప్రతీ రంగంలో సముచిత స్థానం కల్పించాలని చేశారు. ఉచిత చేపపిల్లల పేరుతో నాణ్యత లేని సీడుతో కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని విమర్షించారు. దీనికి నిరసనగా ప్రభుత్వం తలపెట్టిన చెరువుల పండగను బహిష్కరిస్తున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

# విఆర్డీఓలకు అండగా నిలిచిన ఆర్డీఓ కిరణ్ కుమార్

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) బాలాయపల్లి మండలం రామాపురం గ్రామ రెవెన్యూ అధికారిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆర్డీఓ కిరణ్కుమార్కు చిల్లకూరు తహశీల్దార్, గూడూరు డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు గిద్దలూరు రమణయ్య, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారులు వినతిపత్రం అందజేశారు. బాలాయపల్లి మండలం రామాపురం గ్రామ నర్వే నంబర్ 177 స్థలం పశువుల మేత పోరంబోకుగా ఉండటంతో ఆ భూమిని కొంతమంది ఆక్రమించారని పలుమార్లు గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాలాయపల్లి తహశీల్దార్ ఆదేశాలతో గ్రామ రెవెన్యూ అధికారి మేకాలయ్య అక్రమణకు గురైన భూమిని పరిశీలించడానికి వెళ్లగా, ఆక్రమణదారులు దాడి చేయడం దారుణమని ఆర్డీఓకు వివరించారు. ఆర్డీఓ స్పందిస్తూ అధికారులను ఇబ్బంది పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా చట్టవరమైన చర్యలు తప్పవని, క్రిమినల్ కేసులు పెడతామని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. వెంటనే డీఎస్పీకి ఫోన్లో ఈ విషయమై వివరించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ తెలిపారు.



# మన జూలూరుపాడులో 5జి సేవలు..!!

**- లాంచనంగా ప్రారంభించిన ఎస్ఐ పోటు గణేష్..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) జూలూరుపాడు మండల కేంద్రంలో జియో 5జి నెట్వర్క్ ని బుధవారం లాంఛనంగా మండల ఎస్సై పోటు గణేష్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్సై గణేష్ మాట్లాడుతూ జియో 5జి సేవలను ప్రతి ఒక్కరు




వినియోగించుకోవాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న రంగం లో మనం కూడా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. అనంతరం, జియో సిబ్బంది ఎస్ఐ గణేష్ కి శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో కొత్తగూడెం జియో పాయింట్ లీడ్ మహమ్మద్ గౌస్ ఖాన్ , జియో జూలూరుపాడు డిస్ట్రిబ్యూటర్ కిషోర్ మరియు జియో పాయింట్ మేనేజర్ మాగంటి గోపి, సేల్స్ మేనేజర్ సురేంద్ర , సంతోష్, సందీప్, భాను కుమార్, రిటైలర్స్, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు పూర్వ విద్యార్థి నాయకుడు పోకల సాయికుమార్ అరెస్ట్

**మీడియాతో మాట్లాడిన కొద్దిసేపట్లోనే సాయికుమార్ అదుపులోకి తీసుకున్న పోలీసులు**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పోలీసులు జిల్లాలో కొనసాగిస్తున్న అక్రమ నిర్బంధం పై కూర రాజన్న ప్రెస్ మీట్ పెట్టిన కొద్దిసేపట్లోనే పి డి ఎస్ యు పూర్వ విద్యార్థి నాయకులు పోకల సాయికుమార్ ను వేములవాడ పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు జనశక్తి నేత కూర రాజన్న తెలిపారు. బుధవారం సిరిసిల్లలో జనశక్తి నేత కూర రాజన్న జిల్లాలో పోలీసులు కొనసాగిస్తున్న అక్రమ నిర్బంధం పై మీడియాతో మాట్లాడిన కొద్దిసేపట్లోనే కలెక్టరేట్ సమీపంలోని కింగ్స్ హోటల్లో భోజనం చేస్తుండగా వేములవాడ ఎస్సై రఫీక్ ఖాన్ తో పాటు సివిల్ డ్రెస్ లో వచ్చిన కొద్ది మంది పోలీసులు సాయికుమార్ ను అక్రమంగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించిన సమాధానం చెప్పకుండా సాయికుమార్ ను అరెస్టు చేయడంపై జనశక్తి నేత కూర రాజన్న ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్బంధం పై సమావేశం పెట్టిన కొద్దిసేపట్లోనే సాయికుమార్ ను అరెస్టు చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తప్పుడు ఆరోపణలతో పోలీసులు సాయికుమార్ ను అదుపులోకి తీసుకున్నారని తప్పుడు ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోని సాయికుమార్ తక్షణం విడుదల చేయాలని వాలని కూర రాజన్న డిమాండ్ చేశారు.

## మాజీ కౌన్సిలర్ లాలయ్య నాయక్ మృతి తీరని లోటు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్ మాజీ కౌన్ సిలర్ బాణోతు లాలయ్య నాయక్ మృతి తీరని లోటని హబ్సిగూడ డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి వి చారి అన్నారు. ఈ సందర్భంగా లాలయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి డాక్టర్ బి.వి చారి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,హైకోర్టు న్యాయవాది కొంగల శ్రీధర్,రవి నాయక్, గణేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చా ఉపాధ్యక్షుడు మామిడాల హరీష్ తన పదవికి రాజీనామా

అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట్ డివిజన్ భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు మామిడాల హరీష్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. త్వరలోనే తాను భారాస పార్టీ లో చేరుతున్నట్టు తెలిపారు.కేసీఆర్ పథకాలకు ఆకర్షితులై అంబర్ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు ప్రభుత్వ పరంగా రావలసిన పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేస్తున్న పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని మామిడాల హరీష్ తెలిపారు.



# చెరువులో పడి గిరిజనుడు మృతి

- ఆర్డీవో కిరణ్ కుమార్ చొరవతో చెరువులో నుంచి మృతదేహం వెలికితీత
- మృతుడు కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి గూడూరు మండలం నెల్లటూరు గ్రామ ఎస్టీ కాలనీ సమీపంలో ఉన్న చెరువులో ప్రమాదవశాత్తు తుపాకుల చిన్నయ్య అనే గిరిజనుడు మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి వెలుగు చూసింది. ఆర్డీవో కిరణ్ కుమార్ చొరవతో ఎన్డిఆర్ఎఫ్ బృందాలు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు గజ ఈతగాళ్లను రంగంలోకి దింపి మృతదేహం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మృతదేహం లభ్యం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్డీఓ కిరణ్ కుమార్ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎన్డీ ఆర్ఎఫ్ టీమ్ను పిలిపించి మృతదేహాన్ని వెలికి తీయించారు. వివరాలిలా ఉన్నాయి. గూడూరు మండలం నెల్లటూరు గ్రామానికి చెందిన తుపాకులు చిన్నయ్య అనే వ్యక్తి మద్యంమత్తులో మంగళవారం సాయంత్రం చెరువులోకి దిగగా, లోతు ఎక్కువగా ఉండటంతో మృతిచెందాడు. పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి మ మృతదేహం కోసం గాలించగా చీకటి అవడంతో కనిపించలేదు. ఆర్డీఓ కిరణ్ కుమార్ ఉన్నతాధికారులతో మాట్లాడి వెంకటగిరిలో ఉన్న ఎన్డీఆర్ఎఫ్ టీమ్ను పిలిపించి మృతదేహాన్ని బుధవారం వెలికి తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నయ్య మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ టీమ్ను పిలిపించి వెలికి తీయించినట్లు తెలిపారు. దహన సంస్కారాల కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. భవిష్యత్లో ప్రమాదాలు జరగకుండా చెరువు చుట్టూ కంచె ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు . కుటుంబ యజమాని మృతితో జీవన ఉపాధి కోల్పోయామని కన్నీళ్ల పర్వతమయ్యారు . ప్రభుత్వం పరంగా రావలసిన ఆర్థిక సాయాన్ని అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని మృతుడు కుటుంబానికి న్యాయం చేస్తామని మృతుడు కుటుంబానికి భరోసా ఇచ్చారు. కుటుంబానికి వారం రోజులు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, రెవెన్యూ,పోలీస్ సిబ్బందికి



ప్రత్యేక కృతజ్ఞతలు ఆర్డీవో తెలిపారు.

# సీఐలు డ్యూటీలో చేరక ముందు ఎంత ఆస్తి ఉంది

## ఇప్పుడు ఎంత ఆస్తి ఉందో సిబిఐ విచారణ జరిపించండి

**అప్రకటిత "పోలీస్ నిర్బంధానికి" రాష్ట్రప్రభుత్వ ఆమోదముద్ర ఉందా.?**

**జనశక్తి నిషేధిత పార్టీ కాదు: జనశక్తి నేత కూర రాజన్న**

**ఆదరించిన స్నేహితులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపణ**

**అక్రమ కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటాము**

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పోలీసులు కొనసాగిస్తున్న అప్రకటిత నిర్బంధానికి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం ఉందా అని జనశక్తి నేత కూర రాజన్న సూటిగా ప్రశ్నించారు. జనశక్తి నిషేధిత పార్టీ కాదని తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనశక్తి నేత కూర రాజన్న మాట్లాడారు. 12 ఆపరేషన్లు పైగా జరిగి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనపై పోలీసులు అసత్య ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. చట్టపరంగా కేసులను ఎదుర్కొంటున్న క్రమంలో స్థానికంగా వేములవాడ కావడంతో ఇల్లు పూర్తిగా శిథిలమైన దిశలో స్నేహితుల సహకారంతో ఆశ్రయం పొందుతున్ననాని అన్నారు. తనను కలిసేందుకు వచ్చిన పారిపై స్థానిక సీఐ అక్రమంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జనశక్తి నిషేధిత పార్టీ కాదని తనతో మాట్లాడినంత మాత్రాన నేర మెల అవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికే సిరిసిల్ల వేములవాడలో తనతో మాట్లాడిన కుంటాయ్యా తో పాటు పలువురుపై అక్రమంగా కేసులు పెట్టి జిల్లాలో అప్రకటిత నిర్బంధాన్ని అమలు చేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదముద్ర ఉందా అని అన్నారు. మాట్లాడే సభలు పెట్టుకునే ప్రాథమిక హక్కులను కూడా హరించడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ఒకవేళ పోలీసులకు అక్రమ నిర్బంధంపై రాష్ట్ర ప్రభుత్వ ఆమోద ముద్ర ఉంటే కేంద్రంలో నియంతృత్వ పాలన కొనసాగిస్తూ వరవరరావు సాయిబాబా లాంటి వాళ్లను నిర్బంధించిన మోదీ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తేడా ఏముందని అన్నారు. సిరిసిల్ల, వేములవాడలో సిఐలు గా పనిచేస్తున్న అధికారులు పోలీసులుగా విధుల్లో చేరినప్పుడు వారి ఆస్తి ఎంత ఉందో ఇప్పుడు ఎంత ఉందో సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖ ని అడ్డం పెట్టుకొని కొంతమంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కోట్లు సంపాదిస్తున్నారని వాళ్లపై చర్యలు తీసుకోకుండా ఎందుకు వెనికేసుకొస్తున్నారని ప్రశ్నించారు. అక్రమ కేసులకు భయపడబోమని చట్టపరంగానే తేల్చుకుంటామని చావుకు భయపడేది లేదని ప్రాణాలు పోతాయని తెలిసే ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నామని చివరిదాకా తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. సమావేశంలో న్యాయవాది రాజేశం, మార్వాడి సుదర్శన్, చెట్టి ఈశ్వర్, ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# ముంబైలో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



ముంబాయి (ప్రశ్న న్యూస్) నవీ ముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి బుధవారం శాస్త్రోక్తంగా భూమి



పూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే తో పాటు, ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

**జగిత్యాల** జగిత్యాల పట్టణంలోని జండా మైల్లా అంగన్వాడి కేంద్రంలో బుధవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహారం ఇవ్వకూడదని తెలిపారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సౌజన్య, తల్లులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడు అనారోగ్యంతో మృతి

- ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్



**నందికొట్కూరు :** నందికొట్కూరు మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో శేషాద్రి పనిచేసే కార్మికుడు అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆయన ఆదేశాల మేరకు కౌన్సిలర్ చెరుకు సురేష్ మృతుని కుటుంబానికి బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సి.యస్.ఐ పాలెంలో నివాసం ఉంటున్న శేషాద్రి మరణించడం ఎంతో బాధాకర విషయం అని ఇంజనీరింగ్ విభాగంలో ఏదైనా సమస్య వస్తే వెంటనే తన వంతుగా వెళ్లి పరిష్కారం చేసేవారు అని తెలిపారు .కుటుంబ సభ్యులను ఓదార్చి, అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.పట్టణంలోని పారిశుధ్య కార్మికులు చేరుకుని శేషాద్రి మృతదేహాన్ని చూసి విలపించారు. తమతో కలసి రోజు పనులు చేసే విగత జీవిగా పడి ఉండడాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

# ఈ ఏడాది మరో 400 సీఎన్జీ స్టేషన్లు ప్రారంభించనున్న మేఘా గ్యాస్

- రెండు లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం..
- మేడ్చల్ జిల్లా కీసరలో 100వ సీఎన్జీ స్టేషన్ ప్రారంభించిన సీఈఓ వెంకటేశ్

**హైదరాబాద్ :** ఎంఈఐఎల్ అనుబంధ సంస్థ మేఘా గ్యాస్ ఈ ఆర్థిక సంవత్సరంలో 400 సీఎన్?జీ స్టేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు, 2 లక్షల పీఎన్?జీ కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 100 సి.ఎన్.జి స్టేషన్లని ఏర్పాటు చేసి తన ఘనతను చాటుకుంది. తాజాగా తెలంగాణలోని మేడ్చల్ జిల్లా కీసర వద్ద 100వ సి.ఎన్.జి స్టేషన్ ప్రారంభించింది. మేఘా గ్యాస్ సీఈఓ పలిమిపాటి వెంకటేశ్ ఈ స్టేషన్ను ప్రారంభించారు. మేఘా గ్యాస్ తన తొలి సి.ఎన్.జి స్టేషన్?ను ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా, ఆగిరిపల్లిలో ప్రారంభించి.. తన ప్రస్థానం మొదలు పెట్టింది. 100వ స్టేషన్ను బుధవార కీసరలో ప్రారంభించింది. ఇప్పటి వరకు తెలంగాణలో 46, ఆంధ్ర ప్రదేశ్లో 28, కర్ణాటకలో 12, ఉత్తర ప్రదేశ్?లో 4, మధ్య ప్రదేశ్?లో 4, తమిళనాడులో 3, పంజాబ్లో 3 సి.ఎన్.జి స్టేషన్లను మేఘా గ్యాస్ ఏర్పాటు చేసింది. రాజస్థాన్లో కూడా తన సేవలను అందించనుంది. హైదరబాద్ కేంద్రంగా నడిచే మేఘా సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తూ.. సహజ వాయువును సరఫరా చేస్తోంది. 2015లో ప్రారంభమైన మేఘా గ్యాస్ తన సేవలను ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా, కర్ణాటకలోని బెల్గాం మరియు తుమకూరులో ప్రారంభించింది. తెలంగాణలోని నల్గొండ, రంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలకు విస్తరించింది. వినియోగదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 64 జిల్లాల్లో ఎలాంటి అవాంతరం లేకుండా సేవలు కొనసాగిస్తోంది. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారుల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), వాహనాలకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్?జీ) సరఫరా చేస్తోంది.ఈ సందర్భంగా మేఘా గ్యాస్ సీఈఓ వెంకటేశ్ మాట్లాడుతూ.. 100వ సి.ఎన్.జి స్టేషన్ ప్రారభించి మా కంపెనీ ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయి చేరుకోవడం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 400 సీఎన్జీ స్టేషన్లను, 2 లక్షల పీఎన్జీ కనెక్షన్లను ఇస్తామన్నారు.

# కేంద్ర రైల్వే శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

- డివైఎఫ్ఐ
- మోడీ ప్రభుత్వం లో రైల్వే ప్రయాణికులకు భద్రత లేదు



**బద్వేలు** కేంద్రంలో రైల్వే శాఖలో ఖాళీగా వున్న 3.15 లక్షల పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు.స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనం నందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ......... దేశంలో నే అతి పెద్ద రవాణా సంస్థ అయిన రైల్వే శాఖా లో కేంద్ర ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అన్నారు.రైల్వే శాఖ లో దాదాపు 3.15 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఎందుకు ఏటా భర్తీ చేయడం లేదు అన్నారు.ఏటా ఖాళీ లు రైల్వే లో భర్తీ చేయకపోవడంతో పని వత్తిడి తో ఉద్యోగులు తీవ్ర వత్తిడులుకు గురి అవుతున్నారు అన్నారు.ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడంతో రైల్వే ప్రమాదాలు కు కూడా ఒక కారణం అవుతుంది అన్నారు.రైల్వే ప్రమాదాల నివారణకు బిజెపి ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో ఘోర విఫలం చెందాయి అన్నారు.మోడీ వందే భారత్ రైళ్లు ప్రారంభోత్సవంలో చేసే ప్రచార ఆర్భాటాలు తప్ప చేసింది శూన్యం అన్నారు. ప్రచారమోడీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలు యువతకు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు.ప్రైవేటీకరణ పేరుతో అన్నింటినీ అమ్మే వాటి పై ఉన్న శ్రద్ధ కాపాడటంలో బిజెపి కి లేదు అన్నారు.ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నం అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వంలో రైల్వే ప్రయాణికులకు భద్రత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రైల్వే ప్రైవేటీకరణ పై మోజు వల్ల కేంద్ర ప్రభుత్వం రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేదన్నారు ప్రస్తుతం ఉన్న ఉద్యోగులపై పని భారం పెరగడం సిగ్నలింగ్ వ్యవస్థ పైన రైల్వే ట్రాక్ల నిర్వహణ పైన రైల్వే పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వారు తెలియజేశారు తక్షణమే రైల్వే ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వే శాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు బాలాసోర్ లాగిన్ వ్యవస్థ సరిగా లేదు మార్చండి అని లైన్మెన్ చెప్పినప్పటికీ రైల్వే శాఖ పట్టించుకోలేదని ఆరోపించారు లోకో పైలట్లు 12 గంటలకు మించి పనిచేయరాదని రైల్వే నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా 70 మంది లోకో పైలట్లను 12 గంటలకు మించి పనిచేస్తున్నారని తెలిపారు రైల్వే ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు 50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులకు రైల్వేలో ఉద్యోగ అవకాశం కల్పించాలని రైల్వే ప్రమాదాలకు కారణమయ్యే రైల్వే ప్రైవేటీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒడిశా రైల్ ప్రమాదానికి నైతిక భాధ్యత ముమ్మాటికీ బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. సమావేశంలో బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ నాయకులు గంగనపల్లి నాగార్జున గుర్రంపాటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులు రాయించుకున్నారని కాకినాడ ఎం.పి.వంగా గీతపై ఆమె వదిన ఫిర్యాదు

**కాకినాడ** కాకినాడ లోక్ సభ సభ్యురాలు, వైసీపీ నేత వంగా గీతపై ఆమె వదిన ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ఆమె వదిన కళావతి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2006లో తన భర్త కృష్ణకుమార్ తో తమ ఆస్తులను వారు బలవంతంగా రాయించుకున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ పిల్లలు కోర్టులో పోరాడుతుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని కలెక్టర్ కు తెలిపారు. కృష్ణ కుమార్ వంగా గీత సోదరుడు. అతను 2010లో మృతి చెందాడు. ఇప్పుడు వంగా గీతతో పాటు ఆమె సోదరి కుసుమకుమారి దంపతులపై కూడా కళావతి ఫిర్యాదు చేశారు.

# ఉద్యోగులకు జీపీఎస్ పెన్షన్..

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- 12వ పీఆర్సీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోద ముద్ర
- ఈ నెల 28న అమ్మఒడి నిధుల విడుదలతో పాటు.. జగనన్న ఆణిముత్యాలు పథకానికి ఆమోదం
- ప్రభుత్వ ఉద్యోగులపై సీఎం జగన్ ప్రభుత్వం వరాల జల్లుజీపీఎస్ పెన్షన్ విధానం దేశానికే ఆదర్శం
- మంత్రి చెల్లుబోయిన

ప్రభుత్వ ఉద్యోగులపై సీఎం జగన్ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. సీఎం జగన్ అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం నాడు జరిగిన క్యాబినెట్ భేటీలో ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ పెన్షన్ అమలు చేసేందుకు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసేందుకు ఏపీ క్యాబినెట్ పచ్చ జెండా ఊపి ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. దీంతో పాటు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 5 కీలక సిఫారసులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.తాడేపల్లి జూన్ 07 (ఉత్తేజిత ప్రతినిధి)ఏపీ సీఎం జగన్ అధ్యక్షతన నేడు కేబినెట్ భేటీ జరిగింది. ఉదయం 11 గంటలకు వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుని మొత్తం 63 అంశాలకు ఆమోద ముద్రవేశారు. ఆ వివరాలని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ వివరించారు."ప్రభుత్వ ఉద్యోగ పెన్షన్ విధానంపై బిల్లు రూపకల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా.. ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు 2023 పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలుకు నిర్ణయం తీసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో ఒకటైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఉద్యోగుల కోసం సీపీఎస్ ను రద్దు చేసి దాని స్థానంలో ఏపీ జీపీఎస్(గ్యారెంటెడ్ పెన్షన్ స్కీం) బిల్లును అమలులోకి తీసుకురానున్నారు. మరి ముఖ్యంగా 10 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 12వ పీఆర్సీ ఏర్పాటు మరియు కొత్త జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 12 శాతం నుంచి 16 శాతానికి పెంపున అంగీకారం తెలిపిన కేబినెట్.. జగనన్న అమ్మ ఒడి పథకాన్ని జూన్ 28వ తేదీన అమలుకు నిర్ణయం తీసుకుంది" అని మంత్రి చెల్లుబోయిన తెలిపారుఇవే కాకుండా.. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో ఎంఓయూలు చేసుకున్న పలు సంస్థలకు భూ కేటాయింపునకు కేబినెట్ ఆమోదం ముద్ర వేశారని మంత్రి పేర్కొన్నారు. 18.58 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు స్మార్ట్ మీటర్ల బిగింపునకు రూ. 6,888 కోట్ల వ్యయం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ. 445 కోట్ల రుణాల కోసం ఏపీఎఫ్ఎస్ఎల్ కు కెబినెట్ అనుమతినిచ్చిందని చెప్పారు. రాష్ట్రంలోని కొత్త మెడికల్ కళాశాలలకు 706 పోస్టుల భర్తీకి, ఖాళీగా ఉన్న గ్రూప్ 1, 2 పోస్టుల భర్తీకి కూడా పచ్చజెండా ఊపారన్నారు. చిత్తూరు డైరీ ప్లాంటుకు చెందిన 28 ఎకరాల భూమినీ 99 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఇచ్చేందుకు కేబినెట్ అంగీకారించిందని, ఏపీ పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా రూ. 5 వేల కోట్ల రుణ సేకరణకు కూడా అనుమతినిచ్చిందని వెల్లడించారు. జూన్ 12 నుంచి 17 వరకూ జగనన్న విద్యా కానుక వారోత్సవాలు నిర్వాహించేదుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రదానం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు."ఆంధ్ర యువతకు తీపి కబురు. 6,840 కొత్త పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదించింది. అందులో పోలీస్ బెటాలియన్ 3,920.. కొత్త మెడికల్ కాలేజీల్లో 2,118 సహా మరి కొన్ని శాఖల్లో పోస్టులు ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి మండలానికి రెండు జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. మన పిల్లలు దేశవిదేశాల్లో రాణించేందుకు 3వ తరగతి నుంచి 9వ తరగతి కమ్యునికేషన్స్ పెంపునకు టొఇఈఒ ద్వారా శిక్షణనిస్తాం" అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు.ఇక, ఒడిశా మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్లు వెల్లడించారు. బాధితుల కోసం 50 అంబులెన్సు పంపించినట్లు మంత్రి చెల్లుబోయిన తెలిపారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియాకు ఆమోదం తెలిపిందన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేశారు.

## మృగశిర కార్తె రోజు

# చేపలు ఎందుకు తింటారో తెలుసా..?

**- అసలు కారణం ఏమిటి**

**- నేడు మృగశిర కార్తె ప్రారంభం**

జూన్ 8 నుంచి మృగశిర కార్తె ప్రారంభం కానుంది. ఈ కార్తె రోజు ప్రతి ఇంట్లో చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. దీని వెనుక ఆరోగ్య రహస్యం దాగివుంది. రోళ్లు పగిలే ఎండలను మోసుకొచ్చిన రోహిణికార్తె ముగిసి.. చల్లబరిచే మృగశిర మొదలవుతుంది. మృగశిర కార్తె అంటే.. ఆశ్విని మొదలుకుని రేవతి వరకూ మనకున్న 27నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది. భారతీయ జ్యోతిష సాంప్రదాయం ప్రకారం.. ఒక్కో కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి. ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించి నాటి నుంచి నైరుతి రుతుపనాలు వస్తాయి. వాతావరణం ఒక్కసారి చల్లబడటం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకునే నేపథ్యంలో అనేక రకాల చెడు సూక్ష్మక్రిములు వంటివి పునురుత్పత్తి అవుతాయి. మానవునిలో రోగ నిరోధకశక్తి తగ్గి జ్వరం, దగ్గు, శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా, మధుమోహ వ్యాధి ఉన్న వారు, గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఈ నేపథ్యంలో మనిషి శరీరంలో మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. గుండెజబ్బులు, ఆస్తమా తదితర ఆనారోగ్యసమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటన్నింటికి అడ్డుకట్ట వేయాలంటే చేపలు తినాల్సిందే. అసలు మృగశిర కార్తెకు ఉన్న సంబంధం ఏమిటి..?వ్యాధుల నియంత్రణకు చేపలు మృగశిర కార్తె రోజు చేపలు ఎందుకు తింటారో తెలుసా..? రోకండ్లను సైతం పగులగొట్టే ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజుల పాటు ఈ కార్తె ఉంటుంది. మృగశిర కార్తె చేపలు తినడాన్ని మన పూర్వీకుల నుంచి ఆనాదిగా వస్తోంది. ఎండకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ క్రమంలో వేడి ఉండేందుకు చేపలను తింటారు. దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. ఇదేకాక ఈ సీజన్‌లోచాలా మందికి జీర్ణశక్తితోపాటు రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. జ్వరం, దగ్గు బారిన పడతారు. ఇలాంటి నుంచి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే.పూర్వీకులు శాఖాపరమైన ఇంగువను బెల్లంలో కలుపుకొని ఉండలు.. ఉండలుగా చేసుకుని తినేవారు. మాంసాహారులైతే చేపలను ఇంగువలో, చింత చిరుగులో పెట్టుకుని తినేవారు. ఈ రోజు ఏ ఇంటా చూసినా చేపల పులుసే. చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి. పులుసో, ఫ్రై చేసుకుని ఖచ్చితంగా తింటుంటారు. చేపలలో పోషకాలు: చేపలలో ఎన్నో పోషకాలున్నాయంటున్నారు వైద్య నిపుణులు. చేపలలో అనేకమైన మాంసకృతులతో పాటు శరీరానికి మేలు చేసే గుణాలు ఎన్నో ఉన్నాయి. కాల్షియం, పాస్ఫరస్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, జింక్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి. చేపలు కొవ్వులు చాలా సులభంగాజీర్ణమై శక్తిని అందిస్తాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ ఎవరైనా తినవచ్చు. చేపల్లో ఉన్న కొవ్వు మన శరీరంలో రక్త పీడనంపై మంచి ప్రభావం చూపుతాయి. ఓమేగా 3 కొవ్వు ఆమ్లాలలో డీహెచ్ఏ, ఈపీఏ వంటివి కంటి చూపునకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే జ్ఞాపకశక్తిని కూడా పెంచుతాయి. చేపల్లో బీ12 విటమిన్, రైబోఫ్లవిన్, నియాసిన్, బయెటిక్, థయామిన్ తదితర విటమిన్లు లభిస్తాయి. సముద్ర చేపల కాలేయంలో విటమిన్ఏ,డీ, ఈ వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. చేపలు గుండెకు సంబంధిత వ్యాధులకు, ఆస్తమా, షూగర్ వ్యాధి గ్రస్తులకు మంచి ఆహారంగా పని చేస్తుంది. ముఖ్యంగా గర్భిణులు, పిల్లల తల్లులకు ఎంతో మేలు. పిల్లల్లో జ్ఞాపకశక్తి, నాడీ వ్యవస్థ అభివృద్ధి చేస్తాయి చేపలు. మన రాష్ట్ర చేపల్లో కొర్రమీనులో లభించే ఆరాఖిడోనిక్ ఆమ్లం ఉంటుంది. ఇది గాయాలైనప్పుడు రక్తం తొందరగా గడ్డకట్టించే స్వభావం ఉంటుంది. దేశీయ మార్పు చేపల్లో ఐరన్, కాపర్ వంటి ఖనిజ పోషకాలు ఎన్నో లభిస్తాయి. మృగశిర కార్తె రోజు చేపలను ఏ రూపంలో తిన్నా మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. మృగశిర కార్తెలో చేపలు తినడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ఇది శాస్త్రీయంగా నిరూపించబడింది. చేపలు తినడం వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు, ఆస్తమా, మధుమోహ వ్యాధి ఉన్న వారు, గర్భిణులు ఈ సమయంలో చేపలు తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. శాఖాహరులు మాత్రం ఇంగువను బెల్లంలో కలిపి గుండ్రని గోళిలాగ చేసి దేవుని దగ్గర పెట్టి దండం పెట్టుకుని కుటుంబ సభ్యులందరు అన్ని వయస్సులవారు తప్పక తింటారు.ఈ అయుర్వేద ప్రక్రియ వలన శరీరం బలంగా ఉంచుతూ, రోగనిరోధక శక్తిని ప్రసాదిస్తుంది.

## ఉత్తమ మీసేవ కు ప్రశంశ పత్రం అందజేత

**కమాన్ పూర్** మీ సేవలో ఉత్తమ సేవలు అందించినందుకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పొన్నం నవీన్ పటేల్ కు ప్రశంసా పత్రాన్ని తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందజేశారు.తెలంగాణ రాష్ట్ర అవ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఐటి ప్రగతి ఉత్సవ కార్యక్రమాన్ని గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా మిసేవలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మండల కేంద్రానికి చెందిన పొన్నం నవీన్ కు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఎమ్మెల్యే కొరకండి చందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లక్ష్మి నారాయణ,కుమార్ దీపక్,ఈడీఎం కవిత,డిఎం విద్యాసాగర్ లు ఉన్నారు.ఈ అవార్డ్ రావడానికి కృషి చేసిన ఎమ్మార్వో దత్తు ప్రసాద్ రావు కు రెవెన్యూ సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ అవార్డ్ రావడం పట్ల గరిగంటి సంతోష్ కార్తీక్ సందీప్ లుహర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేదలకు నిత్య అవసర సరుకులు పంపిణీ

**కమాన్ పూర్** సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కలవచర్ల గ్రామానికి చెందిన కొమురమ్మ లక్ష్మి బేగంపేట గ్రామానికి చెందిన లతకు రెండు కుటుంబాలకు కలిపి ఐదు వేల రూపాయల నిత్య అవసరాల సరుకులు బియ్యము పప్పు నూనె చక్కెర ఉప్పు ఇవ్వడం జరిగింది .ఆర్థిక సాయం చేసిన వారు పెంచాలా సరస్వతి మురారి రావు అడ్వకేట్ కరీంనగర్ కి లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి తెలుపగా వారు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి ఆర్గనైజర్ దొడ్ల శ్రీనివాస్ ఏఐటిసి నాయకులు వైవి రావు ఎంఆర్సిరెడ్డి బూరుగు రాజు తీగల శ్రీధర్ శ్రీకాంత్ రాకేష్ పాల్గొన్నారు లైన్స్ క్లబ్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో

# అత్యుత్తమ సంస్థగా ఐఐటీ మద్రాస్

**న్యూఢిల్లీ :** దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో ఐఐటీ మద్రాస్ అత్యుత్తమ సంస్థగా నిలిచింది. వరుసగా ఐదోసారి మొదటిసారి స్థానంలో నిలిచింది. కేంద్ర విద్యాశాఖ నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రైమ్ వర్క్ 2023 ఉన్నత విద్యాసంస్థలకు ర్యాంకింగ్‌లు ప్రకటించింది. బోధన, నేర్చుకోవడం, వనరులు, పరిశోధన, వృత్తిపరమైన శిక్షణ, గ్రాడ్యుయేషన్ ఔట్ కమ్, ఔట్ ట్రేట్.. అందరికీ భాగస్వామ్యం ధృక్పదం వంటి ప్రామాణికాలను పరిగణలోకి తీసుకుని రూపొందించిన ర్యాంకులను విడుదల చేసింది. ఐఐటీ మద్రాస్‌కు మొదటి ర్యాంక్ లభించగా, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు రెండో ర్యాంక్ దక్కింది. మూడో స్థానంలో ఐఐటీ ఢిల్లీ, నాల్గో స్థానంలో ఐఐటీ బాంబే, ఐదో స్థానంలో ఐఐటీ కాన్పూర్ నిలిచాయి. ఢిల్లీ ఎయిమ్స్‌కు ఆరో ర్యాంక్, ఐఐటీ కరగ్‌పూర్‌కు 7వ ర్యాంక్, ఐఐటీ రూర్ సిటీకి 8వ ర్యాంక్, ఐఐటీ గువాహటికి 9వ ర్యాంక్, జేఎన్యూకి 10వ ర్యాంక్ వచ్చింది. టాప్ 10 ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాల్లోని విద్యా సంస్థలు చోటు దక్కించుకోలేకపోయాయి.

## తిరుమల బాలాజి మహారాష్ట్ర వాసులను

# ఆశీర్వదించడానికి వచ్చారు

- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే
- తిరుమల ఆలయ తరహాలోనే నవీ ముంబైలో శ్రీ బాలాజి ఆలయం
- టీటీడీ ఛైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి
- దివ్య కార్యంలో భాగం కావడం నా అదృష్టం
- రేమండ్స్ గ్రూప్ సీఎండీ గౌతమ్ హరి సింఘానియా
- ముంబైలో శ్రీ బాలాజి ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ



**తిరుపతి** మహారాష్ట్ర ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల బాలాజి నవీ ముంబై లో కొలువుదీర బోతున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సంతోషం వ్యక్తం చేశారు. నవీ ముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వర (బాలాజి ) ఆలయ నిర్మాణానికి బుధవారం శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేతో పాటు, డెప్యూటీ సిఎం దేవేందర్ ఫడ్నవీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి షిండే ఆలయ విశేషాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. అనంతరం సిఎం "వెంకటరమణ గోవిందా" అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నవీ ముంబైలో తిరుపతి బాలాజి మందిర నిర్మాణానికి శంఖు స్థాపన జరిగిన ఈ రోజు మహారాష్ట్రకు మరపురాని రోజు అన్నారు. తిరుమలలో బాలాజిని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదన్నారు. రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీ బాలాజి (వేంకటేశ్వరుని) దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించబోతోందని చెప్పారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్ల పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతోందన్నారు. ఈ పనులన్నీ శ్రీ బాలాజి ఆశీర్వాదంతో జరుగుతున్నాయన్నారు. నవీ ముంబైలోని శ్రీ బాలాజి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సిఎం చెప్పారు. టీటీడీ బోర్డు ఛైర్మన్, సభ్యులు, అధికారులు, దాతలు, మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, మహారాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అయిన బాలాజి ఆలయాన్ని తిరుమల ఆలయం తరహాలో నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి సూచించారన్నారు. ఇందుకు అవసరమైన ఆలయ నిర్మాణ ప్రణాళిక సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు . ఆలయ నిర్మాణం ఖర్చు మొత్తం భరించడానికి రేమండ్ గ్రూప్ సిఎండి గౌతమ్ హరి సింఘానియా ముందుకు వచ్చారని వివరించారు. రెండేళ్ళలో ఆలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామని చెప్పారు. గౌతమ్ సింఘానియా మాట్లాడుతూ, ఇది తనకు చాలా సంతోషకరమైన రోజని చెప్పారు. తాను ఐదు దశాబ్దాలుగా తిరుమల బాలాజిని దర్శిస్తున్నానని చెప్పారు. ముంబైలో శ్రీ బాలాజి ఆలయాన్ని నిర్మించే అదృష్టం స్వామి తనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆలయం మహారాష్ట్ర ప్రజలకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందం పంచుతుందని ఆయన చెప్పారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. టీటీడీ ఈవో ఎవి ధర్మా రెడ్డి, బోర్డు సభ్యులు మిలింద్ నర్వేకర్ , అమోల్ కాలే, రాజేష్ శర్మ, సౌరభ్ బోరా, సిడ్కో విసి డాక్టర్ సంజయ్ ముఖర్జీ, టీటీడీ ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి తో పాటు మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పలువురు టీటీడీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో దళితులు రెండవ తరగతి

# పౌరుల్లా బ్రతుకుతున్నారు

**అమరావతి :** వైసీపీ పాలన లో దళితులు రెండవ తరగతి పౌరుల్లా బ్రతుకుతున్నారని, మనుషుల ప్రాణాలు తీసే రాక్షసులంతా వైసీపీలోనే ఉన్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జవహర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికలకు వెళ్తే రాష్ట్ర ప్రజలు వైసీపీ మాడు పగులకొడారన్న భయంతోనే సీఎం జగన్ ఎన్నికలకు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీపై ప్రతీకారం తీర్చుకునేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారన్నారు.జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో ఏదో మూలన దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అఘాయిత్యాలు నిత్యకృతమయ్యాయని జవహర్ అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రావివారిపాలెంలో అంగన్వాడీ టీచర్ హనుమాయమ్మ ను వైసీపీ నేత పట్టపగలే ట్రాక్టర్‌తో తొక్కి చంపటం రాష్ట్రంలోని దళితుల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. రాక్షస జాతికి తండ్రిలా జగన్ వ్యవహరిస్తూ.. నిందితుల్ని కాపాడుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి అండ చూసుకునే వైసీపీ నేతలు కార్యకర్తలు ప్రజల ప్రాణాలు తీస్తున్నారని, ఘటన జరిగి ఇన్ని రోజులైనా నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదని జవహర్ ప్రశ్నించారు. హనుమాయమ్మను హత్య చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని జవహర్ డిమాండ్ చేశారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం...

**- రాయలసీమ శకుంతల ఆధ్వర్యంలో...ఘనంగా ఆహార భద్రత దినోత్సవం...**



**కర్నూలు** అన్నం సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం అని అహారాన్ని వృధా చేస్తే దైవాన్ని అవమానించినట్లేనని రాయలసీమ మహిళ సంఘ్ వ్యయవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల అన్నారు.ప్రపంచ ఆరోగ్య భద్రత దినోత్సవం సందర్భంగా రాయలసీమ మహిళ సంఘ్ అద్వర్యంలో బుధువారం ఈ కార్యక్రమాన్ని శకుంతల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అశోక్ నగర్ లో శకుంతల నడుపుతున్న పట్టణ నిరా శ్రయుల వసతి గృహం లో ని వృద్ధులకు స్వయంగా శకుంతల ఆహారాన్ని వండి,వడ్డించి ఆహార ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ భూమిపై ఉన్న సమస్త జీవరాశికి మానవాళి మనుగడకు ఆహారం ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. రైతులు ఎన్నో నెలల పాటు కష్టపడి పంట సాగుచేసి ఆహారాన్ని పండిస్తారని అటువంటి ఆహారాన్ని నిర్లక్ష్యంగా చాలా మంది వదిలేస్తున్నారని తినగలిగినంత ఆహారాన్ని మాత్రమే వడ్డించుకొని మిగిలినది వృధా చేయరాదని శకుంతల తెలిపారు. ఈకార్యక్రమంలో కేర్ టెకర్ లతశ్రీ, నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటి నీటి కొళాయిల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



**నంద్యాల :** జలజీవన్ మిషన్ పథకం కింద 25 లక్షలతో మంజూరై పూర్తయిన ఇంటింటి నీటి కొళాయిల పనులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పరిశీలించారు . మంగళవారం పాణ్యం మండలంలోని కాటసాని రాంభూపాల్ రెడ్డి తాండా లోని జల్ జీవన్ మిషన్ క్రింద ఏర్పాటుచేసిన త్రాగునీటి పైపులైన్లను, మంచి నీటి కుళాయిలను, ఓహెచ్ఎస్ఆర్ టాంక్ ను కలెక్టర్ పరిశీలించారు.×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తండాలోని ప్రజలతో ముఖాముఖి నిర్వహించి తాండాలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, రోడ్డు చదును తదితర సమస్యలను కలెక్టర్ కు తాండా ప్రజలు విన్నవించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇంటి ఆవరణలో ఉందని వేరే ఇతర ప్రదేశానికి మార్పించాలని కలెక్టర్ ను కోరారు. రోడ్డుకు ఇరుపక్కల గ్రావెల్ మట్టితో రోడ్డుకు సమాంతరంగా చదును చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మురికి కాలువలను శుభ్రపరిచి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడంతో పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మార్పుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం 40 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించి శుభ్రపరచిన తేదీని రాయాలని సూచించారు. మంచినీటి కొళాయిలు, ఏర్పాటు చేసిన పైపులైన్ల నాణ్యతను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## టిడిపికి వస్తున్న ప్రజాదారణ చూడలేక

# ప్రతిపక్ష నేతలపై దాడులు చేస్తున్నారు

**బద్వేలు** టీడీపీ ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి అరెస్టు జగన్ రెడ్డి ప్రభుత్వం సైకో ఇజానికి నిదర్శనం, వైసిపి అవినీతి మరకలను ప్రతిపక్ష నేతలు అంటగట్టే కుట్ర జరుగుతున్నది. అంటూ బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి సీనియర్ నాయకుడు బైసాని రవి శంకర్ రెడ్డి మంగళవారం విరుచుకుపడ్డారుప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటి ముట్టడి అధికార పార్టీ పిలుపునివ్వడం దుర్మార్గం ,దాడికి పాల్పడిన వైసిపి నేతలను వదిలిపెట్టి టీడీపీ ఎమ్మెల్యే స్వామి ని అరెస్టు చేయడం చూస్తుంటే వైసీపీ నాయకులకి దళితుల మీద ఎంత గౌరవం ఉందో ఇట్లే అర్థమవుతుందని అదేవిదంగా ప్రకాశం జిల్లా టంగుటూరు పంచాయతీ రాయవారి పాలెం గ్రామ అంగన్వాడి కార్యకర్తగా పనిచేస్తున్న హనుమాయమ్మ ఆమె భర్త సుధాకర్ టీడీపీ సానుభూతి పరులు అనే ఉద్దేశంతో అతని భార్య అయినటువంటి హనుమాయమ్మను ట్రాక్టర్ తో తొక్కించి చంపేశారుదళితుల మీద దాడులు ఆపకుంటే వచ్చే ఎన్నికల్లో మీకు దళితలే బుద్ధి చెబుతారని తీవ్రంగా ఖండించారు.జగన్ ప్రభుత్వం విద్యుత్ బిల్లులత్తో ప్రజలు నడ్డి విరుస్తోంది ఒకేసారి మూడు రకాల ట్రూప్ సర్దుబాటు చార్జీల ద్వారానే రాష్ట్రంలో ప్రజలందరిపై రాష్ట్ర ప్రభుత్వం మోపింది..రాష్ట్రంలో అసలే ఉపాధి లేక ధరల పెరుగుదలతో అవస్థలు పడుతున్న సామాన్యులపై మరింత భారం మోపుతూ వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గం.మీ అసమర్థత, చేతకానితనం తో విద్యుత్ కొరత సృష్టించి పేదలపై భారం మోపుతారా అంటూ వైసీపీ ప్రభుత్వాన్ని వారు ఈ సందర్భంగా సూటిగా ప్రశ్నించారు రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాక్షస పాలన సాగుతుందని వారు ఆరోపించారు ఈ పాలనకు చరమగీతం పడవలసిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు

## సదరం క్యాంపులో "సౌకర్యాలు సున్న"

# వికలాంగుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు

- సమస్యలు పట్టని అధికారులు
- కుర్చీలు లేవు, వీల్ చైర్ లు అసలే లేవు ఎలా పరిస్థితి
- అధికారులకు దివ్యాంగులు అంటే ఇంత చులకన
- కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయని దుస్థితి
- ఆలస్యంగా వస్తున్న డాక్టర్లు అవస్థలు పడుతున్న వికలాంగులు



**నిజామాబాద్(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వడానికి కొరకు సదరం క్యాంప్ ను ఏర్పాటు చేసి వచ్చిన వారికి వికలాంగత్వం ఎంతవరకు ఉంది అని పర్సంటేజ్ ఇవ్వడానికి కొరకు సదరం క్యాంపును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో కూడా సదరం క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపులో దివ్యాంగులు కూర్చోవడానికి కుర్చీలు లేవు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు లెవు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి అది కూడా చేయలేదు సదరం క్యాంపులో దివ్యాంగులకు కనీసం తాగటానికి నీరు ఏర్పాటు చేయలేదు, పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను వారి బంధువులు చేతులపై తీసుకురావడం జరుగుతుంది సదరం క్యాంపు లో పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారు డాక్టర్ల కొరకు ఎదురు చూస్తూ కూర్చున్నారు డాక్టర్లు సకాలంలో రాక అక్కడే ఉండాల్సి వస్తుందని వారి బంధువులు అంటున్నారు ఉదయం 8 గంటలకు వచ్చి అధికారుల కొరకు నిరీక్షణ చేస్తున్నారు ప్రభుత్వం కళ్ళు తెరిచి సదరం క్యాంప్ నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలి అని అక్కడివారు అంటున్నారు ఈ విషయమై సూపర్డెంట్ ప్రతి మహారాజ్ ని ఫోన్లో సంప్రదిస్తే వీల్ చైర్లు చాలా ఉన్నాయి మమ్మల్ని అడిగి అవసరం ఉన్నని వీల్ చైర్లు తీసుకువెళ్లి తిరిగి అప్పజెప్పాలి కానీ అలా జరగలేదు. అన్నీ ఉండాయ్ అంటారు కానీ వికలాంగులకు ఎవరు ఏర్పాటు చేయరు ఎవరు ఏర్పాటు చేయాలి క్యాంపు నిర్వహణ అధికారికి బాధ్యత లేదా.? వికలాంగులపై ఇంత విచ్చక్ష చూపడం ఎంత వరకు సమంజసం ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఇకపై అలాంటి సంఘటన జరగకుండా చర్య తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు స్పందించి వికలాంగులపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులు సూపరిండెంట్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## పథకాల చూపించి ఎన్నికలకు

గృహలక్ష్మి, బీసీలకు రూ.లక్ష ఆర్థిక చేయూత అమలును ప్రారంభిచేస్తున్నారు. బీసీలకు రూ. లక్ష కావాలంటే దరఖాస్తు చేసుకోండి అనే లింక్ కూడా ఇప్పటికే అందుబాటులోకి తెచ్చేశారు.

### పెండింగ్ లో ఉన్న నిధులన్నీ మంజూరు

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, స్కాలర్‌షిప్‌లు, కేసీఆర్ కిట్, పల్లెలకు, మున్సిపాలిటీలకు, మన ఊరు మన బడి వంటి వాటికి కూడా ఇప్పుడు వరుసగా నిధులు మంజూరు కానున్నాయి. సెప్టెంబర్ దాకా ప్రతి స్కీమ్‌కు రూ. వేల కోట్లు విడదలవుతూ ఉంటాయి. వానాకాలం సీజన్ రైతుబంధుకు రూ.7,500 కోట్లు రైతు ఖాతాల్లో జమ చేయనున్నారు. దళితబంధు కోసం 5వేల కోట్ల మేర ఖర్చు చేస్తామని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పాటు గృహలక్ష్మి స్కీమ్ కింద రూ.3 వేల కోట్ల నుంచి రూ.4వేల కోట్ల దాకా ఇవ్వనున్నారు. బీసీలకు ఆర్థిక చేయూత కింద ఇచ్చే రూ.లక్ష కోసం రూ.2 వేల కోట్లు ఖర్చు చేయనుంది. రుణమాఫీ కోసం రూ.6 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంది. గిరిజన సంక్షేమ శాఖలో కొన్ని సబ్సిడీ స్కీములకు కోసం రూ.300 కోట్లు ఖర్చు చేస్తారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మన ఊరు మన బడి, స్కాలర్ షిప్ లు తదితరాలకు రూ.6 వేల కోట్లు విడుదల చేస్తామని ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు.

### నిధుల సమీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఇన్ని వేల కోట్లకు పథకాలు పెట్టేస్తే మరి నిధులు ఎక్కడ నుంచి వస్తాయన్నది చాలా మందికి వచ్చే డౌట్. దీని కోసం కేసీఆర్ ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు. ఓఆర్ఆర్ లీజు, భూముల అమ్మకం, ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో ఆర్బీఐ నుంచి బహిరంగ మార్కెట్ రుణాలు తెలంగాణ సర్కార్‌కు వచ్చే ఆదాయం ఇలా అనేక వనరుల నుంచి సమీకరించుకుంటారు. ఎక్కువగా సంపదను అమ్మడం ద్వారానే సమీకరించుకుంటారని అంటున్నారు. కేసీఆర్ ప్లాన్ అనుకున్నట్లుగా జరిగితే నాలుగు నెలల్లో మెజార్టీ ఓటర్లకు ప్రభుత్వం నుంచి నేరుగా నగదు అందుతుంది. ఓట్లు వేసేటప్పుడు ఈ అంశం ప్రభావితం చేయకుండా ఉంటుందా మరి.

## సిసోడియాను మిస్ అవుతున్న

ఆయనను జైల్లో పెట్టేవారు కాదని అన్నారు. "ఇది మనీష్ కల. ఆయన దేశ రాజధానిలోని పిల్లలందరికీ మంచి విద్యను అందించాలని కోరుకున్నాడు" అని కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. "ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అకడమిక్స్‌లో రాణిస్తున్నారు. వారు పోటీ పరీక్షలను కూడా క్లియర్ చేసి వైద్యులు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు అవుతున్నారు. ఈ విద్యా పరివర్తన వెనుక ఒక వ్యక్తి ఉన్నాడు.. ఆయనే మనీష్ సిసోడియా" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక, ఢిల్లీ లిక్కర్ స్కామ్ విచారణకు సంబంధించి ఫిబ్రవరి 26న సీబీఐ కేసులో సిసోడియాను అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పదవికి, మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆరోపించిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ హైకోర్టు అతనికి మధ్యంతర బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది.

## ఎన్నికలపై మరింత క్లారిటీ

వెనక్కి తగ్గి పార్లమెంట్ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలకూ వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుగా భావిస్తున్నారు.

## మంత్రుల పనితీరు విషయంలో వ్యతిరేక కామెంట్లు చేయని సీఎం జగన్

మరో వైపు గతంలో ఎప్పుడు కేబినెట్ సమావేశాలు జరిగినా మంత్రులకు జగన్ వార్నింగ్ లు ఇచ్చేవారు. ఈ సారి అలాంటిదేమీ లేదని తెలుస్తోంది. గతంలో ముగ్గురు, నలుగురు మంత్రుల్ని మార్చేస్తానని చెప్పేవారు. కేబినెట్ విస్తరణ కూడా ఉంటుందని అనుకున్నారు.కానీ ఈ సారి మాత్రం మంత్రులు ఎవర్నీ మందలించలేదని చెబుతున్నారు. సీఎం జగన్ తీరును బట్టి చూస్తే ఇక మంత్రి వర్గంలో మార్పు చేర్పులు కూడా ఉండవని ప్రస్తుతం ఉన్న టీమ్ తోనే ఎన్నికలకు వెళ్తారన్న అభిప్రాయానికి ఇతర మంత్రులు కూడా వచ్చారు. సీఎం జగన్ లో వచ్చిన మార్పు చాలా మంది మంత్రులను ఆశ్చర్యపరిచింది.

## పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

జనతా పార్టీ (బీజేపీ), భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుండి చాలా మంది నాయకులు కాంగ్రెస్ లో చేరడానికి ఆసక్తిగా ఉన్నారు. రాష్ట్రంలో మరింతగా కాంగ్రెస్ బలపడటం, ప్రజాదరణను పొందడంతో బీఆర్ఎస్ ఆందోళన చెందుతోందని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే అన్నారు.తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ ఎక్కడా కనిపించడం లేదనీ, కర్ణాటక ఫలితాల తర్వాత తెలంగాణలో ప్రజాదరణ వేగంగా పడిపోవడంతో ఆ పార్టీకి ఆందోళనలు పెరిగాయని అన్నారు. మరోవైపు, తమపై పెరుగుతున్న వ్యతిరేకతతో బీఆర్ఎస్ ఆందోళన చెందుతోందనీ, ముఖ్యంగా రైతులు, యువకులు తమ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహంతో ఉన్నారని మాణిక్ రావు ఠాక్రే తెలిపారు. అయితే, కాంగ్రెస్ అందరికీ తలుపులు తెరవదనీ, బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారిని చేర్చుకునేటప్పుడు దీర్ఘకాలిక కాంగ్రెస్ నాయకులు, నిబద్ధత కలిగిన క్యాడర్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటామన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలు, నియోజకవర్గాల్లోని సీనియర్ నేతల అభిప్రాయాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందనీ, కాంగ్రెస్ వేగంగా పుంజుకుంటోందని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కూడా గ్రహించారనీ, ఇటీవల ఆ పార్టీ ట్రాక్ మార్చడం కేసీఆర్ భయాన్ని సూచిస్తోందని ఆయన అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసే ఉన్నాయని తాము చెబుతున్నది నిజమేనని ఆయన నిరూపిస్తున్నారనీ, ఆయన తాజా వ్యాఖ్యలే అందుకు నిదర్శనమంటూ ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ మౌనం గమనించదగినదనీ, తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీని ప్రొజెక్ట్ చేయడానికి ఎంత ప్రయత్నించినా బీజేపీ అదృష్టాన్ని పెంచలేమని గ్రహించి కాంగ్రెస్ పై ఆయన పదునైన దాడిని పెంచారని ఠాక్రే పేర్కొన్నారు. అలాగే, మీడియాలో ఆకర్షణీయమైన పతాక శీర్షికల కోసం పెద్ద ఎత్తున ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ పాత ఎత్తుగడలను ప్రయోగిస్తోందని కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ ను తరిమికొట్టాలని నిర్ణయించడంతో ఆయనకు పెద్దగా ఒరిగేదేమీ లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలపై మాట్లాడుతూ మీడియా ఊహించినట్లుగా, ప్రొజెక్ట్ చేయనట్లుగా ఉందని, చాలా మంది అదుపులోనే ఉన్నారనీ, అంతర్గత గొడవలు తగ్గాయని తెలిపారు. సీనియర్ నేతలంతా కలిసికట్టుగా, తమదైన శైలిలో పనిచేస్తున్నారని వెల్లడించారు. టికెట్ల ప్రకటనపై ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందనీ, అయితే స్థానిక నాయకత్వం నుంచి వస్తున్న డిమాండ్ తో ఈ అంశానికి కొంత ప్రాముఖ్యత ఉందన్నారు.

## అవగాహనతో మలేరియా నివారణ



**చాగలమర్రి** అవగాహనతో దోమలు వృద్ధి చెందకుండా నివారించడం ద్వారానే మలేరియాను నివారించవచ్చుని మండల వైద్యాధికారి ఇమ్రాన్ తెలిపారు. బుధవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ జూన్ 1 నుండి 30 వరకు దోమల నుండి వచ్చే వ్యాధులను, దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ గురించి ప్రజలకు వివరించేందుకు మలేరియా మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఇంటింటి ఫీవర్ సర్వే, డ్రై డే, ఫ్రై డే గురించి, కీటక జనిత వ్యాధులను గురించి, అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తామన్నారు.కార్యక్రమంలో వైద్యులు శివమోహన్,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్‌వైజర్‌లు రామలింగారెడ్డి, రామచంద్రుడు,ప్రమీలమ్మ,ఎంఎల్‌హెచ్‌పిలు,వైద్య సిబ్బంది,ఆరోగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

చాగలమర్రి మండలం లోని కదిరిపురం తాండాలో శ్రీ మారెమ్మ,శ్రీ సేవాలాల్ మహరాజ్ జాతర గిరిజనులు జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,సర్పంచ్ ప్రతాపరెడ్డి,వైసీపీ నాయకులుశ్రీనివాసులరెడ్డి,మనోహర్‌రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శివ,నాయక పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధికి టీడీపీ డిక్లరేషన్

రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో పాదయాత్ర ద్వారా తెలుసుకున్న కష్టాలను తీర్చడానికే డిక్లరేషన్ ను రెడీ చేశామని లోకేష్ ప్రకటించారు. రాయలసీమ ప్రజలు పెద్ద ఎత్తున విద్య, ఉపాధి అవకాశాల కోసం తరలి పోతున్నారని సాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి సమగ్రమైన ప్రణాళికలను రెడీ చేశామని లోకేష్ తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా స్థానికంగానే యువతకు ఉపాధి కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. చదువుకోని వారి కూడా ఉపాధి కలిగేలా.. పశువుల పెంపకం యూనిట్లు పంపిణీ చేయడమే కాకుండా వాటికి మేత కోసం బంజరుభూముల్ని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు.

రాయలసీమలో సాగు మీద ఆధారపడిన రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేయడాన్ని లోకేష్ మొదటి ప్రాధాన్యతగా పెట్టుకున్నారు. ఇందు కోసం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏం చేస్తామో వివరించారు. రైతులు తమ పొలంలో విత్తు విత్తిన దగ్గర్నుంచి పంట అమ్ముకునే వరకూ ప్రభుత్వమే అండగా ఉంటుందన్నారు. రైతులకు వ్యవసాయం చేసేందుకు శాస్త్రీయమైన విధానాలను అందుబాటులోకి తెస్తారు. ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లకు చేయూత అందిస్తామని లోకేష్ ప్రకటించారు. అలాగే రైతులు తాము పండించిన పంటను స్వయంగా అమ్ముకోవడానికి ప్రతి నలభై కిలోమీటర్ల పరిధిలో ఒక రైతు బజార్ ను ఏర్పాటు చేస్తామన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలు ఎక్కువ. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని లోకేష్ రాయలసీమ రైతుల్ని ఆకట్టుకునేందుకు డిక్లరేషన్ లో ప్రాధాన్యం ఇచ్చినట్లుగా తెలుస్తోంది.రాయలసీమ ప్రజలకు నీటి కొరత అనేది అనాదిగా ఉంది. అయితే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా రాయలసీమలో ప్రతి ఒక్కరికి నీటి హక్కు కల్పిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరాకు తాగునరిస్తామని.. ప్రతి ఒక్క రైతుకూ సాగునీరివ్వడం లక్ష్యమని రాయలసీమ డిక్లరేషన్ లో ప్రకటించారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టుల్ని యుద్ధ ప్రతిపాదిక పూర్తి చేస్తామన్నరు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు ఇస్తామని భరోసా ఇచ్చారు.ఇక రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధికి తన విజన్ ను లోకేష్ ఆవిష్కరించారు. జోనల్ ప్లానింగ్ తో ఉపాధి కేంద్రాలను అభివృద్ధి చేస్తామన్నారు. రాయలసీమ యువత వలసలను ఆపేసి ఉపాధి గుమ్మంగా రాయలసీమను మార్చాలన్న విజన్ ను లోకేష్ ప్రకటించారు. కర్నూలు జిల్లాలో వ్యవసాయ పరికరాల తయారీ హబ్, బెంగళూరు – హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో కేంద్ర బిందువుగా కర్నూలును మార్చి పరిశ్రమల్ని ఆకర్షించడం అలాగే వ్యవసాయ పరిశోధనలకు కేంద్ర బిందువుగా కర్నూలును మార్చాలని తన డిక్లరేషన్ లో లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చి దిద్దే స్పోర్ట్స్ యూనివర్శిటీ హబ్‌గా కడపను మారుస్తామని లోకేష్ ప్రకటించారు. చిత్తూరును ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా అనంతపురంనుంచి ఆటోమోబైల్ తయారీ రంగం హబ్‌గామార్చాలనే డిక్లరేన్ ను లోకేష్ ప్రకటించారు. రాయలసీమకు తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చిన పరిశ్రమలు, ప్రాజెక్టుల గురించి లోకేష్ వివరించారు. గత నాలుగేళ్లకాలంలో సీమ యువత ఎలా నష్టపోయిందో వివరించారు. ఈ సందర్భంగా రాయలసీమ యువత అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానాలిచ్చారు.

## బీజేపీలో కేసీఆర్ మనుషులు ఎవరు.?

ఆలోచిస్తున్నారట.

### కోవర్టులు కొంపముంచుతున్నారా?

ఉన్న వాళ్లు బయటకు రావడానికైనా... వేరే పార్టీ వాళ్లు బీజేపీలోకి వెళ్లకపోవడానికైనా చెప్పే ఒకే ఒక కారణం కోవర్ట్. అదే కేసీఆర్ మనుషులు బీజేపీలో ఉన్నారని అక్కడ జరిగే పరిణామాలు, చేరికలు, ఇతర సమాచారాన్ని బీఆర్ఎస్‌కు ఉప్పు అందిస్తున్నారని ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నమాట.

### బాంబు పేల్చిన నందీశ్వర్ గౌడ్

ఇప్పటి వరకు ఈ ఆరోపణలు వేరే పార్టీలో ఉండే వాళ్లు చేస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు అదే పార్టీకి చెందిన నేతలు వీటిని సమర్థిస్తున్నారు. తాజాగా బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. తెలంగాణా బిజెపిలో కేసిఆర్ కోవర్టులున్నారని తేల్చి చెప్పేశారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత సమావేశాల్లోని కీలక విషయాలు నేరుగా కేసిఆర్‌కు చేరవేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. కేసిఆర్‌కు నమ్మిన బంటులుగా ఉంటూ బిజెపికి చేటు చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ బిజెపిలో ఉన్న కేసిఆర్ కోవర్టుల పేర్లు ఇప్పటికే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని, పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు నందీశ్వర్ గౌడ్. కాబట్టే కోవర్టులపై అధిష్టాన పెద్దలకు ఫిర్యాదు చేసానంటున్నారు. తెలంగాణ బిజెపి వ్యవహారాల ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్, సునీల్ బన్సల్‌కు కోవర్టు పేర్లు చెప్పడంతోపాటు ఆధారాలను సమర్పించానని తెలిపారు. త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి పేర్లు సైతం వెల్లడిస్తానని తెలిపారు.

### ఆ నలుగురు ఎవరు.?

తెలంగాణలో బిజెపికి లక్షల మందికిపైగా కమిటెడ్ కార్యకర్తలున్నారని, వారిని గందరగోళ పరిచేలా ఓ నలుగురు నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు నందీశ్వర్ గౌడ్. పార్టీకి నష్టం చేసేలా ఇష్టమొచ్చిన కామెంట్స్ చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నారు. త్వరలో బిజెపిలోని కేసిఆర్ కోవర్టుల పేర్లు మీడియా ముఖంగా వెల్లడిస్తానని తెలిపారు నందీశ్వర్ గౌడ్. ఇదిలా ఉంటే ఇప్పటికే తెలంగాణ బిజెపిలోకి ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన సీనియర్లు సైతం ఇప్పుడు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి ఇలా చెప్పుకుంటూ పోతే మరికొందరు బయటపడుతున్నారు. తెలంగాణాలో బిజెపి సత్తా చూపిస్తాం వచ్చేస్తున్నాం అంటూ గొప్పలు చెప్పివారు సైలెంట్ అయిపోయారు.

### ఆకర్ష్ ఫెయిల్

తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ అంటూ ఇతర పార్టీ నేతలకు గాలం వేసేందుక ఏర్పాటు చేసిన చేరికల కమిటీ చైర్మెన్ ఈటెల సైతం విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల పొంగులేటి, జూపల్లి వంటి కీలకనేతలను బిజెపిలోకి లాగేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. అంతే కాదు వారిని ఆహ్వానించడానికి వెళ్లిన ఈటెలను, నువ్వే కాంగ్రెస్‌లోకి వచ్చేయమంటూ ఒప్పించే ప్రయత్నం చేసారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

### మరికొందరు పక్కచూపులు

ఇలా తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తామంటూ ఏర్పడ్డ బీజేపీ వలసల కమిటీ పనితీరు అంతంత మాత్రంగానే ఉంది. దీనికి తోడు కీలక నేతల మధ్య అంతర్గత విభేదాలు పచ్చగడ్డి వెయ్యకున్నా భగ్గుమంటూనే ఉన్నాయి. ఈటెలకు వ్యతిరేకంగా బండి టీమ్ పని చేస్తుందనే విమర్శలు ఓవైపు. పార్టీలో ఉండాలా పొంగులేటి చెప్పినట్లు గోడ దూకేద్దామా అనే సందేహం ఈటెల ఉన్నట్లు తెలుస్తోంది. కొండా విశ్వేశ్వరరెడ్డి సైతం బీజేపితో అంటిముట్టనట్లు వ్యవహరించడం అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదోరోజు ఆయన జారుకుంటారా అనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

### శాంతంగా లేరా.?

వీరి తీరు ఇలా ఉంటే విజయశాంతి సైతం బిజెపిలో ఇదివరకు ప్రదర్శించిన జోష్ తగ్గించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా ఓ వైపు తెలంగాణలో కీలక నేతలను తమ పార్టీలోకి లాగుతూ బలం పెంచుకునే దిశగా కాంగ్రెస్ వేగంగా అడుగులువేస్తుంటే, కేంద్రంలో చక్రం తిప్పుతున్న బిజెపి మాత్రం తెలంగాణలో అంతర్గత కుమ్ములాటలతో అయోమయంలో పడింది. కాంగ్రెస్‌లో విభేదాలు లేవా అని కాదు పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఎన్ని ఉన్నా తెలంగాణాలో కీలక నేతలను ఆకర్షించడంలో కాంగ్రెస్ ఓ నాలుగు ఆకులు ఎక్కువే చదివిందని చెప్పవచ్చు. తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై బిజెపి కేంద్ర పెద్దలు తీవ్ర అసంతృగా ఉన్నట్లు తెలుస్తోంది.

## నీళ్లిచ్చే ముఖమేనా వాళ్లది

కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీకి చత్తీస్ గడ్ లో ఇంటింటికీ త్రాగునీరు ఇచ్చే ముఖం లేదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పెద్ద పెద్ద డైలాగులు కొడుతున్నట్టు కేటీఆర్ తీవ్రవ్యాఖ్యలు చేశారు.

ములుగు లో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా అభివృద్ధికి ఆటంకం లేకుండా, ఎక్కడ అభివృద్ధిని ఆపకుండా పని చేశామని కేటీఆర్ స్పష్టం చేశారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో కేసీఆర్ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఛత్తీస్ గడ్ లో 24 గంటల ఉచిత కరెంటు ఉందా? తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఎలా ఇస్తున్నామో మీరే ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరిగిందని పేర్కొన్న మంత్రి కేటీఆర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ములుగు జిల్లాలోని 17 వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలను అందజేయనున్నామని తెలిపారు.

## కేసీఆర్ మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లుంది

పాలనకు సమయం దగ్గరపడిందని ఆయన్ను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఇక మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగంపై ఆమె తనదైన సెటైర్లు పేల్చారు. 'దళారి దొంగలు, కొత్త వేషగాళ్లు, దోపిడీదారులు' అంటూ కేసీఆర్ మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లు ఉందని అన్నారు. కేసీఆర్ అండ్ కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు ? అని ఆమె ప్రశ్నించారు."3 కోట్ల మంది తెలంగాణ బిడ్డల ఉద్యమ ఆకాంక్షను నమ్మి చేతుల్లో పెడితే నట్టేట ముంచిన దోపిడీ దొంగలు మీరే కదా. సర్వం దోచుకున్న దోపిడీదారులు ఎవరు ? నీళ్లు అని చెప్పి ఫామ్‌హౌజ్‌కి, నిధులని చెప్పి మీ ఖజానాకు, ఉద్యోగాలు అని చెప్పి మీ కుటుంబానికి ఎత్తుకుపోయిన మోసగాళ్లు మీరే కదా. బంగారు తునక రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసి ఆ సొమ్ముతో దేశ రాజకీయాలు చేసే మీరే ఈ శతాబ్దపు అసలైన దళారులు. బడి నుంచి సాగుబడి వరకు అన్ని ప్రాజెక్టులపై లక్ష కోట్ల కమీషన్లు తిన్న దోపిడీ దారులు మీరే.పార్టీ కార్యాలయాలకు, అయినోల్లకు అగ్గువకే 30 వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలు కట్టబెట్టిన మీ పాలన దళారి పాలన. దొర గుడిని మింగితే ఆయన ఎమ్మెల్యేలు లింగాలనే మింగే దళారులు. కట్టిన అతికొద్ది డబుల్ బెడ్ రూం ఇండ్లలో రూ. 5 లక్షలు, దళిత బంధులో రూ. 3 లక్షలు, ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు రూ.3 లక్షలు, కాంట్రాక్టర్ల బిల్లుల్లో 30 శాతం కమీషన్లు, ఇసుక, మట్టి, మాఫియాతో వేల కోట్లు దోచుకు తింటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అతి పెద్ద దళారులు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తప్పించుకుని తిరుగుతూ ఎన్నికల సమయంలోనే ప్రజలకు కనిపించి, పూటకో మాట, గడికో హామీ అంటూ మస్త్ మాటలు చెప్పే అసలైన పగటి వేషగాడు కేసీఆర్. ఒకప్పుడు గంజి కేంద్రాలు ఏమో కానీ మీ నియంత పాలనలో గల్లికొక లిక్కర్ కేంద్రాలే మిగిలినయ్. రైతు రాజ్యం ఉందని దొరల రాజ్యం నడుపుతూ వెలుగుజిలుగులు వచ్చాయని అంధకారంలోకి నెట్టిన మీ దళారి పాలనను బొంద పెట్టే గడియలు దగ్గరపడ్డాయి." అని వైఎస్ షర్మిల ఆక్షేపించారు.

## ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయాలు

ఏపీ వైద్య విధాన పరిషత్ చట్టాన్ని ను రద్దు చేసి దాన్ని ప్రభుత్వ శాఖ గా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అందులోని ఉద్యోగులకు 010 హెడ్ నుంచి వేతనాలు ఇవ్వాలనీ నిర్ణయించారు. ఏపీ గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ అమలుకు కేబినెట్ నిర్ణయించింది. వారి వేతనం లో 50 శాతం పెన్షన్ గా నిర్ధారిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.16 శాతం ఉద్యోగుల హెచ్ఆర్ఏ ను అన్ని జిల్లాల కేంద్రాలకు అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ప్రతీ మండలం లో రెండు జూనియర్ కళాశాలల ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నారు. 3 నుంచి 10 తరగతి విద్యార్థులకు టోఫెల్ కు శిక్షణ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. ఒడిషా రైలు దుర్ఘటన మృతులుకు కేబినెట్ సంతాపం తెలిపింది. చిత్తూరు డైరీ నిర్వహణ అముల్ కు ఇస్తూ 28 ఎకరాల భూమిని 99 ఏళ్ళ కు లీజుకు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా ఏర్పాటు అయిన మెడికల్ కళాశాలలకు 2118 పోస్టుల భర్తీకి నిర్ణయించారు. పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రోత్సాహం గా ఆణిముత్యాలు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. జూన్ 12 నుంచి 17 వరకూ విద్యా కానుక వారోత్సవాలు జరపాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది. అమ్మ ఒడి ఆర్థిక సహకారాన్ని జూన్ 28 తేదీన ఇవ్వాలనీ నిర్ణయించారు. 476 జూనియర్ కళాశాలలో వాచ్ మెన్ నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.గ్రీన్ హైడ్రోజెన్, అమ్మోనియా పాలసీకి కేబినెట్ ఆమోదం ఇచ్చింది. హైడ్రోజెన్, అమ్మోనియా ఉత్పత్తి పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ సదుపాయం 5 జి నెట్ వర్క్ కల్పించేందుకు ఏపీ ఎఫ్ ఎస్ ఎల్ 445 కోట్ల రుణ సేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి

మేరకు నియోజవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున కదిలారు. రికార్డు స్థాయిలో లక్షా 16 వేల 142 మంది జలానికి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో 65,042 మంది మహిళలు ఉండగా.. 51,100 మంది పురుషులు పాల్గొన్నారు. దీంతో ఈ కార్యక్రమం వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 7 మండలాల్లో పర్యటించిన వండర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధుల కార్యక్రమ సరళిని పరిశీలించారు. సూర్యాపేటలో 8,625 పురుషులు, 11,256 మంది మహిళలు, చివ్వెంలలో 10,454 మహిళలు, 9785 పురుషులు, పెన్ పహాడ్‌లో 11,935 మహిళలు, 8,125 మంది పురుషులు ఆత్మకూరులో 10,156 మహిళలు, 9,521 మహిళలు జాజిరెడ్డి గూడెంలో 9,985 మహిళలు, 8,152 మంది పురుషులు పాల్గొన్నట్లు వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ సంస్థ ప్రతినిధులు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు కల్పిస్తూ మంత్రి జగదీష్ రెడ్డికి మెడల్‌తో పాటూ మెమెంటో, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాకాలో యువగళం

**కడప :** కడప గడపలో నారా లోకేష్ యువగళం ఉత్సాహంగా సాగుతోంది. టీడీపీ వీక్ అనుకున్న చోట పాదయాత్ర పీక్‌లో జరుగుతుండటం టీడీపీ వర్గాల్లో సంతోషాన్ని నింపుతోంది. మరోవైపు ముఖ్యమంత్రి ఇలాకాలో ప్రతిపక్ష నేత ర్యాలీకి లభిస్తున్న స్పందన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.వైసీపీలో కడప కలవరం మొదలైంది. టీడీపీ వీక్ అనుకున్న చోట లోకేష్ పాదయాత్ర పీక్‌లో జరగడమే దీనికి కారణం. ఏపీ రాజకీయాల్లో చోటు చేసుకున్న మార్పు దేనికి సంకేతమనే చర్చ సర్వత్రా జరుగుతోంది.ఏపిలో వైసీపీ ఉలిక్కి పడే పరిణామాలు కడపలో చోటు చేసుకుంటున్నాయి. నారా లోకేష్‌కు ఊహించని విధంగా లభిస్తున్న ఆదరణతో ఫ్యానుకు ఉక్కపోసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కడప గడపలో కంచుకోటలు బద్దలు అయ్యే అవకాశాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని టీడీపీ నేతల ధీమా వ్యక్తం చేస్తున్నారు.నారా లోకేష్ 117 రోజుల క్రితం మొదలు పెట్టిన యువగళం పాదయాత్రను లైట్ గా తీసుకున్న వైసీపీకి కడపలో లభిస్తున్న ఆదరణతో అలజడి మొదలైంది. ఇప్పటి వరకు జరిగిన యాత్ర ఒక ఎత్తు అయితే, యువగళం కడప గడపలో అడుగుపెట్టిన తరువాత కనిపిస్తున్న వైబ్రేషన్ మరో ఎత్తు అని చెప్పవచ్చంటున్నారు.నాలుగు నెలల క్రితం లోకేష్ పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు హేళన చేసిన వైసీపీ ఇప్పుడు పునరాలోచించాల్సిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం కలిగించిన అడ్డంకులు, సమస్యలను దాటుకుని యాత్ర సాగుతోంది. చిత్తూరులో మొదలైన యువగళం అనంతపురం జిల్లాకు వచ్చే సరికి మార్క్ కనిపించింది.ఒక్క ఎమ్మెల్యే లేని కర్నూలులో కూడా యాత్ర ఫుల్ జోష్ తో సాగింది. ఇదంతా ఒక ఎత్తు అయితే గత నెల 23వ తేదీన కడప జిల్లాలో యువగళం పాదయాత్ర మొదలైన నాటి నుంచి వస్తున్న స్పందన...యాత్ర సాగుతున్న తీరును ఖచ్చితంగా గమనించాల్సిన అవసరం ఏర్పడింది.కడప జిల్లా అంటే వైసీపీకి కంచుకోట. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఈ జిల్లా నుంచి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా టీడీపీ గెలుచుకోలేదు. మొదటి నుంచి వైఎస్ కుటుంబ ఆధిపత్యం ఉండే జిల్లాగా కడపను అంతా చూస్తారు. అయితే అలాంటి చోట రెండు వారాలుగా జరుగుతున్న నారా లోకేష్ యవగళం పాదయాత్రం నిజంగానే వైసీపీకి ఆందోళన కలిగిస్తుంది. ఆలోచింప చేస్తోంది.గత నెల 23వతేదీన కడప జిల్లాలో మొదలై జమ్మలమడుగు,పొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం ల మీదుగా సాగుతున్న యాత్ర ప్రతి పక్ష టీడీపీలోనే కాదు...అధికార పక్ష వైసీపీలోను ఇప్పుడు చర్చగా మారింది. ఉదయంనుంచి సాయంత్రం వరకు సాగుతున్న పాదయాత్రకు చూసుకున్నా, ఇటు పబ్లిక్ మీటింగ్ లకు చూసుకున్నా జనం పోటెత్తుతున్నారు.వీళ్లంతా కార్యకర్తలు మాత్రమే అనుకోవాడానికి లేదని యాత్ర జరుగుతున్న తీరును చూస్తే అర్థం అవుతుంది. పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న వారిలో, యువగళంపై ఆసక్తి చూపుతున్నవారిలో యవత, మహిళలతో పాటు వివిధ వర్గాల ప్రజలు వస్తున్నారు. కేవలం తెలుగు దేశం కార్యకర్తలతోనే సాగుతున్న యాత్ర అని వైసీపీ లెక్కలు వేసుకుని సర్ధిచెప్పుకుంటే మాత్రం వారిని వారు మోసం చేసుకుంటున్నట్లేనని టీడీపీ నేతలు చెబుతున్నారు.లోకేష్‌పై మాటల దాడితో పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని సృష్టించిన సమస్యలు మొదట్లో యాత్రకు కొంత అటెన్షన్ తెచ్చాయి. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అంటూ లోకేష్ చెప్పినట్లే, అధికార పార్టీ చర్యలు, అడ్డంకులు లోకేష్ యాత్రకు పరోక్షంగా ఫోకస్ తెచ్చి పెట్టాయి. తెలుగు దేశం పార్టీ బలంగా ఉండే అనంతపురంలో యాత్రకు జనం వచ్చారు అంటే అర్థం ఉన్నా, టీడీపీ వీక్ అని అంతా భావించే కడప జిల్లాలోనే యువగళం పీక్ లో సాగడం మాత్రం ఆ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.కడపలో వివేకా హత్య విషయాన్ని సూటిగా ప్రస్తావించి...జగన్‌ను ప్రశ్నించి, సిఎంకు అసౌకర్య వాతావరణం కలిగించడంలో లోకేష్ సక్సెస్ అయ్యాడు. కడపకు సిఎంగా జగన్ ఏం చేశాడు అని ప్రశ్నించడం ద్వారా జిల్లా వాసుల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఉద్యోగాలు, ఇరిగేషన్ వంటి స్థానిక సమస్యల ప్రస్తావన ద్వారా సభకు వచ్చిన వారిని ఆకట్టుకుంటున్నాడు.కర్నూలు జిల్లాలో వైఎస్ స్మృతి వనం వద్ద నమస్కరించడం ద్వారా పరిణితి ప్రదర్శించిన లోకేష్, తండ్రి వర్ధంతికి, జయంతికి జగన్ కడప జిల్లాకు రావడం తప్ప జిల్లాకు ఏం చేశాడు అని ప్రశ్నించడం ద్వారా మరింత సూటిగా దాడి చేశాడు.మొత్తంగా చూసుకుంటే రెండు వారాలుగా కడప జిల్లాలో సాగుతున్న లోకేష్ యువగళం మాత్రం కొత్త చర్చకు, వైసీపీలో కలవరానికి కారణం అవుతోంది

### ఒరిస్సా రైలు ప్రమాద బాధితులను

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి.

**- రైలు ప్రమాద క్షతగాతుర్లకు మెరుగైన వైద్యం అందించాలి.**

**- రైలు ప్రమాద మృతులకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ**

**- మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ**

**అనకాపల్లి** . అనకాపల్లి పట్టణంలోని స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ (నెహ్రూ చౌక్ జంక్షన్) వద్ద ఇటివల ఒరిస్సా రైలు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైలు ప్రమాద బాధితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.రైలు ప్రమాద క్షతగాతుర్లకు మెరుగైన వైద్యం అందించాలి కోరారు. మృతుల కుటుంబాలలో ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఎస్కే రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రమాదానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలారపూ త్రినాథ్, బొద్దపూ ప్రసాద్, సబ్బవరపు గణేష్,కొణతాల రత్న కుమారి, ఆళ్ళ రామచంద్రా రావు, ఆకుల నానాజీ, సూరి సతీశ్ కుమార్, దనాల విష్ణు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

### ఆకాశం వైపు వేయి కళ్లతో

## ఎదురు చూస్తున్న రైతులు

**హైదరాబాద్ :** ఏరువాక పౌర్ణమి వచ్చిందంటే చాలు.. అన్నదాతలంతా పొలం పనుల్లో నిమగ్నమవుతారు. దుక్కి దున్ని విత్తనాలు వేసే పనిలో పల్లెల్లో రైతన్నలు హడావుడిగా ఉంటారు. కానీ ప్రస్తుతం సీన్ రివర్స్‌గా ఉంది. జూన్-4వ తారీఖు ఏరువాక పౌర్ణమి అయినా కూడా కనీసం దుక్కి దున్నేందుకు పొలంలోకి వెళ్లలేని పరిస్థితి. ఎందుకంటే.. ఎండలు అంతలా ఠారెత్తిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో ఎన్నడూ లేనంతగా వర్షాలు కురిశాయి. వరి, మామిడి రైతుల కళ్లలో నీళ్లు తెప్పించాయి. ఇక అసలు కురవాల్సిన సమయానికి మాత్రం రుతుపవనాలు ఇప్పుడు.. అప్పుడంటూ దోబూచులాడుతున్నాయి. దీంతో రైతులు ఆకాశం ఎప్పుడు కరుణిస్తుందా? అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

**దోబూచులాట..!** నిజానికి జూన్ మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాలి. గత మూడేళ్లుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ మొదటి వారంలోనే దేశంలోకి ప్రవేశించాయి. కానీ ఈసారి మాత్రం దోబూచులాడుతున్నాయి. సర్వసాధారణంగా ఈ పాటికి నైరుతి రుతుపవనాల ఆగమనంతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవాలి కానీ ఎండలు మంట పుట్టిస్తున్నాయి. రుతుపవనాలు సముద్రంపైనే నిలకడగా ఉండటంతో.. కేరళ తీరాన్ని తాకేందుకు మరికొంత సమయం పట్టవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో తెలంగాణలో వర్షాలు కురవాలంటే చాలా రోజులు ఆగాల్సి ఉంటుందని వాతావరణశాఖ అంచనాకు వచ్చింది. దీనికి కారణం లేకపోలేదు. రుతుపవనాల ఆగమనాన్ని బిపర్ జోయ్ తుపాను కదలికలు అడ్డుకుంటున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

**అప్పటి వరకూ కష్టమే..!** నిజానికి నేడు కేరళను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయని నిపుణులు చెప్పడంతో రైతన్నలంతా సంబరపడిపోయారు. కాస్త ఎండ నుంచి ఉపశమనం కలుగుతుందని భావించారు. కానీ మరో 9 రోజుల పాటు అరేబియాలో ఉత్తరంగా కదిలే ఛాన్స్ ఉందని.. ఇది మరింత తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. గత పది రోజులుగా రుతుపవనాలు అండమాన్, లక్షద్వీప్‌లోనే తిష్ట వేశాయి. ఇవి దేశంలోకి ప్రవేశించాలంటే మరికొద్ది రోజులు పట్టవచ్చు. ఇక కేరళను తాకాలంటే జూన్ 2వ వారం.. అలాగే తెలుగు రాష్ట్రాలను చేరాలంటే జూన్ 3వ వారం వరకూ పట్టే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే.. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 3వ వారం వరకూ వాతావరణం చల్లబడే అవకాశమే లేదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. అయితే.. అవి రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్నవి కాదని.. అవి కొనసాగవని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ ఈ వర్షాలను నమ్ముకుని గనుక విత్తనాలు వేస్తే మొలకెత్తక పోగా.. ఎండిపోయే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాగా.. బిపర్ జోయ్ తుపాను అరేబియా సముద్రంలో ఏర్పడింది. ఈ తుపాను గోవాకు నైరుతి దిశగా 950 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. ముంబైకి 1,050 కి.మీ దూరంలో కొనసాగుతున్న ఈ తుపాను గంటకు 4 కిలో మీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతోంది. మరో 24 గంటల్లో తుపాను మరింత బలపడి తీవ్రంగా మారే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.

### దేవతలకే జ్ఞాన బిక్ష పెట్టిన దక్షిణామూర్తి రాయచోటి వీరభద్రుడు



**బద్వేలు** వీరభద్రస్వామి ఉగ్రరూపుడై కాకుండా... ప్రశాంతమైన రూపంలో దేవతలకే జ్ఞానభిక్ష పెట్టగల దక్షిణామూర్తి రూపంలో వెలసిన క్షేత్రం కడప జిల్లాలోని రాయచోటి. ఇప్పుడు అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉంది వీరభద్ర ఆలయం వీరశైవుల పుణ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. స్వయంగా వీరభద్రుడే విగ్రహ మూర్తిగా ఇక్కడ కొలువైనందున రాయచోటి వీరభద్ర ఆలయాన్ని దక్షణ భారత దేశ వీరభద్ర ఆలయాలకి మూలవిరాట్‌గా పేర్కొంటుంటారు.

స్థల పురాణం దక్షప్రజాపతి శివద్వేశంతో తలపెట్టిన యజ్ఞానికి బ్రహ్మ, విష్ణువు తదితర దేవతలను ఆహ్వానించి నిరీశ్వర యాగం తలపెట్టారు.తన భర్త మాటమీరి విచ్చేసిన సతీదేవికి దక్షుడు చేసిన అవమానాన్ని భరించలేక దేవతలందరి సమక్షంలో ఆత్మాహుతి గావించుకుంది. అది తెలిసిన మహోగ్రుడైన రుద్రుడు విలయతాండవం చేసి తన జటను పెరికి నేలకు విసిరితే ప్రళయ భీకరాకర వీరభద్రుడు ఉద్భవించి రుద్రగణ సహితుడైన యజ్ఞశాలపై విరుచుకుపడ్డాడు. ధక్షుని శిరస్సును తన ఖడ్గంతో ఖండించి అగ్నికి ఆహుతి ఇచ్చారు. వీరభద్రుడు సృష్టించిన బీభత్సానికి శివుడు సంతోషించారు. వీరభద్రుని వీరత్వానికి మెచ్చుకుని వీరులకు వీరేశ్వరుడువై వర్ధిల్లుగాక అని దీవించాడు. దక్ష యజ్ఞం విధ్వంసం జరిగాక దేవతలలో పశ్చాత్తాపం కలిగి శివుడిని జ్ఞానభిక్ష పెట్టమని 'అప్పుడు శంకరుడు వీరభద్రుణ్ని పిలిచి వారి కోరిక తీర్చమని ఆదేశించాడట.దాంతో రుద్రాంశ సంభూతుడైన వీరభద్రుడి ఉగ్రం తగ్గింది. తన ఆగ్రహాన్ని ఉపసంహరించుకుని పరమశివుని అవతారమైన దక్షిణామూర్తి రూపంలో రామేశ్వర, శ్రీశైల క్షేత్రాల నడుమ రాయచోటి ప్రాంతంలో వీరేశ్వరుడుగా వెలసి దేవతలకు జ్ఞానభిక్ష పెట్టి అవతార పరిసమాప్తి గావించాడని స్థలపురాణం. తన కర్తవ్యం ముగియగానే భూలోకంలో పరమేశ్వరుడి పుణ్యక్షేత్రాలన్నీ దర్శిస్తూ చిట్టచివరకు మాండవ్య మహాముని తపోబలంతో పునీతమైన మాండవ్యనదీ తీరాన భద్రకాళీ సమేతుడై అర్చా విగ్రహమూర్తిగా అవతార సమాప్తి పొందాడు. అందుకే వీరభద్రస్వామి ఆలయాలన్నింటిలో ఈ దివ్యక్షేత్రం మూలస్థానమై ప్రసిద్ధి చెందింది. రాజాధి రాజులెందరో విడిది చేసి తమ వీరఖడ్గాలను అర్పించి, నిత్యం రాజోపచారాలను చేసిన ఈ వీరభద్రస్వామి రాచరాయుడిగా పేరు పొందాడు. ఈ కారణంగానే, రాచరాయుడి నివాసమైన ఈ ప్రాంతం 'రాచవీడు'గా పేరు పొంది కాలక్రమేణా 'రాయచోటి'గా మారింది.ఆలయంలో స్వామి మూల విరాట్టుకు మీసాలూ, కోరలూ ఉండకపోవడం ఇక్కడి ప్రత్యేకత. విగ్రహానికి అలంకారంగా మాత్రమే వెండి మీసాన్ని పెడతారు. గర్భగుడిలో స్వామితో పాటు వీరేశుడనే పేరుతో శివలింగం ప్రతిష్ఠితమై ఉంది. ముఖ మండపం లోపల రెండు నందులు ఉంటాయి. పెద్దనందిని 'శివనంది' అనీ, చిన్నదాన్ని 'వీరనంది' అనీ పిలుస్తారు. ఈ క్షేత్రంలో వీరేశ్వరుడికి పూర్వమే గ్రామ దేవతగా వెలసిన మాండవీ మాత (ఎల్లమ్మ)కు ప్రథమ పూజ తరువాత వీరేశలింగ పూజ, అనంతరం వీరభద్రుడి పూజ చేయడం ఆచారంగా వస్తోంది.ఆలయంలో ద్వారపాలకులైన నందికేశ్వర, మహాకాళేశ్వరులతో పాటు సూర్యభగవానుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, నవగ్రహాలు, కాలభైరవులు కొలువయ్యారు.ఏటా మాఘ బహుళ దశమి లేదా ఏకాదశి నుంచి 11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల వేళ మహానైవేద్య (అన్నకూటోత్సవం) ఘట్టం నిర్వహిస్తారు. రోజుకు 5 పావుల చొప్పున 365 రోజులకు లెక్కించి నైవేద్యం తయారు చేసి రాసిపోస్తారు. ఆలయ నిర్మాణంలో నైపుణ్యతను,ఆలయాన్ని దోచుకోవడానికి కొందరు ప్రయత్నించినప్పుడు వడియరాజులు అడ్డుకున్నట్లు చెబుతారు. అందుకే నేటికీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో వీరికి ప్రాధాన్యం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామికి బంగారంతో చేసిన మూడో నేత్రాన్ని అలంకరిస్తారు. అప్పుడు స్వామికి నైవేద్యంగా పెట్టేందుకు అన్నం, గారెలూ, బూరెలూ పెద్ద రాశిగా పోస్తారు. తర్వాత స్వామివారి మూడో నేత్ర దృష్టి ప్రసాదంపై పడి ఆరగించిన వెంటనే కుప్పగా ఉన్న అన్నప్రసాదం పలుచబడి మెత్తగా తయారవుతుంది. డప్పు వాయిద్యాలతో వచ్చే వడియరాజులుఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి ముందుగా ఆ ప్రసాదాన్ని కొంత తీసుకుని మరో ద్వారం గుండా వెళ్లిపోతారు. తర్వాతే మిగతా భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుంది. ఈ తంతు తిలకించడానికి లక్షల్లో జనం హాజరవుతారు. బ్రహ్మోత్సవాలు నిర్వహణ అనంతరం మార్చి నెలలో 26 నుండి 31వ తేదీల మధ్యలో ఎన్నో ద్వారాలు దాటుకొని సూర్యకిరణాలు స్వామి వారి పాదాలను తాకడం విశేషం. ఆలయ వాస్తు నిర్మాణ చాతుర్యానికి అది నిదర్శనమని చెప్పవచ్చు.ఆలయ గాలిగోపురం ముందు భాగంలో 56 అడుగుల ఎత్తు గల ఏక శిలారాతి దీప స్తంభం ఉంది. ఇది ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇంత పెద్ద ఏకశిల దీపస్తంభం దక్షణ భారత దేశంలోనే మరెక్కడా లేదని చెప్పవచ్చు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ఈ స్తంభంపై భాగంలో దీపం వెలిగించి స్వామి వారిని దర్శించుకుంటారు. కడప నుంచి 50 కిమీ ఉంటుంది

## హజ్ యాత్రకు భారీగా తరలివెళ్తున్న ముస్లింలు

**గన్నవరం** గన్నవరం నుంచి ముస్లీంలు హజ్ యాత్రకు తరలివెళ్లారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి ఉదయం 9 గంటలకు ఏస్ జి 5007 విమానం ప్రారంభం అయింది. 170 మంది ప్రయాణికులతో నేరుగా జెద్దాకు విమానం బయలుదేరింది. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించుకుని జూలై 17న తిరిగి ఏపీకి హజీలు రానున్నారు. విజయవాడలోనే ఎంబారికేషన్ పాయింట్ కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిన విషయం తెలిసిందే. అన్ని జిల్లాల నుంచి యాత్రికులను విజయవాడ తీసుకొచ్చేందుకు వాల్వో బస్సులు ఏర్పాటు చేసారు. హజ్ యాత్రికులపై అదనపు భారం పడకుండా అదుకుని అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హాజీలు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, బెంగళూరుతో పోలిస్తే విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే 1,813 మందిపై తలో రూ.83 వేల అదనపు భారం పడుతుంది. సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నారు. హాజీలకు రూ.14.51 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రప్రభుత్వం బస, భోజనం, రవాణా సదుపాయాలు కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తంచేసారు.

## పార్టీ జెండా మోసే ప్రతి ఒక్క కార్యకర్తపై కక్ష సాధింపు చర్యలు చేపడతారా

**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**విజయవాడ** పురుగుల మందు తాగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామానికి చెందిన దండ అవినాష్ రెడ్డిని విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బుధవారం పరామర్శించారు. ఆ మె వెంట స్థానిక తెదేపా నేతలున్నారు. అవినాష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అక్కడ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించవలసినదిగా కోరారు. సౌమ్య మాట్లాడుతూ అధికార పార్టీ నేతల ఆగడాలు, దుశ్చర్యలు రోజురోజుకు పేట్రేగిపోతున్నాయి. ఈ రోజు దండ అవినాష్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి ముఖ్యకారకులైన వైసీపీ నేతలను కఠినంగా శిక్షించాలి. తెలుగుదేశం పార్టీ జండా మోసిన,పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని బెదిరిస్తారా,చంపేస్తారా? అణిచివేత అధికమైతే ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుంది క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ. మా సహనానికి పరీక్ష పెట్టవద్దని అన్నారు.గత నెలలో జరిగిన మహానాడుకు,రెండు రోజుల క్రితం జరిగిన నియోజకవర్గ మహనీయుడు స్వర్గీయ దేవినేని వెంకటరమణ గారి వర్ధంతి కార్యక్రమాలకు అవినాష్ రెడ్డి చురుకుగా ఉంటూ పార్టీ బ్యానర్లను గ్రామంలో కట్టడం,సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టడాన్ని జీర్ణించుకోలేని స్థానిక అధికార పార్టీ వైసీపీ నేతలు కక్షగట్టి తనపై దాడి చేయడం అమానుషమని అన్నారు.వైసీపి నేతలు మూకుమ్మడిగా అవినాష్ రెడ్డి పై దాడి చేయడమే గాక తనని, తన కుటుంబాన్ని బ్రతకనివ్వమని చంపేస్తామంటూ బెదిరించి పైగా తనపైనే అధికారాన్ని ఉపయోగించి సెక్షన్ 3 కేసులు బనాయించే ప్రయత్నం చేయటం దుర్మార్గమైన చర్య. వైసీపీ నేతల బెదిరింపులకు భయభ్రాంతులకు గురైన అవినాష్ రెడ్డి ఒకరి చేతిలో అసువులు బాసే కన్నా ఆత్మభిమానానికై తానుకు తానే స్వయంగా పురుగుమందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడటం కాదు విచారకరమని అన్నారు.గతంలో కూడా పలుమార్లు అవినాష్ రెడ్డి పై గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరపున చురుకుగా ఉంటున్నాడని వైసీపీ నేతలు వ్యక్తిగత దాడులు చేస్తే అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం అధికారం ఎవ్వరి శాశ్వతం కాదు.అధికారులు సైతం పక్షపాత ధోరణి వ్యవహరించడం అంత మంచిది కాదు.రానున్న రోజులలో తగిన మూల్యం చెల్లించుకుంటారు. అవినాష్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి కారకులైన వైసీపీ నేతలను వెంటనే పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలని పోలీసు శాఖ వారికి తెలియజేస్తున్నాము. అవినాష్ రెడ్డికి,వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది.లేనిపక్షంలో దీనిపై తీవ్ర రూపం దాలుస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## బీచ్‌లో ఇద్దరు గల్లంతు

**ఏలూరు** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. గల్లంతయిన ఇద్దరి యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి మృతులు బందరు వినయ్ (19) రాజేష్ (20) లు గా గుర్తించిన మొగల్తూరు పోలిసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పాలకొల్లులో రేపు ఒక వివాహ వేడుకలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన 9 మంది యువకులు సరదాగా పేరుపాలెం బీచ్ కి వచ్చి స్నానం చేసేందుకు బీచ్ లోనికి వెళ్ళగా వినయ్ రాజేష్ లు అలఅల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోయారు. కొట్టుకుపోయిన కొద్దిసేపటికి ఇద్దరి మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. దీంతో పేరుపాలెం బీచ్ ప్రాంగణమంతా ఒక్కసారి గా విషాదఛాయలు అలుముకున్నాయి.

## సచివాలయం పక్కన మీడియా సెంటర్‌లో దొంగలు

**- వేల రూపాయిలు విలువ చేసే కరెంటు వైర్లు, రాడ్లు, స్విచ్ బోర్డులు, ఎల్ఈడీ లైట్లు చోరీ**

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొత్త సెక్రటేరియట్ నిర్మించింది కానీ.. దొంగలు పడకుండా ఆపలేకపోయింది..!. సచివాలయం పక్కన మీడియా సెంటర్‌లో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. వర్క్ నడుస్తున్నంత సేపు అక్కడ సిబ్బంది ఉంటున్నారు కానీ.. ఆ తర్వాత ఎవరూ ఆ ప్రదేశంలో అడ్రస్ కనిపించరు. దీన్నే అదనుగా చేసుకున్న దొంగలు ఈ ప్రదేశంలోకి చొరబడ్డారు. ఒకరా ఇద్దరు కాదు ఏకంగా ఐదారుగురు మీడియా సెంటర్‌లోకి వచ్చి దొరికినవన్నీ ఎత్తుకెళ్లారు. ఇలా జరగడం ఇవాళేం కొత్తేం కాదట. నిత్యం ఇక్కడ దొంగతనాలు జరుగుతున్నాయి. అయితే.. మీడియాకు తెలియకుండా అధికారులు అలర్ట్ అయ్యారు. ఇప్పటి వరకూ వేల రూపాయిలు విలువ చేసే కరెంటు వైర్లు, రాడ్లు, స్విచ్ బోర్డులు, ఎల్ఈడీ లైట్లు ఎత్తుకెళ్లారు. నిన్న ఒక్కరోజే పదివేలకు పైగా విలువ చేసే సామాగ్రి అపహరణకు గురికావడం గమనార్హం. అయితే ఇదొక్క చోటే కాదు.. కొత్తగా నిర్మిస్తున్న అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద కూడా ఇదే పరిస్థితి. అయితే ఇక్కడ ఏం ఎత్తుకెళ్లారో అనే విషయం అధికారులు బయటికి పొక్కనీయట్లేదు.రూ. 600 కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టిన ప్రభుత్వం సరైన నిఘా లేకపోవడంతోనే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం అలర్ట్ అయితే సరే.. లేకపోతే మీడియా సెంటర్, స్మృతి చిహ్నం వద్ద జరిగిన పరిస్థితే మంత్రులు చాంబర్లలో జరిగినా పెద్దగా ఆశ్చర్యపోనక్కర్లేదేమో..!

### గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన

## ఎంపీడీవో సావిత్రి



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామ సచివాలయంను నూతనంగా బాధ్యతలు చేపట్టిన తుగ్గలి మండల ఎంపీడీవో సావిత్రి మంగళవారం రోజున తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఆమె తెలియజేశారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆమె తెలియజేశారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలను అందించాలని ఆమె తెలియజేశారు.అనంతరం సచివాలయ రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శభాష్ పురం సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి చేతి వృత్తుల కుటుంబానికి 5లక్షలు ఇవ్వాలి

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ప్రకటనను సరి చేయాలనీ ప్రతి కుల వృత్తుల కుటుంబానికి కనీసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేసారు.గత 9 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో చేతి వృత్తి పనివారలు బతుకు భారమై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని వారు వాపోయారు. ఇంతకాలం బీసీల్లో కొన్ని కులాలకు మినహా చేతి వృత్తి ఆధారిత కులాలకు ఎటువంటి ఉపయుక్తమైన పథకాలు ప్రకటించకపోవడం శోచనీయమని వారున్నారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీసీల ఓట్లు దండుకోవడానికి తెరాస ప్రభుత్వం మరోసారి నూతన పథకాల ఆశ చూపిస్తూ మోసపూరితమైన ప్రకటనలు చేయడం సమంజసం కాదని, ఇప్పుడు కొత్తగా చేతివృత్తుల వారికి లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని కుటుంబానికి కేటాయించే లక్ష రూపాయలు ఏ కోశానా సరిపోతాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందులో136 బిసి కులాలకు గాను కేవలం 6 కులాలకే లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించడం మిగతా కులాలను అవనానిన్చడమే నని పేర్కొన్నారు. చేతివృత్తులకు సంబంధించిన అధునాతన పరికరాల కొనుగోలుకు సైతం రెండు నుంచి ఐదు లక్షల వ్యయం అవుతుందని మరి ప్రభుత్వం ఇచ్చే లక్ష రూపాయలు దేనికి సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. దళితబాందవులకు ఇచ్చినట్టుగా బీసీలకు పది లక్షలతో బీసీ బందు ప్రకటించి సత్వరమే అమలు చేయాలని, ప్రతి చేతివృత్తుల వారికి కుటుంబానికి కనీసం ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతివృత్తులు కనుమరుగై పోతున్న తరుణంలో కుల వృత్తుల వారికి చేయూతనిచ్చి ఆదుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని కులాలకు మాత్రమే కొన్ని అభివృద్ధి పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిలిచిన విశాఖ ఎక్స్ ప్రెస్



**యాదాద్రి-భువనగిరి** యాదాద్రిలో విశాఖ ఎక్స్ ప్రెస్ నిలిచిపోయింది. సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం కారణంగా.. బీబీనగర్-భువనగిరి మధ్యన నిలిచిపోయింది. భువనేశ్వర్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న విశాఖ ఎక్స్ప్రెస్ నిలిచిపోవడంతో ఆ మార్గంలో.. పలు రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది..

## భూతగాదాలు.. నలుగురికి తీవ్ర గాయాలు



**యాదాద్రి** యాదాద్రి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. భూతగాదాల కారణంగా ఒకరిపై మరొకరు దాడులకు తెగబడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు భూతగాదాలలో ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గాయాపడిన వారిని వారిని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్కు తరలించారు. అడ్డగుడూర్ మండలం మానాయకుంట లో భూ తగాదాలో గొడ్డల్ల తో అన్నదమ్ములు నరుకున్నారు. .నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తాం

**- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్** ఈ నెల 20 వ తేదీన జరిగే బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. గత సంవత్సరం అమ్మవారి కళ్యాణాన్ని 8 లక్షల మంది భక్తులు వీక్షించారు. ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.

## ట్యాంకర్ బోల్తా..ట్రాఫిక్ జాం



**హైదరాబాద్** నగరంలోని మాసబ్ ట్యాంక్ ఎన్ఎండిసి దగ్గర ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. దాంతో గంటపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. లకిడికాపూల్ నుండి మాసబ్ ట్యాంక్ మీదుగా మెహిదీపట్నం వెళ్లే దారిలో పలు వాహనాలు నిలిచిపోయాయి.

## కాళేశ్వర జలాలకు హారతులు

**సూర్యాపేట** సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా కన్నులపండుగగా, కాళేశ్వర జలాలకు లక్ష జన హారతి కార్యక్రమం జరిగింది. చివ్వేంల దగ్గర లక్షజన హారతి కార్యక్రమంలో మంత్రి జగదీష్ రెడ్డి రైతులతో కలిసి, పాల్గొని, గోదారమ్మ కు చీర,సారె, పసుపు కుంకుమ సమర్పించి, హారతి ఇచ్చారు.

126 గ్రామాల పరిధిలో కాళేశ్వరం జలాలు పారుతున్న కాల్వల కట్టలపై చేరుకొని,హారతి ఇచ్చి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు అన్నదాలు కృతజ్ఞత తెలిపారు. ఎక్కడికక్కడ భారీ ఏర్పాట్లు చేసిన మంత్రి జగదీష్ రెడ్డి, అన్నదాతలకు భోజనాలు, మంచి నీటి సదుపాయం కల్పించారు.

## సీపీఆర్ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

**విశాఖపట్నం** హార్ట్ ఎటాక్ కు సిపిఆర్ ప్రక్రియ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ తెలిపారు.కార్డియో ఫార్మునరీ డెక్ససెషన్ పై విజయ వాడలోని వైయస్సార్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి విశేష కృషి చేసిన ఐఆర్ సిబ్ఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్ సి చక్రరావుకు కేజీహెచ్ లోని అనస్థీషియా విభాగంలో అభినందన కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శివానంద్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రక్రియపై పాఠశాల పిల్లలకు శిక్షణ ఇవ్వాలనుకోవడం మంచి ఉద్దేశం అన్నారు.ఇళ్లలో ఉన్నప్పుడు తల్లిదండ్రులకు హార్ట్ ఎటాక్ వచ్చిన పరిస్థితిలో సీపీఆర్ తెలిసిన పిల్లలే రెండు చేతులతో హృదయంపై ఒత్తిడి తెచ్చి తద్వారా శ్వాస ఆడేలా చేసి బ్రతికించవచ్చన్నారు. దీనిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవ సరం ఉందని అభిప్రాయపడ్డారు. అభినందన గ్రహీత ఐ ఆర్ సి ఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎస్ సి చక్రరావు మాట్లాడుతూ 1978లో ఆంధ్ర మెడి కల్ కాలేజీలో పీజీ చేశానని, 2007లో వైద్యునిగా కేజీహెచ్ లో విధులు నిర్వహించి 2009లో పదవి విరమణ పొందానన్నారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం,ఇటీవల ఓ ఫుట్బాల్ క్రీడాకారుడు గుండె నొప్పితో ఒక్కసారిగా కుప్పకూలి చని పోయారని,ఆ విధంగా జరగకుండా ఉండాలంటే సిపిఆర్ ప్రక్రియ అక్కడ వారికి తెలిసి ఉన్నట్టుయితే, వారు బ్రతికే అవకాశం ఉండేదన్నారు. సకాలంలో సిపిఆర్ చేయకపోవడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు.

## రెండు వేల రూపాయల రద్దుపై మోసం

**విశాఖపట్నం** 2వేల రూపాయల నోట్లు రద్దును క్యాష్ చేసుకునేందుకు ముఠాలు రంగంలోకి దిగాయి.నోట్లు మార్పిడి చేస్తే కమిషన్ వస్తుందని ఆశ చూపించి మోసం చేసిన గ్యాంగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు.విశాఖ నగరంలో 2 వేల నోట్ల మార్పిడి పేరిట 60 లక్షలతో ఉడాయిం చిన గ్యాంగ్ను పోలీసులు అరెస్ట్ చేశా రు.విశాఖకు చెందిన ధర్మరాజు అనే వ్యక్తి 90 లక్షల విలువైన 500 నోట్లు ఇస్తే.. కోటి విలువైన 2 వేల నోట్లు ఇస్తామంటూ తనకు తెలిసిన వారిని నమ్మించాడు. విషయం తెలుసుకున్న భీమిలికి చెందిన ఎం.రామారావు అనే వ్యక్తి తన స్నేహితుల ద్వారా విజయ వాడ నుంచి 90 లక్షల విలువైన 500 నోట్లు తెప్పించారు.వాటిని భీమిలికి చెందిన కొయ్య అప్పలరెడ్డి సహాయం తో గొల్లలపాలెం ఎస్బీఐ బ్యాంక్ వద్దకు వెళ్లి.. అప్పటికే అక్కడకు చేరుకున్న ధర్మరాజు, అతని స్నేహితు లు కాకినాడకు చెందిన ఎండి అహ్మద్, సునీల్ అలియాస్ చిన్నాను కలిశారు. నగదు మారుస్తామని చెప్పిన ధర్మరా జు, అతని స్నేహితులు అహ్మద్, సునీల్ కలిసి రామారావు నుంచి 60 లక్షలు తీసుకుని మోటార్ సైకిల్పై ఉడాయించారు.వారి కోసం వెతికినా కనిపించకపోవడం, ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో మోసపోయానని గ్రహించి రామారావు టూటౌన్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు గంట వ్యవధిలోనే ధర్మరాజుతో పాటు అతని గ్యాంగ్ను అదుపులోకి తీసుకుని 60 లక్షలు రికవరీ చేశారు.

## అంతా ఆయనే చేశాడు...

**హైదరాబాద్ :** వచ్చే ఎన్నికల్లో ఓటమి తర్వాత చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేశ్ ప్రవాసీలుగా మిగిలిపోతారని తెలుగు సంస్కృతి అకాడమీ చైర్ పర్సన్ లక్ష్మీపార్వతి ఎద్దేవా చేశారు. ఇప్పటికే వాళ్ళు తెలంగాణకు నుంచి వచ్చి వెళుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఏపీ ప్రజలు సమాధి కట్టేయడం ఖాయం అని వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. నారా లోకేష్ చదువు సంధ్యలు లేని మూర్ఖుడంటూ వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రలో ముఖ్యమంత్రిపై చేస్తున్న వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేసే కుసంస్కారం లోకేష్ కు ఉందని అన్నారు. ఈవెనింగ్ వాక్ చేస్తే అది పాదయాత్ర అవుతుందా అంటూ ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడుపై.. తాను పుస్తకం రాశానని.. 'దానికి అల్లుడు సుద్దులు' అని పేరు పెట్టినట్టు వెల్లడించారు. త్వరలోనే ఈ పుస్తకాన్ని విడుదల చేస్తానని ఆమె ప్రకటించారు. టీడీపీ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ.. మహిళలు, రైతులను మోసం చేయడమే చంద్రబాబు ఉద్దేశమని అన్నారు. పథకాలతో రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని చంద్రబాబు గతంలో ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు టీడీపీ మేనిఫెస్టో గురించి ఏం చెబుతారని ప్రశ్నించారు. చంద్రబాబు హామీల అమలుకు ఆర్బీఐ సొమ్ము కూడా చాలదని లక్ష్మీపార్వతి అన్నారు.కేసుల మాఫీ కోసం ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబుకు తొలి ప్రయత్నం విఫలమైందని అన్నారు. పొత్తుల కోసం బీజేపీ పెద్దలను ఆశ్రయించాలనే చంద్రబాబు ఆలోచనలకు బ్రేకులు పడ్డాయని, కాలం మళ్లీ వెనక్కి తిరిగిందని అన్నారు. చంద్రబాబును బీజేపీ నమ్మదని.. వెంకయ్య నాయుడు చెప్పారనే చంద్రబాబుతో మీటింగ్‌కు అమిత్ షా ఒప్పుకున్నారని తెలిపారు. మరోసారి షా, బాబు భేటీ జరిగితే అప్పుడు ఏదో జరుగుతుందని భావించొచ్చని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా అక్రమ నిర్మాణంలో ఉండడం సిగ్గులేనితనం అంటూ లక్ష్మీపార్వతి అన్నారు.కమీషన్ల కోసం పోలవరం ప్రాజెక్టును ముంచేసిన ఘనుడు చంద్రబాబు అంటూ విరుచుకుపడ్డారు. చంద్రబాబు అవినీతి కోసం పోలవరంలో ప్రజాధనం దోపిడీకి గురైందని ఆరోపించారు. పొత్తుల కోసం చంద్రబాబు ఎటువంటి ఉపాయాలైనా వేస్తారన్నారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప శాశ్వత శత్రుత్వాలు పార్టీల మధ్య ఉండవని అన్నారు.చంద్రబాబు సిగ్నల్ ఇచ్చిన తర్వాతే వారాహి రోడ్డెక్కుతోందని విమర్శించారు. టీడీపీతో కలయిక రాజకీయ నాయకుడుగా పవన్ కళ్యాణ్ కు తీవ్ర నష్టం కలిగిందని విశ్లేషించారు. ఓట్లు చీల్చడం అంత ఈజీ కాదన్న లక్ష్మీ పార్వతి..నాయకుడి విధానాలు అర్థం కాక జనసేన కార్యకర్తలు అయోమయంలో ఉన్నారన్నారు. పాదయాత్రలో ముఖ్యమంత్రిపై చేస్తున్న వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని విమర్శించారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో రూ.వెయ్యి కోట్ల భూమిని ప్రభుత్వం స్వాధీనం

**చెన్నై :** సుప్రీంకోర్టు తీర్పుతో చెన్నైనడిబొడ్డున జెమిని వంతెనకు సమీపంలోని సెమ్మొళిపార్కు వద్ద రూ.వెయ్యి కోట్ల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ స్థలం ఇప్పటివరకు అన్నాడీఎంకేకు చెందిన ప్రముఖ నేత ఆధీనంలో ఉండేది. జెమిని వంతెనకు సమీపంలో కెథడ్రల్ సాలై అనుకుని ప్రభుత్వానికి సొంతమైన స్థలాన్ని అన్నాడీఎంకేప్రముఖుడు వి.కృష్ణమూర్తి హార్టికల్చర్ సంఘం అనే పేరుతో సంస్థను ఏర్పాటు చేసి, తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం 1989లో మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, సర్కారుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే, ఈ స్థలంలో 20 యేళ్ళ లీజుకు ప్రాతిపదిక డ్రైవ్ ఇన్ హోటల్ ఉండేది. ఇది మొత్తం 20 ఎకరాల స్థలంలో ఉండగా, దీన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సెమ్మొళి పార్కును అభివృద్ధి చేసింది. ఈ పార్కుకు ఎదురుగా ఉన్న సుమారు వెయ్యి కోట్ల రూపాయల స్థలాన్ని మాత్రం కృష్ణమూర్తి ఆధీనంలోనే ఉంచుకుని, హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై పలు దఫాలుగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా ఇటీవల తీర్పునిచ్చింది. దీంతో ఈ స్థలాన్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుంది. ఈ చర్యను నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్ డీలర్లతో చర్చలు సఫలం

- తక్షణమే సమ్మె విరమించి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పంపిణీ చేపట్టిన రేషన్ డీలర్లు
- 2కోట్ల 83లక్షల రేషన్ కార్డుదారుల ప్రయోజనం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం
- పేదలు ఆకలితో ఉండకుండా ప్రభుత్వంతో సహకరించాలన్న మంత్రి గంగుల
- ప్రజలతో పాటు రేషన్ డీలర్ల సంక్షేమం చూస్తామన్న మంత్రి
- కమిషన్ పెంపు ప్రతిపాదన ముఖ్యమంత్రి దృష్టికి
- రేషన్ డీలర్లతో సచివాలయంలో చర్చలు నిర్వహించిన మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్** తమ డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తామన్న రేషన్ డీలర్లతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ నేడు సచివాలయంలో బేటీ అయ్యారు, మంత్రి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సమ్మె విరమించి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పంపిణీని తక్షణమే ప్రారంభిస్తున్నామని రేషన్ డీలర్ల జేఏసీ ఛైర్మన్ నాయికోటి రాజు ఇతర నేతలు మంత్రి సమక్షంలో ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్ల సంక్షేమం విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రి, 2 కోట్ల 83 లక్షల పేదల ప్రయోజనాల పరిరక్షణ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైందన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం రేషన్ డీలర్లు సహకరించాలని సూచించారు. ఇప్పటికే గత సమావేశంలో మేజర్ సమస్యలపై స్పష్టత నిచ్చామని వాటి పరిష్కారంలో ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తుందన్నారు. కమిషన్ పెంపు ప్రతిపాదనను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని మంత్రి గంగుల ఇచ్చిన స్పష్టమైన హామీపై రేషన్ డీలర్ల జేఏసీ సంతోషం వ్యక్తం చేసింది. తక్షణమే సమ్మె విరమించి రేషన్ పంపిణీని ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బాలమాయాదేవి, జాయింట్ కమిషనర్ ఉషారాణి ఇతర ఉన్నతాధికారులు, రేషన్ డీలర్ల జేఏసీ ఛైర్మన్ నాయికోటి రాజు, కన్వీనర్ రవీందర్, కో కన్వీనర్ మల్లిఖార్జున్ గౌడ్, గౌరవాధ్యక్షులు అనంతయ్య, హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ పుస్తె శ్రీకాంత్ ఇతర రేషన్ డీలర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారమే మార్గదర్శిలో సోదాలు

**విజయవాడ :** ఖాతాదారుల ప్రయోజనాలే లక్ష్యంగా మార్గదర్శి చిట్‌ఫండ్ కేసులో విచారణ జరుగుతుందని తెలిపారు ఏపీ సీఐడీ అడిషనల్ ఎస్పీ రవికుమార్. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని అన్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్ ఎండీ శైలజను మంగళవారం సుదీర్ఘంగా విచారించిన సీఐడీ... పలు కోణాలు ప్రశ్నలు వేసింది. తాము ఇబ్బంది పెట్టేందుకు ఈ విచారణ చేస్తున్నట్టు తమపై ఆరోపణలు రావడంపై అధికారులు మీడియా సమావేశం నిర్వహించారు. మార్గదర్శి కేసులో చట్టానికి లోబడే దర్యాప్తు సాగుతుందన్నారు రవికుమార్. ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం తమకు లేదని అలా ఉన్నట్టు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. విచారణకు మార్గదర్శి యాజమాన్యం సరిగా స్పందించడం లేదని ఆరోపించారు. చట్టాలు ఉల్లంఘించినట్టు ఆధారాలు దొరికాయన్నారు. నిజాలు రాబట్టేందుకు ఎన్నిసార్లైనా విచారిస్తామన్నారు అధికారులు. విచారణలో శైలజ తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సరిగా చెప్పలేదన్నారు రవికుమార్. ఎండీగా అన్ని రకాల సమాచారాలు పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాము అడిగిన ప్రశ్నల్లో 25 శాతం మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. విచారణకు వెళ్లి ప్రతిసారి ఏదో వంక పెట్టి ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని అన్నారు. మరోసారి అవసరమైతే శైలజను విచారిస్తామన్న అధికారులు.. రామోజీరావును కూడా ప్రశ్నిస్తామని వివరించారు. మార్గదర్శి కేసులో సీఐడీ అధికారులు మంగళవారం సంస్థ ఎండీ శైలజా కిరణ్ ను ప్రశ్నించారు. గతంలో శైలజపై సీఐడీ లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా.. తెలంగాణ హైకోర్టు వాటిని రద్దు చేసింది. ఏపీ సీఐడీ అధికారుల బృందం హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని రామోజీ రావు నివాసంలో విచారణ జరిపారు. కొద్ది రోజుల కిందటే మార్గదర్శి కేసులో రామోజీ గ్రూప్ ఛైర్మన్‌కు చెందిన రామోజీరావు ఆస్తులను అటాచ్ చేసేందుకు సీఐడీ ఏపీ హోంశాఖ అనుమతి ఇచ్చింది. ఇప్పటికిప్పుడు ఖాతాదారులకు డబ్బులు చెల్లించే స్థితిలో మార్గదర్శి లేదని అందుకే ముందు జాగ్రత్త చర్యగా ప్రజాప్రయోజనాలు కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొంది. రామోజీరావుకు చెందిన రూ. 793.50 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసేందుకు ఏపీ సీఐడీకి అనుమతి లభించింది. నగదు, బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నిధులు, మ్యూచువల్ ఫండ్స్‌లో డిపాజిట్లను అటాచ్ నిర్ణయం తీసుకున్నట్టు ఏపీ సీఐడీ ఓ ప్రకటనలో తెలిపింది.వడ్డీల పేరుతో డిపాజిట్లు సేకరించడం, నిధులు మళ్లించడం, ఐటీ చట్ట ఉల్లంఘనలకు మార్గదర్శి పాల్పడిందని అభియోగాలు సీఐడీ మోపింది. ఏపీలో 37 బ్రాంచ్‌ల్లో మార్గదర్శి వ్యాపారాలు చేస్తోంది. 1989 చిట్స్ గ్రూప్స్ ఉన్నాయి. తెలంగాణలో 2,316 గ్రూప్స్ నడుస్తున్నాయి అని సీఐడీ పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శిలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆ సంస్థలో సీఐడీ తనిఖీలు చేసింది. కేసులు నమోదు చేసింది. మార్గదర్శి కేసులో ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజా కిరణ్‌గా పేర్కొంది. ఫోర్‌మెన్, ఆడిటర్లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీఐడీ తెలిపింది. చిట్స్‌ద్వారా సేకరించిన సొమ్మును హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వివరించింది.

## తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలోని పాఠశాలలకు సంబంధించిన 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వం జూన్ 6న విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతులకు కొత్త అకడమిక్ క్యాలెండర్ వర్తించనుంది. ఈ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేయనున్నాయి. స్కూళ్లు జూన్ 12న ప్రారంభమై.. ఏప్రిల్ 23న ముగియనున్నాయి. అంటే ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులపాటు పాఠశాలలు పనిచేయనున్నాయి.ఈ మేరకు పరీక్షల క్యాలెండర్‌కు సంబంధించి ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్‌కు, మోడల్ స్కూళ్ల డైరెక్టర్‌కు, ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్‌కు, ఎస్ఐఈటీ డైరెక్టర్‌కు, గురుకుల విద్యాలయాల డైరెక్టర్‌కు, హైదరాబాద్, వరంగల్ రీజినల్ జాయింట్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ అధికారులకు.. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీచేశారు.

**తాజా అకడమిక్ క్యాలెండర్ ప్రకారం...** ఈ ఏడాది జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. 2024 ఏప్రిల్ 23తో విద్యాసంవత్సరం ముగియనుంది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులపాటు పాఠశాలలు పనిచేయనున్నాయి. 2024 ఏప్రిల్ 24 నుంచి 2024 జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇవ్వనున్నారు. 2024 జనవరి 10న పదో తరగతి సిలబస్ పూర్తిచేసి, ఆరా బోర్డ్ ఎగ్జామినేషన్ లోపల రివిజన్ క్లాసులు, ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తిచేయనున్నారు. ఇక 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సిలబస్‌ను 2024 ఫిబ్రవరి 29న పూర్తిచేసి, 2024 మార్చిలో జరగబోయే ఎస్‌ఏ-2 పరీక్ష కోసం రివిజన్, రెమెడియల్ టీచింగ్, ప్రిపరేషన్ నిర్వహించనున్నారు. ఈ ఏడాది అసెంబ్లీ అనంతరం అన్ని తరగతుల్లో 5 నిమిషాలపాటు యోగా సెషన్ కోసం కేటాయించనున్నారు. 2023 జూన్ 6 నుంచి 2023 జూన్ 9 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 2024 ఏప్రిల్ 24 నుంచి 2024 జూన్ 11 వరకు అంటే 49 రోజులు వేసవి సెలవులు ఉంటాయి. దసరా సెలవులు అక్టోబర్ 13 నుంచి 25వ తేదీ వరకు 13 రోజుల పాటు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. ఇంకా సంక్రాంతి సెలవులు 2024 జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు మొత్తం 6 రోజులు ఉంటాయని వెల్లడించింది.రీక్షల షెడ్యూలు ఇలా..ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (ఈం)-1 పరీక్షలను ఈ ఏడాది జులై 31 నాటికి నిర్వహించనున్నారు. ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (ఈం)-2 పరీక్షలను ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి నిర్వహించనున్నారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ాం)-1 పరీక్షలను ఈ ఏడాది అక్టోబర్ 5 నుంచి అక్టోబర్ 11 వరకు, ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (ఈం)-3 పరీక్షలను ఏడాది డిసెంబర్ 12 లోపు, ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (ఈం)-4 పరీక్షలను 2024 జనవరి 29 లోపు పూర్తిచేయనున్నారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ాం)-2 పరీక్షలను 2024 ఏప్రిల్ 8 నుంచి 2024 ఏప్రిల్ 18 వరకు (1 నుంచి 9 తరగతులకు), ప్రీ ఫైనల్ (10వ తరగతి) పరీక్షలను 2024 ఫిబ్రవరి 29లోపు నిర్వహించనున్నారు. ఇక పదోతరగతి వార్షిక పరీక్షలను 2024 మార్చి నెలలో నిర్వహించనున్నట్లు పరీక్షల షెడ్యూల్‌లో పేర్కొన్నారు. రాష్ట్రాల్లో 2023 విద్యా సంవత్సరం ఇంటర్ చదువుతున్న 120 మంది పేద విద్యార్థులకు 'విద్యాధన్' స్కాలర్‌షిప్‌లు విద్యాధన్ పేరిట సరోజిని దామోదరన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తోంది. 90 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. విద్యార్థుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2 లక్షలలోపు ఉండాలి. సరైన అర్హతలు గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జూన్ 15, తెలంగాణ విద్యార్థులు జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకోవాలి. రాత పరీక్షలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఇంటర్‌లో ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.10 వేల చొప్పున, వారు డిగ్రీలో చేరితే రూ.10 వేల నుంచి రూ.60 వేల వరకు స్కాలర్‌షిప్‌లు అందచేస్తారు

## మాగుంట రాఘవకు బెయిల్

**న్యూఢిల్లీ :** వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డికి ఢిల్లీ లిక్కర్ స్కాంలో బెయిల్ లభించింది. తన భార్య ఆరోగ్యం బాగో లేదని ఆమెను చూసుకోవాలని పిటిషన్ దాఖలు చేయడంతో రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాల పాటు బెయిల్ అమల్లో ఉంటుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడు యిన శరత్ చంద్రారెడ్డి కూడా తన భార్యకు అనారోగ్యం కారణంగా మధ్యంతర బెయిల్ తీసుకున్నారు. తర్వాత అప్రూవర్ గా మారారు.

మాగుంట రాఘవ ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పాత్ర పోషించారని ఈడీ ఆరోపిస్తోంది. బాలాజీ గ్రూపు యజమానిగా ఉన్న మాగుంట రాఘవకు... ఇండో స్పిరిట్ కంపెనీలో భాగస్వామ్యం ఉందని ఈడీ చార్జిషీట్లలో కోర్టుకి తెలిపింది. రాఘవరెడ్డిని ఈ కేసులో కీలక వ్యక్తిగా ఈడీ చూపించింది. 180 కోట్ల నేరపూరిత ఆర్థిక లావాదేవీల్లో రాఘవరెడ్డి పాత్ర ఉందని ఈడీ తెలిపింది. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవరెడ్డిని భాగస్వామిగా చూపించింది. మరోవైపు మాగుంట ఆగ్రో ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రెండు రిటైల్ జోన్స్ కూడా ఉన్నాయని ఈడీ ప్రకటించింది. మద్యం విధానంతో లబ్ది పొందేందుకు ముడుపులు ఇచ్చారని... ముడుపులను హవాలా మార్గంలో చెల్లించారని తెలిపింది. ఇప్పటికే దాఖలు చేసిన చార్జ్ షీట్లలో వివరాలు పొందుపరచామని పేర్కొంది. సుమారు 30 మంది సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేశామని వివరించింది. ఇండో స్పిరిట్ కంపెనీ నుంచి రాఘవ మాగుంటకు వాటా వెళ్తోందని ఈడీ చార్జిషీట్లో పెర్కొంది.

ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలో సౌత్ గ్రూప్ పేరిట చక్రం తిప్పడంలో పలువురు ప్రముఖులు కీలక పాత్ర పోషించారని, వ్యాపార ప్రయోజనాలు పొందడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఈడీ ఆరోపిస్తోంది. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జీషీట్లలో పలువురి పేర్లను ప్రధానంగా ప్రస్తావించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను కూడా ఓ సారి ప్రశ్నించారు. పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రమేయం గురించి ఈడీ పలుమార్లు విచారణ జరిపింది.మాగుంట రాఘవ ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం ప్రయత్నించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. లిక్కర్ స్కాంలో అరెస్టయిన వారు ఎవరికీ బెయిల్ రావడం లేదు. భార్య అనారోగ్యం పేరుతో శరత్ చంద్రారెడ్డి బెయిల్ తెచ్చుకున్నారు. ఇప్పుడు రాఘవ కూడా బెయిల్ తెచ్చుకున్నారు. కానీ రెండు రోజుల కిందట మాజీ ఢిల్లీ డిప్యూటీ సీఎం సిసోడియా కూడా తన భార్య అనారోగ్యం కారణంగా బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసుకున్నారు. కానీ ఆయనకు కోర్టు బెయిల్ ఇవ్వలేదు.

## సీపీఎస్ స్థానంలో జీపీఎస్

**విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ఏపీ ప్రభుత్వం కొత్త పింఛన్ విధాం తీసుకొస్తోంది. దీని కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పెన్షన్ విధానంపై బిల్లు రూపకల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు 2023 పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. సీపీఎస్ ఉద్యోగుల కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఉదయం 11 గంటలకు సమావేశమైన ఏపీ కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 12వ పీఆర్సీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. జగనన్న అమ్మ ఒడి పథకాన్ని జూన్ 28వ బటన్ నొక్కి తల్లిదండ్రుల ఖాతాల్లో వేయాలని డిసైడ్ చేశారు. 18.58 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు స్మార్ట్ మీటర్ల బిగించేందుకు కూడా ఓకే చెప్పారు. దీని కోసం రూ. 6,888 కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. దీనికి సంబంధించిన బిల్లుకు ఓకే చెప్పింది కేబినెట్. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ. 445 కోట్ల రుణాలు తీసుకు వచ్చేందుకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మెడికల్ కాలేజీల కోసం 706 పోస్టుల భర్తీకి కూడా కేబినెట్ అంగీకరించింది. ఏపీ పౌరసరఫరాల సంస్థకు రూ.5000 కోట్ల రుణం తీసుకునేందుకు ఓకే చెప్పింది. జూన్ 12 నుంచి 17 వరకు జగనన్న విద్యా కానుక వారోత్సవాలు నిర్వహించాలని తీర్మానించారు. ఇటీవల పదో తరగతి పరీక్షల్లో పాసైన వారిలో అత్యుత్తమ ప్రతిభ చూపిచిన వారికి జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రదానం చేయనున్నారు.

**ప్రభుత్వానికి ధన్యావాదాలు** ఉద్యోగులకు సంబందించిన 5 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డి తెలిపారు. డీఏ జీవోలను కూడా ప్రభుత్వం ఆమోదించిందని.. జిల్లా కేంద్రాల్లో 16 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి తర్వాత జగన్ మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేశారని ఆయన తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. కొత్త పీఆర్సీ కమిషన్ వేసేందుకు కేబినెట్ నిర్ణయంపై కృతజ్ఞతలు చెప్పారు. సీపీఎస్ ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. పీఆర్సీ, ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మినహా పాత పెన్షన్ విధానంలో ఉన్న బెనిఫిట్స్ అన్నీ వచ్చేలా నిర్ణయం తీసుకోవడం నిజంగా హర్షణీయమన్నారు. ఆర్థిక పరిస్థితి బాగుంటే మరిన్ని ప్రయోజనాలు ఇచ్చేలా సీఎం ముందుకెళ్తారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వెంకట్రామిరెడ్డి వివరించారు. సీపీఎస్ ఉద్యోగుల కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఉదయం 11 గంటలకు సమావేశమైన ఏపీ కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 12వ పీఆర్సీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు.

## పేదోడికి గులాబీ పార్టీ అన్యాయం

**హైదరాబాద్ :** పేదవాడికి న్యాయం చేయడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆరోపించారు. నాగర్ కర్నూల్ సభలో ధరణికి సంబంధించి బలమైన స్టేట్మెంట్ ఇచ్చిన సీఎం కేసీఆర్.. రాష్ట్రంలో ధరణి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. దుబ్బాక ఎన్నికల సమయంలో.. 1981 ఇందిరాగాంధీ నేతృత్వంలో రాజ్ కృష్ణారెడ్డికి సంబంధించిన 500 భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. అయితే.. ఆ భూమి ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్నందున, ధరణి పోర్టల్‌ను ఆసరాగా చేసుకొని రాజ్ కృష్ణారెడ్డి కోడళ్ల పేర్ల మీదకు తిరిగి భూములను మార్చుకున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా.. నిరుపేదలకు పంచిన భూములను అక్రమంగా లాక్కునే క్రమంలో, రెవిన్యూ అధికారులు సైతం వారి పేర్ల మీదకు మార్చుకున్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ.. వారిపై చర్యలు తీసుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని వీహెచ్ ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను తెలుసుకొని, ఆ తర్వాతే ధరణి గురించి మాట్లాడాలని కేసీఆర్‌కు సూచించారు. ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదు కాబట్టే.. ధరణిని రద్దు చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ తరపున గతంలోనే ఫిర్యాదు చేశామన్నారు. కానీ.. ఇప్పటికీ దానిపై స్పందన లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ధనవంతులకు లబ్ది చేసేందుకే ధరణి రాష్ట్రంలో అమలవుతోందని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో భర్త చనిపోయిన భార్యలకు రావాల్సిన హక్కులను కేసీఆర్ సర్కార్ కాలరాస్తోందని దుయ్యబట్టారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరిలో అర్హులైన లబ్ధిదారులకు మొండి చేయి చూపించి.. తమ పార్టీ కార్యకర్తలకు, డబ్బున్న ధనవంతులకు కట్టబెడుతున్నారని ఆరోపణలు చేశారు. కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే.. ప్రజల్లోకి వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు కూడా.. దళిత బంధు పథకంలో కమీషన్ తీసుకోవడం లేదని నిరూపిస్తే, తాను రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధమని వీహెచ్ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వ పథకాల్లో లంచం ఇచ్చిన వారికే లబ్ది చేకూరుతోందని ఆరోపించారు. తమది రైతుల పక్షపాత ప్రభుత్వమని.. పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలో బీఆర్ఎస్ ప్రగల్భాలు పలుకుతోందని అన్నారు. కిసాన్ సర్కార్ అంటూ ఊదరగొడుతున్నారని.. స్వరాష్ట్రమైన తెలంగాణలో రైతుల కన్నీళ్లు పట్టించుకోవడం లేదని ఫైరయ్యారు. ఆకర్షణీయ పథకాలు ముందు పెట్టి.. అవినీతికి పాల్పడుతోందని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ధరణిపై చర్చలకు సిద్ధమా...

**హైదరాబాద్ :** ధరణి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై కాంగ్రెస్ పార్టీ చర్చించేందుకు సిద్ధమని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన పోడు భూములు, మాన్యం భూములు, అసైన్డ్ భూములు.. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో కనిపించకుండా చేశారని ఆరోపించారు. రైతుల పట్టా భూములు మొత్తానికి మొత్తం ధరణిలో ఎక్కలేదన్నారు. రైతుకు ఏడెకరాల భూమి ఉంటే.. కేవలం ఐదు ఎకరాలు మాత్రమే ధరణిలో ఎక్కించి, రెండు ఎకరాలు వదిలేశారని చెప్పారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. ఎమ్మార్వో నుంచి కలెక్టర్ వరకు ఎలాంటి సమాధానం దొరకడం లేదన్నారు.ప్రభుత్వం చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి.. ప్రజలను మభ్యపెట్టే విధంగా మాట్లాడితే, ధరణితో ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాలు తీరుతాయా? అని మల్లురవి ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్న సంకేతాలు ఇంటెలిజెన్స్ వర్గాలు నివేదికలు ఇస్తున్న నేపథ్యంలో.. సీఎం కేసీఆర్ దాన్ని జీర్ణించుకోలేక, కాంగ్రెస్‌ను తిట్టడమే ఎజెండగా పెట్టుకొని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాగర్ కర్నూల్ సభకు వచ్చిన సీఎం కేసీఆర్.. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు బీమా కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానని ఎందుకు చెప్పలేదని నిలదీశారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి, పాలమూరు జిల్లా ప్రజలపై ప్రేమ లేకపోవడమే అందుకు కారణమని దుయ్యబట్టారు. ఈసారి వచ్చే ఎన్నికల్లో.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఇదే సమయంలో డీసీసీ అధ్యక్షులు వంశీ కృష్ణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నియోజకవర్గంలో 6 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చినట్టు నిరూపిస్తే, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా తాను తప్పుకుంటానని ఛాలెంజ్ చేశారు. 'అచ్చంపేట గడ్డా బాలరాజు అడ్డా అడ్డుకునేది ఎవరంటూ' విర్రవీగుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజును.. ఆరు నెలల తర్వాత నియోజకవర్గ ప్రజలు ఎస్‌ఎల్బీసీ కాలువలో పడేస్తారని వ్యాఖ్యానించారు. జానెడు కాల్వ, తట్టెడు మట్టి తీయకుండా తొమ్మిదేళ్లుగా ఏం చేస్తున్నావ్? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం గువ్వల బాలరాజు సానుభూతి డ్రామాలు మొదలుపెట్టారని ఆరోపించారు. తనని చంపడానికి నాలుగు టీములు తిరుగుతున్నాయని మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్న ఆయన.. ప్రభుత్వం మీదే కదా? పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏం చేస్తున్నాయని నిలదీశారు.

## 9న మంచిర్యాలలో సీఎం కేసీఆర్ పర్యటన..

### - ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్



**మంచిర్యాల** ఈనెల 9న ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే బహిరంగ సభ వేదిక పనులను బుధవారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ .. బహిరంగ సభకు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపుఈ నెల 9వ తేదీన సీసీసీ నస్పూర్ లో నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం మంచిర్యాల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలగకూడదనే ఉద్దేశ్యంతో 9న ఉదయం నుండి ట్రాఫిక్ మళ్ళింపు చేపట్టడం జరిగిందని పోలీస్ అధికారులు వెల్లడించారు.గోదావరిఖని, చెన్నూరు వైపు నుండి మంచిర్యాల వైపు వచ్చే వాహనదారులు శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ వద్ద ఉన్న నేషనల్ హైవే ఫ్లైఓవర్ మీదుగా క్యాతనపల్లి గాంధారి వనం నుండి మంచిర్యాల వైపు వెళ్లాలని, మంచిర్యాల వైపు నుండి శ్రీరాంపూర్, చెన్నూరు, గోదావరిఖని వైపు వెళ్లే వాహనదారులు మంచిర్యాల ఐబి చౌరస్తా నుండి క్యాతనపల్లి గాంధారి వనం వద్ద గల నేషనల్ హైవే ఫ్లైఓవర్ మీదుగా శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ వద్ద నుండి వెళ్లాలని సూచించారు.

# మరో విజయం చేజిక్కింది



హిందీ చిత్ర పరిశ్రమలో నెపోటిజంపై విమర్శలు వస్తున్నా వారసులు రాణిస్తూనే ఉన్నారు. ఒక్కో విజయాన్ని సాధిస్తూ సారా అలీ ఖాన్ కూడా స్టార్ హీరోయిన్ జాబితాలో చేరిపోయింది. తాజాగా ఆమెకు మరో విజయం చేజిక్కింది. వికీ కౌశల్‌తో కలిసి ఆమె నటించిన 'జర హట్కే జర బచ్కే' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తున్నది. గత వారం దేశవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు బీ, సీ సెంటర్స్ నుంచే కాక మల్టీప్లెక్సుల నుంచి కూడా చెప్పుకోదగిన స్పందన వస్తున్నది.సోమవారంతో కలుపుకుంటే ఈ సినిమా మొత్తం 26 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు రాబట్టింది. దీంతో రిలీజ్ ముందు ఈ సినిమా మీద పెట్టుకున్న అంచనాలకు మించి విజయాన్ని సాధించిందని ట్రేడ్ విశ్లేషకులు అంటున్నారు. ఈ చిత్రాన్ని జియో స్టూడియోస్‌తో కలిసి మ్యాడాక్ ఫిలింస్ నిర్మించింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. కొత్త దంపతులు కపిల్, సౌమ్య వైవాహిక జీవితం నుంచి విడిపోయేందుకు చేసే ప్రయత్నాలతో ఇండోర్ నేపథ్యంగా సాగిన ఈ సినిమా రొమాంటిక్ కామెడీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది.

# నాగచైతన్య కస్టడీ డిజిటల్ ప్రీమియర్ డేట్ ఫిక్స్

అక్కినేని నాగచైతన్య హీరోగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ కస్టడీ . కోలీవుడ్ డైరెక్టర్ వెంకట్ ప్రభు దర్శకత్వం వహించాడు. 22గా తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 12న థియేటర్లలో గ్రాండ్‌గా విడులైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాను థియేటర్లలో చూడలేని వారి కోసం ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. కస్టడీ డిజిటల్ స్ట్రీమింగ్ న్యూస్ బయటకు వచ్చింది. కస్టడీ జూన్ 9న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. థ్రిల్లింగ్ హంట్.. ఇప్పుడు మీ ఇండ్లలోకి వస్తోంది..అంటూ మేకర్స్ అప్‌డేట్ అందించారు. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది తెలియాల్సి ఉంది. కస్టడీ గ్లింప్స్ వీడియో, టీజర్, ట్రైలర్ ఛేజింగ్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. నాగచైతన్య ఈ చిత్రంలో కానిస్టేబుల్ శివగా నటించాడు. కృతిశెట్టి బంగార్రాజు తర్వాత మరోసారి నాగచైతన్యకు జోడీగా నటించింది.కస్టడీలో అరవింద్ స్వామి విలన్‌గా నటించగా.. వెన్నెల కిశోర్, శరత్‌కుమార్, ప్రేమ్‌గీ అమరేన్, సంపత్ రాజ్, ప్రియమణి కీలక పాత్రల్లో నటించారు. శ్రీనివాసా సిల్వర్ స్ర్కీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి. మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు.



## ఆయనకు నచ్చితే చాలంటున్న టాప్ హీరోయిన్



బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్, కియారా అద్వానీది సక్సెస్‌ఫుల్ జోడి. ఈ జంట గతంలో కలిసి నటించిన 'భూల్ భులయ్యా 2' ఘన విజయాన్ని సాధించింది. వీరు హీరో హీరోయిన్లుగా కలిసి నటించిన కొత్త సినిమా 'సత్యప్రేమ్‌కి కథ'. ఈ చిత్రాన్ని దర్శకుడు సమీర్ విద్వాన్స్ రూపొందిస్తున్నారు. ఈ నెల 29న విడుదలకు సిద్ధమవుతున్నది. తాజాగా చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్‌కు ఫిదా అయ్యాడు కియారా భర్త హీరో సిద్ధార్థ్ ఆనంద్. ట్రైలర్ చాలా బాగుందని, వీలైనంత త్వరగా సినిమా చూడాలనే ఉత్సుకత కలుగుతున్నదని ప్రశంసించాడు. సిద్ధార్థ్ స్పందనపై సంతోషాన్ని వ్యక్తం చేసింది నాయిక కియారా అద్వానీ. 'ట్రైలర్ విడుదల ముందు రోజు ఒత్తిడితో నిద్రపోలేదు. ఇప్పుడు వస్తున్న స్పందనతో సంతోషంతో నిద్రరావడం లేదు. మా చిత్ర ట్రైలర్ ఆయనకు నచ్చింది చాలు' అని పేర్కొంది. మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందింది. కియారా ప్రస్తుతం రామ్‌చరణ్ సరసన 'గేమ్ చేంజర్' చిత్రంలో నటిస్తున్నది.

## శర్వానంద్ పెళ్లిలో పాట పాడిన సిద్ధార్థ్..



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ జూన్ 3న జైపూర్ లోని లీలా ప్యాలెస్ లో అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నాడు. సాఫ్ట్ వేర్ ఉద్యోగి రక్షిత రెడ్డిని శర్వానంద్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ వేడుకకు రామచరణ్, సిద్ధార్థ్, అదితిరావు హైదరీ సహా పలువురు సెలబ్రెటీలు వివాహ వేడుకకు హాజరై.. సందడి చేశారు. ఇక ఈ పెళ్లి వేడుకలో సిద్ధార్థ్ మరింత అట్రాక్షన్ గా నిలిచాడు. అంతేకాకుండా పెళ్లిలో లైవ్ కాన్సెర్ట్ జరుగుతుంటే స్టేజీ పైకి వెళ్లి పాట పాడి అతిథులను అలరించాడు. ప్రస్తుతం దానికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది.కాన్సెర్ట్ జరుతుండగా సిద్ధార్థ్ వేగంగా స్టేజీ పైకి వెళ్లి పాట పడుతున్న సింగర్ చేతిలో నుంచి మైక్ తీసుకుని తన గాత్రంతో పాటను ఆలపించాడు. తాను నటించిన ఓయ్ సినిమాలోని ఓయ్ ఓయ్ అంటూ హుషారైన గీతాన్ని ఆలిపించి అక్కడున్న వారిని అలరించాడు. ఇక ఈ పాటను సినిమాలో కూడా తనే స్వయంగా ఆలపించాడు. ఇక శర్వానంద్-సిద్ధార్థ్ కలిసి మహాసముద్రం సినిమాలో నటించారు. ఈ సినిమాతోనే వీళ్లద్దరి మధ్య మంచి బాండింగ్ కుదిరింది. పలు సందర్భాల్లోనూ ఒకరంటే ఒకరికి చాలా అభిమానం అని కూడా ఈ దోస్తులు చెప్పుకొచ్చారు. ఇక ఈ వేడుకు అదితిరావు హైదరీ కూడా వచ్చింది. సిద్ధార్థ్-అదితిరావు ఈ వేడుకలో సందడి చేసి స్పెషల్ అట్రాక్షన్ అయ్యారు.

## మైసూర్‌లో ఆటపాట



రామ్ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శ్రీలీల నాయికగా నటిస్తున్నది. శ్రీనివాస సిల్వర్ స్ర్కీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా చివరి షెడ్యూల్ మైసూర్‌లో ప్రారంభమైంది.ఈ నెల 15 వరకు జరగనున్న ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు ఓ పాటను చిత్రీకరించబోతున్నారు. ఈ షెడ్యూల్‌తో దాదాపు షూటింగ్ పూర్తవుతుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నాయకానాయికలు రామ్, శ్రీలీల మైసూర్ ఎయిర్‌పోర్ట్‌లో తీయించుకున్న ఫొటోలు సోషల్‌మీడియాలో అందరిని ఆకర్షిస్తున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సంతోష్ డిటాకే, సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: బోయపాటి శ్రీను.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కృతి సనన్, ఓం రౌత్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్' . ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆదిపురుష్ ప్రీ రిలీజ్ వేడుక తిరుపతిలో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం బుధవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుంది. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో కృతి సనన్ , ఓం రౌత్ శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. రామాయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. ప్రభాస్ రాముడిగా.. కృతిసనన్ సీతగా కనిపించనుంది. ఇక బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ లంకాధిపతి రావణాసురుడుగా కనిపించనున్నాడు. టీ సిరీస్, రెట్రో ఫైల్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా సంస్థ రిలీజ్ చేస్తుంది. ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు జీఎస్టీతో కలిసి రూ.185 కోట్ల



మేర బిజినెస్ జరిగింది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆ రేంజ్ లో బిజినెస్ జరిగిన సినిమా ఇదే. పైగా కేవలం ప్రభాస్ బ్రాండ్ నేమ్ తోనే ఈ రేంజ్ లో ప్రీ బిజినెస్ జరిగింది.

## గుంటూరు కారం మూవీ క్రేజీ అప్డేట్.. నెల రోజుల పాటు షూటింగ్ అక్కడేనట..!

మహేష్ త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతున్న 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ పరుగులు పెడుతుంది. అటు మహేష్ అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా గురించి ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్స్ తర్వాత వీళ్ల కాంబోలో తెరకెక్కుతున్న హాట్రిక్ సినిమా కావడంతో అందిరిలోనూ ఎక్కడలేని ఆసక్తి నెలకొంది. దానికి తోడు సూపర్ స్టార్ కృష్ణ బర్త్ డే సందర్భంగా రిలీజైన గ్లింప్స్ కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతిని టార్గెట్ గా పెట్టుకుని చిత్రయూనిట్ శరవేగంగా షూటింగ్ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగబోతుందట. అంతేకాకుండా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే ఈ సినిమా షూటింగ్ నిర్విరామంగా జరగనున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్లో మహేష్ బాబు, పూజా హెగ్డే, శ్రీలీలతో సహా ప్రధాన తారాగణంపై సీన్స్ చిత్రీకరించనున్నారట. యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్.చినబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. మ్యూజిక్ సెన్సేషన్ థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.



# భీమదేవరపల్లి కథ

అంజి వల్లమాన్, సాయిప్రసన్న, సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భీమదేవరపల్లి బ్రాంచి'. రమేష్ చెప్పాల దర్శకుడు. బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపల్లి నిర్మాతలు. ఈ నెల 23న విడుదల కానుంది. దర్శకుడు మాట్లాడుతూ 'గ్రామీణ నేపథ్య కథాంశమిది.సహజమైన భావోద్వేగాలతో సాగుతుంది. చక్కటి హాస్యంతో నవ్విస్తుంది. ఓ మారుమూల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం అవుతుంది. ఆ సంఘటన ఆధారంగా నియో రియలిజం అనే జోనర్‌లో ఈ సినిమాను తెరకెక్కించాం. రెండు గంటల పాటు పల్లె వాతావరణాన్ని కళ్లముందుంచుందీ చిత్రం' అన్నారు. ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతాన్నందించారు.



## ఆదిపురుష్‌లో నా పాత్రపై చిరంజీవి అలా అన్నారు : ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్' . రామాయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ (%బాఎ ఝబ్%) దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో ప్రభాస్ రాముడిగా.. కృతిసనన్ (%ఖతీఉఱ ఝఱఅశీఅ%) సీతగా కనిపించనుంది. జూన్ 16వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి 'ఆదిపురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరుపతిలో నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ప్రభాస్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. 'ఆదిపురుష్'లో తన పాత్ర గురించి మెగాస్టార్ చిరంజీవి (%జష్ట్రఱతీఝఱఅయవవజఱ%) చెప్పిన మాటలను ఈ సందర్భంగా ప్రభాస్ గుర్తు చేసుకున్నారు. 'ఈ మధ్య నేను చిరంజీవి గారిని కలిశాను. అప్పుడు ఆయన ఏంటి రామాయణం చేస్తున్నావా..? అని అడిగారు. నేను అవును సర్ అని చెప్పా. దీంతో ఆయన రాముడి పాత్రలో నటించే అదృష్టం అందరికీ దొరకదు. నీకు దొరికింది. ఆల్ ది బెస్ట్ అని అన్నారు. అవును, ఈ సినిమా చేయడం నిజంగానే నా అదృష్టంగా భావిస్తున్నాను' అంటూ ప్రభాస్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే వేదికపై సినిమా కోసం దర్శకుడు ఓం రౌత్ పడిన కష్టం గురించి ప్రభాస్ ప్రస్తావించారు.

# తమ్ముడు కార్పొరేటర్ అన్న బిల్డర్

## అక్రమ నిర్మాణాలకు కొదవేముంది

- అక్రమ నిర్మాణాలకు ఆయనే అండ - అడ్డులేని అక్రమ నిర్మాణాలు
- అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు - కొమ్ముకాస్తున్న కార్పొరేటర్







**బోయిన్ పల్లి( ప్రశ్న న్యూస్)** అక్రమ నిర్మాణాలు ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెబుతున్న పట్టించుకునేది ఎవరు వాళ్ల పార్టీ ప్రజాప్రతినిధులే ఆయన మాటలు ఎక్కడ లెక్క చేయడం లేదు. ఫిర్యాదులు చేసిన అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. అధికార బలంతో యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. తమ్ముడు కార్పొరేటర్ ఆదేశాలతో అన్న బిల్డర్ ఇక అక్రమ నిర్వహణాలకు ఈ డివిజన్లో కొదవ లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో ఈ అక్రమ నిర్మాణాలు బాగోతం జోరుగా సాగిస్తున్నారు. వారి కనుసన్నల్లో అక్కడ అక్రమ నిర్మాణాల జోరు ఓ రేంజ్‌లో సాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు. అడిగే వారు లేకనో లేదా అడుగకుండా 'మేనేజ్' చేస్తున్నారో తెలియదుకానీ అన్నదమ్ముల రాజకీయ బలంతో అక్రమ నిర్మాణల తంతు ప్రమాదకర స్థాయికి చేరిందని ప్రతిపక్ష నాయకుల ఆరోపిస్తున్నారు. ఇటీవలే ఫతేనగర్ డివిజన్ పరిధిలో భూముల రేట్లు ఆకాశాన్నంటడంతో నిర్మాణాలు కూడా అదే దిశగా సాగుతున్నాయి. ఓవైపు పాతాళంలోకి సెల్లార్లు,మరోవైపు నింగినంటేలా ఐదు, ఆరు అంతస్తుల అక్రమ భవన నిర్మాణాలు ఇప్పుడు ఇక్కడ బిల్డర్లు, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ కావడంతో అక్రమ భవన నిర్మాణాలు సర్వసాధారణమైపోయాయి. ఇక్కడి భూమి సెల్లార్ నిర్మాణానికి ఎంతవరకు అనువైంది, ఆ తర్వాత బిల్డింగ్ నిర్మిస్తే ఎలాంటి ప్రభావం ఉంటుంది. ఇంతలోతుగా తవ్వకాలు జరిపి పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కట్టి చుట్టూ ఉన్న నిర్మాణాలపై ప్రభావం ఏమేర ఉంటుంది అనే విషయాలను పట్టించుకోకుండా పనులు చకచకా కానిస్తున్నారు. అయితే టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం లంచాలు తీసుకొని ఈ నిర్మాణాల గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### దిక్కుమొక్కులేని టౌన్‌ప్లానింగ్ విభాగం..

జిహెచ్ఎంసి పరిధిలో దిక్కు మొక్కు లేని టౌన్ ప్లానింగ్ విభాగంలో పట్టించుకునే ఒక్క అధికారి కూడా లేకపోవడంతో కార్పొరేటర్లు, బిల్డర్లు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఫతేనగర్ పరిధిలోక్షేత్రస్థాయిలో నిర్మాణాల పరిశీలన, అనుమతులు అందజేసే పరిస్థితులు ఇక్కడ దరిదాపుల్లో కూడా కనిపించండంలేదాని ఇక అక్రమ నిర్మాణాలపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ దేవుడెరుగు స్థానికులు వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు పూర్తిగా కరువయ్యారు. జిహెచ్ఎంసి పరిధిలోని 30 సర్కిల్లో టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా నిర్వీర్యంగా ఉండడంతో ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండిపడుతోంది.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ.?

వాస్తవంగా కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్‌ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని వదలాల్సి ఉంటుంది. అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోనే సెట్‌బ్యాక్ ఎంత వదలాలి అనే విషయం స్పష్టంగా ఉంటుంది. టౌన్ ప్లానింగ్ ప్రణాళిక అధికారులు భారీగా లంచాలు తీసుకొని నిర్మాణాలు పూర్తయ్యే వరకు పట్టించుకోకపోవడంతో ఆయా ప్రాంతవాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి.

### పుష్కలంగా కార్పొరేటర్ అండదండలు..

ఫతేనగర్ కాలనీలో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణాలకు అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అవినీతి చేయడానికి కార్పొరేటర్ లను గెలిపించినట్లుగా మారింది పరిస్థితి. సదరు నిర్మాణం వద్ద కాపలా కాసి మరీ కట్టడాలను నిర్మిస్తున్నారు. సామన్యులు ఇల్లు నిర్మించుకోవాలంటే రూల్స్ మాట్లాడే టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంత పెద్ద ఎత్తున డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నోరు మెదపడం లేదని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు కేంద్రం శుభవార్త



**న్యూఢిల్లీ( ప్రశ్న న్యూస్) :** ఖరీఫ్ పంటలపై కనీసమద్దతు ధర(ఎంఎస్పీ) పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. పెసర పంటకు 10.4 శాతం, వేరుశెనగ 9 శాతం , నువ్వులు శాతం, వరి 7 శాతం, సోయాబీన్, రాగులు, జొన్న, పొద్దు తిరుగుడు పంటకలకు సుమారుగా 6-7 శాతం చొప్పున 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఎంఎస్పీని పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 2023-24 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, సాగుదారులకు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడం, పంటల వైవిధ్యతను ప్రోత్సహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. వరి (సాధారణ) ఎంఎస్పి క్వింటాల్‌కు రూ. 143 పెంచి, రూ. 2,183గా నిర్ణయించినట్లు తెలిపారు. గత సీజన్‌లో క్వింటాల్‌కు రూ. 2,040 ఉంది. అంటే 7 శాతం పెంచారు. వరి ఎంఎస్పి (ఎ గ్రేడ్) క్వింటాల్‌కు రూ. 2,203గా నిర్ణయించబడింది, ఇది గతేడాది క్వింటాల్‌కు రూ. 2,060 ఉండేది. పెసరకు గతేడాది ఎంఎస్పీ క్వింటాల్ కి రూ. 7,755 ఉంటే ఈ ఏడాది రూ. 803 పెంచి, రూ. 8,558గా మద్దతు ధరను నిర్ణయించారు

# "మేడమ్" కనుసైగల్లో రహదారిపై అక్రమ నిర్మాణం

- ఏసిపి ముంతాజ్ బేగం కనుసైగల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ముందు పూర్తిచేసుకుని రంగులు వేసుకోండి అని సలహాలు సూచనలు
- నోటీసులు ఇచ్చే ప్రసక్తే లేదు, కూల్చివేసే సమస్య లేదు అంతా మేడం చలవే
- చైన్ మెన్ లు కాదు కాదు వాళ్ళు పెద్ద ఆఫీసర్లు ఫోన్ ఎత్తరు
- ఒకే జోన్ లో సంవత్సరాలుగా పాతుకు పోయారు ఎవరినీ లెక్క చేయరు





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని మనం భావిస్తాం, అలాగే సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో కార్పొరేటర్, టౌన్ ప్లానింగ్ అధికారిని ముంతాజ్ బేగం దయ ఉంటే ఎలాంటి అక్రమ నిర్మాణమైన అవలీలగా పూర్తి చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారిగా ముంతాజ్ బేగం బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. చర్యలు తీసుకుంటారా అంటే అంత సీన్ లేదు అక్రమ నిర్మాణాలకు కనీసం నోటీసులు ఇస్తున్న దాఖలాలు లేవు అంత లంచాల మహిమ. లంచం ఇస్తే చాలు మీరు అక్రమ నిర్మాణం ఎలా చేసుకోవాలి, అవసరమైతే కోర్టు స్టే ఎలా తెచ్చుకోవాలి, అక్రమ నిర్మాణానికి ముందు వైపు నిర్మాణం త్వరగా పూర్తిచేసి రంగులు ఎలా వేసుకోవాలి ఇదంతా టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సూచనలు సలహాలు ఇస్తారు ఎందుకంటే లంచాలు తీసుకుంటున్నారు కాబట్టి. ఇందులో స్థానిక కార్పొరేటర్ల వాటా ఉంటుంది మొదటగా సమర్పించుకోవాల్సింది కార్పొరేటర్ కి లేకపోతే జాంతానై షాడో ఒప్పుకోడు. ఇక కార్పొరేటర్ డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్ కుమార్ ను కలసి మరీ చెప్పుకుంటారు మా డివిజన్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవద్దని ఎందుకంటే అధికారమున్నప్పుడే కదా ఆక్రమాలు, అవినీతి చేసేది నాలుగు డబ్బులు సంపాదించేందుకు కాదు కాదు దోచుకున్నంత డబ్బులు సంపాదించేది అన్న చందం సంగా మారింది ఇక్కడ అవినీతి అక్రమాలు. పత్రికలో మాత్రం అభివృద్ధి పనుల కోసం అధికారులను కలిసిన కార్పొరేటర్ అని పెద్దగా రాయించుకుంటారు వాస్తవానికి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవద్దని వాళ్ల బాధ అలా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు మన సికింద్రాబాద్ సర్కిల్లోని ఓ సీనియర్ కార్పొరేటర్, సీనియర్ కదా ఇలాంటి ఐడియాలు చాలానే ఉంటాయి ప్రజల సమస్యలు తీర్చడానికి కాదు అక్రమ సొమ్ము సంపాదించడానికి. చిలకలగూడ చౌరస్తా నుండి సీతాఫలమండి వెళ్లే రహదారిలో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి ఇప్పటివరకు నోటీసులు ఇవ్వలేదు, చర్యలు తీసుకోలేదు, కూల్చివేతలు అంటారా అసలు నోటీసులే ఇవ్వనిది కూల్చివేతలు ఎలా చేస్తారు అయిన కానీ గట్టిగా లంచాలు తీసుకున్నప్పుడు ఇక కూల్చివేతలు ఉంటాయంటారా మన భ్రమ కాకపోతే. ప్రభుత్వ అధికారులు అండి వాళ్ళు ఏది చెబితే అదే కరెక్ట్ ఏమైనా అంటే కోర్టు స్టే ఉంది అంటారు మరి విలేకరులకు, ఫిర్యాదుదారులకు ఎందుకు ఏసీపీ ముంతాజ్ బేగం కోర్టు స్టేలు చూపించడం లేదు అంటే అక్రమ నిర్మాణ దారులను టౌన్ ప్లానింగ్ అధికారులే ప్రోత్సహిస్తున్నారు లంచాలు తీసుకొని మరి అక్రమ నిర్మాణాలు చేపిస్తున్నారు ఎనీ డౌట్. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు ఇక్కడ ఎవరూ లెక్క చేయరు ట్విట్టర్ లో ట్వీట్ చేసిన కమిషనర్ లోకేష్ కుమార్ అసలే స్పందించరు. జోనల్ కమిషనర్ అసలు స్పందించరు ఎందుకంటే వాళ్లు ఏసీ గదిలో కూర్చుని బిజీగా ఉంటారు కదా ప్రజల సమస్యలు అవినీతి అక్రమాలపై స్పందించే అంత తీరిక ఉంటుందా.? అసలే సెల్ ఫోన్ ల కాలం యూట్యూబ్ ఛానల్స్ తో టైం పాస్ ఇక ప్రజల సమస్యలు అవినీతి ఆక్రమాలు ఎవరికి పడతాయి. అందుకోసమే అక్రమ నిర్మాణాలపై సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చర్యలు తీసుకునే సమస్య లేదు కూల్చివేతలు చేసే ప్రసక్తే లేదు అన్నట్లుగా మారంది టౌన్ ప్లానింగ్ అధికారుల పరిస్థితి.

### చైన్ మెన్ ల అవినీతి బాబోయ్ అవినీతి..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ముగ్గురు చైన్ మాన్ లు విధులు నిర్వహిస్తున్నారు. అందులో ఇద్దరు మాత్రం యమ ముదుర్లు ఎందుకంటే వీళ్లు కమిషనర్ కు తక్కువ జోనల్ కమిషనర్ కు ఎక్కువ అన్నట్లుగా ఉంటుంది వ్యవహారం వీళు ఎవరి ఫోన్లు లేపర్ ఫిర్యాదులు పట్టించుకోరు అక్రమ నిర్మాదారులకు, అధికారులకు, కార్పొరేటర్లకు మధ్యవర్తులు వీళ్లే వీళ్లకు లంచాలు ఇచ్చామా అంతే ఆ అక్రమ నిర్మాణం దర్జాగా పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవచ్చు ఎందుకంటే ఈ చైన్ మెన్ లు ఇద్దరు అన్ని తామై అక్రమ నిర్మాణాలను పూర్తిచేస్తారు ఎందుకంటే లంచాలు తీసుకున్న విశ్వాసం మరి. ప్రభుత్వం ఇస్తున్న జీతానికి విశ్వాసం లేదా అంటే తొక్కల జీతం దానికి 100% లంచాలు వస్తుంటే జీతం తీసుకున్న దానికి విశ్వాసంగా ఉండాల అన్నట్లుగా మారింది వీళ్ళ పరిస్థితి. చైన్ మెన్ లను ఒకే జోన్ పరిధిలో సంవత్సరాలుగా ఉంచడం వలనే ఇలా జరుగుతుందని రెండు సంవత్సరాలకు ఒకసారి జోన్ మారిస్తే అవినీతి అక్రమాలు భారీగా తగ్గుతాయని ప్రజలు సూచిస్తున్నారు. జిహెచ్ఎంసి లో చిన్న ఉద్యోగం అయినా వీళ్ళకు ప్రైవేటు వ్యక్తులను అసిస్టెంట్లుగా ఏర్పాటు చేసుకొని వసూళ్లు చేపిస్తారు మరి వాళ్లకు జీతాలు ఎలా అంటారా వీలు తీసుకునే లక్షల లంచాలలో జీతం ఇవ్వడం పెద్ద కష్టమా చెప్పండి. సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవలేదు చైన్ మెన్ ల అక్రమ ఆదాయానికి అంతం లేదు.

## ఏజెన్సీలో ఎర్రమట్టి

# గ్రావిల్‌కు భలే గిరాకీ

- వాజేడు లో జోరుగా గ్రావెల్ దందా, నోరు మెదపని అధికారులు
- అధికార పార్టీ అండదండలతో రెచ్చిపోతున్న మాఫియా
- మైనింగ్ అధికారుల కను సన్నల్లోనే గ్రావెల్ తవ్వకాలు
- అడ్డుకోవలసిన అధికారులు మాత్రం కానరారు ఎంత మామూళ్లు తీసుకున్నారో.?



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** ములుగు జిల్లా వాజేడు మండలంలో గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి స్థానిక ప్రజ లో భయభ్రాంతులకు గురయ్యేలా భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ పెద్దపెద్ద టిప్పర్ల ద్వారా విలువైన గ్రావెల్ తరలించుకు పోతున్నా అక్రమార్కులు రోడ్డు వెంట వెళ్లే కాలినడక వాహనదారులకు కనీసం దారి ఇవ్వకుండా టిప్పర్ డ్రైవర్లు దారి వెంట నానా ఇబ్బందులు పెడుతున్నారనే వార్తలు మండలంలో వినవొస్తున్నాయి ప్రజలకు ఇబ్బందులు జరిగిన అనుకోని ప్రమాదాలు జరిగిన అడిగేవారే లేరన్నట్టుగా వ్యవహరిస్తున్న గుత్తేదారులకు స్థానిక అధికారుల అండదండలు అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు నిండుగా ఉన్నట్టుగా మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు1/70 యాక్టు అమలవుతున్న ఏజెన్సీ గ్రామాలలో పెస చట్టం పటిష్టంగా అమలు పరచాలంటే ప్రభుత్వం కూడా గిరిజనేతరుడిగానే ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు అయినా సరే పెస గ్రామసభ తీర్మానం ప్రకారం నిర్ణయం తీసుకుని ఆ కాపీని రెవెన్యూ అధికారులకి అక్కడినుండి గనుల శాఖకు పంపించి అనుమతులు తీసుకోవాలి కానీ అధికార పార్టీ నాయకులు అండదండలతో రెవెన్యూ అధికారుల సహకారం తోడవడంతో అభివృద్ధి పేరుతో ఎర్రమట్టి గ్రావెల్ మాఫియా పట్టపగలే రెచ్చిపోతున్నాయి సమాజ సేవలు బాగమయి ప్రభుత్వానికి ప్రజలకు వారధిల పని చేస్తున్న నికార్సైన కొంతమంది విలేకరులు ప్రశ్నిస్తే గ్రావెల్ మాఫియా బెదిరింపులకు పాల్పడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అనేంతల అక్రమార్కులు రెచ్చిపోతున్నారంటే వారికి మైనింగ్ అధికారుల అభయం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు అని మండల ప్రజలు చెవులు కోరుకుంటున్నారు ఇలాంటి అక్రమాలు అన్యాయాలను అరికట్టాలంటే తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన స్పందించి జిల్లా కలెక్టర్ కలగజేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రావెల్ మాఫియాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు


ములుగు జిల్లాలో బరితెగిస్తున్న మట్టి మాఫియా

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588